ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఆదివారం 28-12 -2025 | సంపుటి: 27 సంచిక: 244

Sunday 28- 12- 2025 | Vol.No 27 Issue No .244

హైదరాబాద్ | Hyderabad

పేజీలు: 12+12 | వెల: రూ.4.00

PUBLISHED FROM: HYDERABAD,NALGONDA

www.visionandhra.in


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం | క్రొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

- ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నాం
- హైదరాబాద్‌కు నేరస్థులు రవాలంటే భయపడాలి
- కఠినంగా వ్యవహరిస్తూ గట్టి చర్యలు తీసుకుంటున్నాం
- గతేడాది కాలంలో నగరంలో తగ్గిన నేరాల సంఖ్య
- న్యూ ఇయర్ వేడుకల్లో అప్రమత్తంగా ఉండాల్సిందే
- వార్షిక నివేదిక విడుదల సందర్భంగా కమిషనర్



హైదరాబాద్, డిసెంబరు27 : నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి. సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 ÷ల్ అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గిందని వివరించారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది మిగతా2లో..

## పాక్‌తో అప్రమత్తంగా ఉండాల్సిందే

- పాక్ సైనిక వ్యూహాలను తేలికగా తీసుకోరాదు
- కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,డిసెంబర్27 : కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ తరవాత మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వచ్చిందన్నారు. పాక్‌ను తక్కువ అంచనా మిగతా2లో..

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి
- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి
- రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం



హైదరాబాద్,డిసెంబరు27 : రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ మిగతా2లో..

# పంచాయితీ ఎన్నికలు క్వార్టర్ మాత్రమే

- సెమీ ఫైనల్, ఫైనల్ ఎన్నికలు ముందున్నయ్
- పంచాయితీలకు మీ అబ్బ సొమ్ము ఇవ్వడం లేదు
- రెండేళ్లలో గ్రామాలను పడావు పెట్టిన ఘనత రేవంత్‌ది
- మళ్లీ కెసిఆర్ సిఎం కావాలన్నదే జనం మాట
- ఒక్క భాషలో తిడితే..మూడు భాషల్లో తిడుతా
- మహబూబాబాద్ సర్పంచ్‌ల సభలో కెటిఆర్ ఎదురుదాడి



మహబూబాబాద్,డిసెంబరు27 : రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు ముమ్ముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమీఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అన్నారు. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్‌లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నదే మనందరి కోరిక. ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక. ఎందుకంటే పాడై పోయిన వ్యవసాయాన్ని బాగుచేసింది కేసీఆర్. రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్' అని గుర్తుచేశారు. 'ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది కేసీఆర్. వ్యవసాయం కోసం 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్. వెనుకబడ్డ మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రం చేసింది కేసీఆర్. మహబూబాబాద్‌లో ఒక మెడికల్ కాలేజీని, ఒక నర్సింగ్ కాలేజీని, ఒక సూపర్‌స్పెషాలిటీ మిగతా2లో..

## ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

- ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు నష్టం ,
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే





న్యూఢిల్లీ,డిసెంబరు27 : దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఖర్గే పలు కీలక అంశాలపై మాట్లాడారు. నరేగా రద్దును మహాత్మాగాంధీకి అవమానంగా, 'రైట్ టు వర్క్'పై మోదీ సర్కార్ క్రూర దాడిగా ఖర్గే అభివర్ణించారు. 'పేదల కడుపుపై తన్నిన మోదీ ప్రభుత్వం... పేదల కంటే కార్పొరేట్ల లాభాలే ముఖ్యం' అని ఖర్గే మిగతా2లో..

## దళితుల భూమిని దౌర్జన్యంగా లాక్కుంటారా

దుందిబీ నదిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ఇసుకదోపిడీ


తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



నాగర్ కర్నూల్ ,డిసెంబరు27 :మెడికల్ కాలేజీకి 40 ఎకరాల దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని ఆక్షేపించారు. దుందిబీ నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఇసుక దోపిడీ మిగతా2లో..

## జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయానికి పెద్దపీట

- నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం
- నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్
- మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు
- సీఎం చంద్రబాబు కీలక సూచనలు



అమరావతి,డిసెంబరు27 :జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రజాభిప్రాయానికే పెద్దపీట వేశారు. జిల్లాల పునర్విభజనలో కొద్దిపాటి మార్పు చేర్పులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఈరోజు సమావేశంలో 927 అభ్యంతరాలు, సూచనలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం మిగతా2లో..

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

- ఏడాది తరవాత పోలీసుల ఛార్జ్‌షీటు
- 23మందిపై అభియోగాలు.. ఎ11గా నటుడు అల్లు అర్జున్



హైదరాబాద్,డిసెంబర్27 : సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖలు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ-11గా సినీ మిగతా2లో..

## మహిళా కమిషన్ విచారణకు నటుడు శివాజీ

- తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన నటుడు
- కావాలనే కొందరు దుష్ప్రచారంపై ఆగ్రహం



హైదరాబాద్,డిసెంబరు27 : నటుడు శివాజీ బుద్ధభవన్‌లో మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. హీరోయిన్స్‌ను ఉద్దేశించి శివాజీ చేసిన అభ్యంతర వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్ వివరణ ఇవ్వాలని శివాజీకి నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో విచారణకు హాజరైన శివాజీ.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. మిగతా2లో..

## రాష్ట్రాభివృద్ధికి వైకాపా ఆటంకం

- జంతుబలులతో ఉన్మాదం,
- బర్త్‌డే రోజు ఇదేనా చేసేది,
- ఏ ఒక్కరినీ జగన్ ఎందుకు మందలించలేదు,
- రాజకీయం ముసుగులో ఉన్మాదం సహించేది లేదు
- హోంమంత్రి అనిత ఘాటు హెచ్చరిక



అమరావతి,డిసెంబరు27 : రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి.. ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరమని, వచ్చే ఎన్నికల్లో మేం గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణమని అన్నారు. మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు మిగతా2లో..

# అంతా మా ఇష్టం..?







- పెంట్లవెల్లి తాసిల్దార్ కార్యాలయంలో కొందరు ఉద్యోగులు ఉదయం వస్తారు, మధ్యాహ్నం వాళ్లకు నచ్చినప్పుడు ఇంటికి వెళ్తున్నారు
- పెంట్లవెల్లి తాసిల్దార్ కార్యాలయంలో శనివారం విధుల్లో ఉన్నది ఆరు మంది ఉద్యోగులు తప్ప!! మిగతావారు చూద్దామన్న విధుల్లో లేరు??
- పెంట్లవెల్లి తాసిల్దార్ లో హాజరు శాతం రికార్డులో కొందరు సెలవులో ఉన్నామని చెప్పి ఆఫీసుకు రాని రోజు హాజరు ను మరుసటి రోజు వచ్చి హాజరు వేసుకుంటారు??
- శనివారం పెంట్లవెల్లి తాసిల్దార్ సెలవులో ఉండడంతో కార్యాలయంలో ఉన్న డిటి కుర్చీలో కూర్చుంటూ ఒక జిపిఓ విధులు కొనసాగింపు
- ఆర్డీవో ,తాసిల్దార్ ల పర్మిషన్లతో ఇంటికి వెళ్లాలి పై అధికారులు అంటే లెక్కనే చెయ్యని కొందరు ఉద్యోగులపై చర్యలు తీసుకోండి అంటున్న మండల ప్రజలు
- ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోండి
- పై రెవెన్యూ అధికారుల లోపం వల్లనే పెంట్లవెల్లి తాసిల్దార్ ఆఫీసులో కొందరు ఉద్యోగులు అందుబాటులో ఉండడం లేదంటున్న మండల ప్రజలు



కొల్లాపూర్ డిసెంబర్ 27 : (విజన్ ఆంధ్ర) : రోజురోజుకు కొందరు ప్రభుత్వ ఉద్యోగులు తాము ప్రభుత్వ ఉద్యోగులను అన్న సంగతి మరచి ప్రజలకు కేటాయించాల్సిన సమయాన్ని తమ వ్యక్తిగత అవసరాల కోసం వాడుకుంటూ ఆఫీస్ సమయాన్ని వృధా చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ విధులకు సరైన న్యాయం అందించడానికి వెనకడుగులు వేస్తూ ఉన్నారు. కొందరు రెవెన్యూ, మండల ,ఇతర శాఖల ఉద్యోగులు ఆన్ డ్యూటీ లో ఉండి ఉద్యోగ విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించాల్సిన ఉద్యోగులు ఉద్యోగ విధులను మరిచిపోయి తమకు నచ్చిన విధంగా అంతా మా ఇష్టం అన్నట్లుగా?? మిగతా2లో..

## ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

విమర్శించారు. జఖం హయాంలో అమలైన హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. 2006లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ఈ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చిందని, దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిందని, పేదరికం నుంచి బయటపడ్డ తరాన్ని సృష్టించిందని ఖర్గే చెప్పుకొచ్చారు. ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారని మండిపడ్డారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనేనని, రైతు ఉద్యమంలా దేశవ్యాప్త పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఓఉఔఖీఇఉంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సభ్యులకు ఖర్గే సూచించారు. కాంగ్రెస్ 'సంస్థా సృజన అభియాన్'ను కొనసాగిస్తామని ఖర్గే తెలిపారు. 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తయిందని, బూత్ స్థాయి వరకూ పార్టీని బలోపేతం చేస్తున్నామని ఖర్గే చెప్పారు. 2026 ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమని ఆయన ప్రకటించారు.

## దళితుల భూమిని దౌర్జన్యంగా లాక్కుంటారా

చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని విమర్శలు చేశారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లాలోజాగృతి జనం బాటలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. అభివృద్ధి అవకాశాలు అందరికీ సమానంగా రావాలని సూచించారు. సామాజిక తెలంగాణ సాధనకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని పరుగులు పెట్టించినట్లుగా పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. నల్ల మట్టి తీసేందుకు రైతుల వద్ద తీసుకున్న900 ఎకరాల భూమిని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో డిండి ప్రాజెక్ట్‌కి నీటిని తరలించలేదని.. ప్రభుత్వం మారిన కూడా ఇంకా సర్వేలే జరుగుతున్నాయని కవిత విమర్శించారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు. 2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప–2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రేవతి(35) అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ(9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి మృతిచెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. పుష్ప–2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా... తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## రాష్ట్రాభివృద్ధికి వైకాపా ఆటంకం

సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అని ప్రశ్నించారు. నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా శ్రేణులు ఏం చేసినా.. ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పడం లేదన్నారు. రాజకీయాలను అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నారు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా? రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లల్ని కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని మండిపడ్డారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలని అనిత సూచించారు. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వారు మీ పిల్లల్ని రక్షిస్తారా? పిల్లలు రోడ్డుపైకి వచ్చి.. నరుకుతాం.. చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని జగన్ చెప్పలేరా అని నిలదీసారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా అని అనిత మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ ముఠా ఎంతకైనా దిగజారుతోందని వ్యాఖ్యలు చేశారు. మూగ జీవాలను బలి తీసుకుని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వైసీపీ పార్టీ ఉన్మాదాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, కుప్పం, గోపాలపురం... ఇలా పలుచోట్ల మేక తలలు నరికి బహిరంగంగా నెత్తురు చల్లిన సంఘటనలు ఉన్నాయన్నారు. మీరు చేస్తున్నది తప్పు అని చెప్పిన గర్భిణీ స్త్రీ మీద వైసీపీ మూక ఉన్మాదుల మాదిరి దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణి మీద వైసీపీ సైకో దాడి జరిగితే ఈ రోజు వరకు జగన్మోహన్ రెడ్డి తప్పు అని ఖండించలేదన్నారు. గర్భిణీపై దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అతను జనసేన కార్యకర్త అయితే జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో ఎందుకు పాల్గొంటారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి రాజకీయ పబ్బం కోసం 20 ఏళ్ళ లోపు యువతని బలితీసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి రాష్ట్ర యువత భవితను నాశనం చేశారని.. ఇప్పుడు రప్పా రప్పా అంటూ వైసీపీ ముఠా యువతను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రప్పా రప్పా అంటే జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. కత్తి తీస్తే కటకటాలపాలవడం ఖాయమని వైసీపీ మూక గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఇది రాక్షసుడు నడిపే ఆటవిక వైసీపీ పాలన కాదని.. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే కూటమి ప్రభుత్వ పాలన అని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి హింసను సహించదని, ఉపేక్షించదని హోంమంత్రి అనిత తేల్చిచెప్పారు.

## జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయానికి పెద్దపీట

తీసుకున్నారు. నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్, మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈ నెల 31న తుది నోటిఫికేషన్‌ను ఏపీ సర్కార్ జారీ చేయనుంది. అయితే, జిల్లాల పునర్విభజనపై ప్రాథమిక నోటిఫికేషన్‌ను నవంబరు 27వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై నెల రోజుల పాటు అభ్యంతారాలను స్వీకరించింది. అయితే శనివారంతో గడువు ముగుస్తోంది. ప్రాథమిక నోటిఫికేషన్ అనంతరం వ్యక్తమైన అభ్యంతరాలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా రాజంపేటను కడపలో కలిపి, రాయచోటిని మదనపల్లిలో కలిపే ప్రతిపాదనలపై ప్రభుత్వం కీలక సమాలోచనలు చేసింది. ఇప్పటికే ప్రకటించిన మూడు జిల్లాలతో 29 వరకు జిల్లాల సంఖ్య పెరగాల్సి ఉంది. తాజా ప్రతిపాదనలతో 28 జిల్లాలకే పరిమితం చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన రాయచోటిని మదనపల్లిలో కలిపే దిశగా సమావేశంలో చర్చ జరిగింది. ఇప్పటికే ప్రకటించిన 3జిల్లాలపై అభ్యంతరాలు, ప్రతిపాదనలపై సమీక్షించారు సీఎం. దొనకొండ, కురిచేడును మార్కాపురం జిల్లాలో.. పొదిలిని ఒంగోలు జిల్లాలో కలిపితే ఎలా ఉంటుందని చర్చించారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రైల్వే కోడూరును తిరుపతిలో కలిపే అంశంపై కసరత్తు చేశారు. రేపు(ఆదివారం) మరోసారి సమావేశమై ఎల్లుండి మంత్రివర్గం ముందుకు ప్రతిపాదనలు తీసుకురానుంది మంత్రివర్గ ఉపసంఘం. కేబినెట్ ఆమోదం తర్వాత ఈనెల 31వ తేదీన తుది నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ సమీక్షకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనిత, నారాయణ హాజరయ్యారు.

# మహిళా కమిషన్ విచారణకు నటుడు శివాజీ

శివాజీ స్టేట్‌మెంట్‌ను మహిళా కమిషన్ రికార్డ్ చేసుకుంది. ఇప్పటికే ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా శివాజీ క్షమాపణలు చెప్పారు. అనుకోకుండా మాటలు దొర్లాయని మహిళా కమిషన్ ముందు శివాజీ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని నటుడు చెప్పినట్లు సమాచారం. కాగా.. ఇటీవల దండోరా చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరోయిన్‌ల వస్త్రధారణను ఉద్దేశించి నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దానిపై సోషల్ మీడియాలో స్పందించిన శివాజీ.. తాను అన్న మాటలను వెనక్కి తీసుకుంటున్నాను.. క్షమించాలని కోరారు. అయినప్పటికీ మహిళా కమిషన్ మాత్రం.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సిందే అంటూ నటుడికి నోటీసులు ఇచ్చింది. దీంతో శివాజీ వ్యక్తిగతంగా విచారణకు హాజరై.. మహిళా కమిషన్‌కు వివరణ ఇచ్చారు. అయితే తనకు బాగా కావాల్సిన వారు ఇంత కుట్ర చేస్తారని అనుకోలేదని నటుడు శివాజీ అన్నారు. నేను ఏం తప్పు చేశానని నా మీద ఇంత కోపం. ఎవరు ఎలాంటి దుస్తులు వేసుకుంటే నాకేంటి? ఇంతకు ముందు ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయలేదా? వారి మీద ఇలానే మాట్లాడారా? నేను ఎవరినీ నొప్పించాలని మాట్లాడలేదు. ఇటీవల చోటు చేసుకున్న సంఘటనల నేపథ్యంలో మాట్లాడేటప్పుడు తప్పులు దొర్లాయి. నాతో కెరీర్ మొదలు పెట్టిన వారికి నాపై కోపం ఉంది. నా వ్యాఖ్యల తర్వాత నన్ను ఇబ్బంది పెట్టాలని కొందరు జూమ్ మీటింగ్ పెట్టుకుని చర్చించారు. నాకు బాగా కావాల్సిన వారు ఇంత కుట్ర చేస్తారని అనుకోలేదు. సలహాలు ఇవ్వటం మానుకోవాలని నాకు అర్థమైందని శివాజీ అన్నారు.

## అంతా మా ఇష్టం..?

వారి కార్యాలయాల్లో ఉన్న తంబు మిషిన్ల వద్ద అలాగే హాజరు పట్టికలో హాజరు వేసుకొని కొద్దిసేపు కార్యాలయాల్లో అందర్నీ పలకరింపులు చేసిన అనంతరం టీ తాగి వద్దామని అక్కడి నుండి అటే ఇంటికి వెళ్ళిపోతున్నారు. మరికొందరు ఇంటిదగ్గర చిన్నపాటి పని ఉందని ఉద్యోగ సమయాన్ని తమ వ్యక్తిగత పనులకు వాడుకుంటున్నారు. ఈ ఉద్యోగుల సంతకాల కోసం కార్యాలయాలకు వస్తున్న ప్రజలు అధికారి రాక కోసం ఎదురుచూస్తూ నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటి సంఘటనలు మనం తరచూ పత్రిక మాధ్యమాల్లో చూస్తూ ఉన్నాం. అలాంటి సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి తాసిల్దార్ కార్యాలయంలో శనివారం వెలుగు చూసింది. వార్త పూర్తి వివరాలకు వెళితే, ఇటీవల క్రిస్మస్ సెల వులు గురువారం శుక్రవారం రెండు రోజులు రావడంతో, శనివారం ప్రభుత్వ సెలవు లేకపోవడంతో పెంట్లవెల్లి తాసిల్దార్ కార్యాలయానికి తప్పనిసరి ఉద్యోగానికి హాజరు కావాల్సిన ఉద్యోగులు శనివారం పెంట్లవెల్లి తాసిల్దార్ కార్యాలయానికి ఉదయం వచ్చారు. తాసిల్దార్ రాజకుమార్ సెలవులో ఉన్నట్లు తాసిల్దార్ రాజ్ కుమార్ పత్రిక జర్నలిస్టుకి చెప్పారు . తాసిల్దార్ సెలవులో ఉన్నట్లు భావించిన కిందిస్థాయి రెవెన్యూ అధికారులు కొందరు అదే అదునుగా భావించిన ఒకరిద్దరు ముగ్గురు హాజరు శాతం పట్టికలో సంతకాలను చేసుకొని చెప్పా పెట్టకుండా అంతా మా ఇష్టం అన్నట్లు ఆర్డీవో, తాసిల్దారు పర్మిషన్ తీసుకోకుండా మధ్యాహ్న సమయంలో కార్యాలయం నుండి ఇంటికి వెళ్లారు. ఒక జిపిఓ ఒక కంప్యూటర్ ఆపరేటర్ ఇద్దరు తాసిల్దార్ రాజ్ కుమార్ ను ఫోన్ ద్వారా పర్మిషన్ అడిగినట్లు పెంట్లవెల్లి తాసిల్దార్ రాజకుమార్ తెలిపాడు. అలాగే ఒక ఆఫీస్ అటెండర్ను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు ఆఫీస్ కు పనిపై పంపించానని తాసిల్దార్ రాజకుమార్ తెలిపాడు. ఇది ఇలా ఉంటే పెంట్లవెల్లి తాసిల్దార్ కార్యాలయంలో ఒక జిపిఓ అధికారి కార్యాలయంలో డీటీ కోసం ఏర్పాటుచేసిన కుర్చీలో కూర్చుంటూ డిటి స్థానాన్ని అగౌరవ పరుస్తూ తానే డీటీగా ఫీల్ అవుతూ తన జిపిఓ విధులను డీటీ కుర్చీ పై కూర్చొని నిర్వహిస్తుందని మండల ప్రజలు కొత్తగా డీటీ ప్రమోషన్ ఏమిటి ఇచ్చారా అని ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఎవరికి కేటాయించిన కుర్చీలలో వాళ్లు కూర్చొని విధులను నిర్వహించుకోవాలి అలా కాకుండా ఈరోజు డీటీ కుర్చీలో రేపు కలెక్టర్ కుర్చీలో కూర్చోవడానికి కూడా వెనకాడకుండా కిందిస్థాయి జిపిఓ అధికారి తమ స్థాయిని మించి అధికారులకు కూర్చుంటూ విధులు నిర్వహిస్తుంది. మరి ఎవరి ఆదేశాల మేరకు ఆమె డిటి కుర్చీలో కూర్చొని విధులు నిర్వహిస్తుందనేది మనకు తెలియాల్సి ఉంది. అఅలాగే ప్రభుత్వ ఉద్యోగాలు రానప్పుడు ఎంతో కష్టపడి చదువుకొని పరీక్షలు రాసి ఉద్యోగాలు పొంది ప్రభుత్వం ఇస్తున్న జీతానికి ప్రజలకు పని చేయాల్సిన కొందరు ఉద్యోగులు రోజురోజుకు గాడి తప్పుతున్నారని పెంట్లవెల్లి మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు సమయపాలన పాటించడం లేదని ఇలాంటి ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకోండి అని పెంట్లవెల్లి రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన మండల ప్రజలు పైఅధికారులను కోరారు. పెంట్లవెల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ఈ ఇంటికి వెళ్లిన అధికారుల సంతకాల కోసం కార్యాలయం బయట దరఖాస్తు ఫారాలతో కూర్చొని ఎంతగానో ఎదురు చూసి ఇంటికి బయలుదేరిన మండల విద్యార్థుల తల్లిదండ్రులు వృద్ధులు ప్రజలు. ఇంటికే వెళ్లాలని అనుకుంటే ఆర్డిఓ తాసిల్దార్ల కు సెలవును దరఖాస్తు చేసుకొని సెలవు పై ఇండ్లకు వెళ్లాలి కానీ ఆన్ డ్యూటీ లో ఉంటూ సమయాన్ని వృధా చేస్తూ అడిగేవాడే ఎవడు లేడు అంటూ ఇష్టం వచ్చినట్లు విధులను నిర్వహిస్తున్న పెంట్లవెల్లి జూనియర్ అసిస్టెంట్లను ఇతర డుమ్మా కొట్టిన అధికారులను తక్షణమే విధుల నుండి రిమూవ్ చేయాలని మండల ప్రజలు జిల్లా కలెక్టర్ను కోరారు.

### ఈ విషయంపై పెంట వెల్లి తాసిల్దార్ రాజకుమార్ వివరణ కోరగా..

శనివారం రోజు తాసిల్దార్ రాజ్ కుమార్ అనే నేను జిల్లా కలెక్టర్ గారి పర్మిషన్తో సెలవు లో ఉన్నానని , అలాగే ఒక జిపిఓ తనను ఫోన్ ద్వారా ఆఫీసుకు రావడంలేదని సెలవు కావాలని పర్మిషన్ అడిగారని. అలాగే కంప్యూటర్ ఆపరేటర్ మురళిని కొల్లాపూర్ ఆర్డిఓ ఆఫీస్ కు ఆఫీస్ పనిపై పంపించానని, అలాగే ఆఫీస్ అటెండర్ బాలుని నాగర్కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ కు పంపించానని , మిగతా ఆఫీస్కు వచ్చి మధ్యాహ్నం ఇంటికి వెళ్లిన కొందరు తనను పర్మిషన్ అడగలేదని వాళ్లపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. అలాగే ఈ రెండు మూడు నెలల నుండి తనను సెలవు అడిగిన వాళ్లకు నేను మరుసటి రోజు హాజరు శాతం రికార్డుల్లో సెలవులో ఉన్నట్లు సెలవు వేయడం జరుగుతుందని, పర్మిషన్ లేకుండా ఆఫీస్కు రాని అధికారులకు హాజరు శాతం రికార్డులో అబ్సెంట్ వేస్తున్నానని ఆయన తెలిపాడు. అలాగే సమయపాలన పాటించని అధికారులపై చర్యలు ఉంటాయని అలాంటివి పునరావతం కాకుండా మనకు వచ్చిన ఉద్యోగ అవకాశంలో ప్రజలకు న్యాయం చేసే దిశగా మన విధి నిర్వహణ ఉండాలని ఆయన పెంట్లవెల్లి తాసిల్దార్ కార్యాలయంలోని అధికారులకు సూచనలు చేశారు.

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం అని సజ్జనార్ తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకూడదని.. చట్టాన్ని ఎవరు ఉపేక్షించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరించారు. హైదరాబాద్ పోలీసులు చాలా గట్టిగా యాక్షన్ తీసుకుంటారున్నారు. పెట్రోలింగ్ మెరుగుగా చేయడం, నిఘా పెంచడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే గ్యాంగులు కూడా తెలంగాణలోకి రావాలంటే భయపడుతున్నారు.. నగరంలో ఎక్కడ దొంగతనం చేసిన పట్టు పడతామన్న భయం ఇతర రాష్ట్రాల్లో దొంగల్లో ఉంది.. అందుకే చాలామంది నేరస్తులు నగరానికి రావాలంటే భయపడుతున్నారు.. ఈ క్రమంలో కమిషనర్ సజ్జనార్ వార్షిక నివేదికను విడుదల చేశారు. హైదరాబాదులో నేరాల సంఖ్య 15శాతం తగ్గినట్లు వెల్లడించారు. మహిళల పై నేరాలు, ఫోక్సో కేసుల సంఖ్య పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా గతేడాది 35944 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని వెల్లడించారు. ఈ ఏడాది176 హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి.. 166 కిడ్నాప్ కేసులు 4536 చీటింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. ఈ ఏడాది మహిళలపై జరిగిన నేరాలు ఆరు శాతం పెరిగాయి. అందులో 405 అత్యాచారం కేసులు, 119 కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి. సైబర్ క్రైమ్ పై అవేర్‌నెస్ తీసుకురావడంతో చాలా వరకు కేసుల సంఖ్య తగ్గాయని సీపీ తెలిపారు. సోషల్ మీడియాలో అన్ని నేరాలపై అవేర్‌నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము.. సైబర్ క్రైమ్ టీమ్ లు మెరుగ్గా పనిచేశారు.. ఈ ఏడాది 566 మంది సైబర్ నేరస్తులని అరెస్టు చేశామన్నారు.ప్రతి మంగళవారం, శనివారం ప్రజల్లోకి వెళ్లి అవేర్‌నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము.. హైదరాబాద్ వాసుల నుండి మంచి స్పందన ఉంది. అత్యాశకు హద్దు ఉండదు అందులో భాగంగానే కొంతమంది సైబర్ నేరస్తుల బారిన పడుతున్నారు.. డబ్బులు ఊరికే రావు అనేది ప్రజలందరూ గుర్తుంచు కోవాలి.. ఎవరు కూడా సైబర్ నేరస్తుల బారిన పడి బలి కావద్దు అని సూచించారు. 120 అకౌంట్లను సీజ్ చేసామన్నారు. డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం గోల్ పెట్టుకుంది. ఆ గోల్‌కు తగ్గట్టుగా హైదరాబాద్ పోలీసులు నార్కోటిక్స్ టాప్ ప్రయారిటీగా పెట్టుకొని పని చేస్తున్నాము.. అందుకోసమే చిన్న విందును ఏర్పాటు చేసి ఓడిసిపి ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నాము. ఈ ఏడాది 368 డ్రగ్స్ కేసులు నమోదు అయ్యాయి. ఆరున్నర కోట్ల రూపాయల డ్రగ్స్ ని సీజ్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో టీంల సంఖ్యను పెంచుతామని తెలిపారు. డ్రగ్స్ సప్లై చేసే నెట్‌వర్క్ నిషేధించేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాము. డ్రగ్స్ కు పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ఉక్కు పాదం మోపపోతున్నాము.. పట్టుకున్న వారికి తగిన శిక్ష పడేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నాను. రాబోయే రోజుల్లో ఎన్‌డీపీఎస్ వింగ్ ఏర్పాటు చేసి డీసీపీ స్థాయి అధికారిని పెట్టబోతున్నాము ఈ ఏడాది 4463 మందికి శిక్షపడేలాగా చేశామన్నారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ నగరవాసులకు పెద్ద సమస్యగా మారింది.

ఈ ఏడాది రోడ్డు యాక్సిడెంట్ చాలావరకు తగ్గాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ పై చాలాకాలంగా అవేర్‌నెస్ చేస్తూ వస్తున్నాము. 49732 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.. న్యూ ఇయర్ సందర్భంగా 126 ప్రత్యేక టీం లు పనిచేయబోతున్నాయని సజ్జనార్ వెల్లడించారు. న్యూ ఇయర్ రోజు తాగి వాహనాలు నడపొద్దని కోరుతున్నాము.. హైదరాబాద్ వాసులు పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా సహకరించాలని సీపీ కోరారు.డేంజరస్ డ్రైవింగ్ పై 5518 మంది పై కేసు నమోదు చేసి చార్జిషీట్లు దాఖలు చేశాము.. రాబోయే రోజుల్లో మెరుగైన పోలీసింగ్ చేయడానికి కసరత్తు చేస్తున్నాము.. ఈ ఏడాది మాదిరిగానే 2026 ఏడాదిలో హైదరాబాద్ వాసులందరూ కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతున్నాము.. రోడ్డు ఎ హెడ్ అని వచ్చే ఏడాదికి ప్రత్యేక కార్యాచరణ పెట్టుకున్నాము.. సైబర్ క్రైమ్ ద్వారా ఈ ఏడాది 251.14 కోట్లు కొల్లగొట్టారు.. 30 కోట్లు రికవరీ చేశాం.. హైదరాబాద్ లో ఆహార పదార్థాల కల్తీ ఎక్కువగా మారింది.. ఎక్కడ అసలైందో ఏది నకలీయో తెలియని పరిస్థితి చోటు చేసుకుంది ఇందుకోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశాము.. తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ పోలీసు, దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ గా మంచి పేరుగాంచింది. ఆర్థిక సంబంధాలే మానవ సంబంధాలు కావు భార్యాభర్తలు ఇష్టముంటే ఒకరికొకరు కలిసి ఉండాలి లేదా విడిపోవాలి అంతేగాని ఒకరినొకరు చంపుకోవడం కరెక్ట్ కాదని సీపీ సజ్జనార్ తెలిపారు.

## పంచాయితీ ఎన్నికలు క్వార్టర్ మాత్రమే

హాస్పిటల్‌ను పెట్టింది కేసీఆర్. అందుకే మల్లొక్కసారి కేసీఆర్ అధికారంలోకి రావాలె అంటున్న' అని కేటీఆర్ చెప్పారు.గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని కేటీఆర్ అన్నారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళ్లు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయతీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు. గ్రామంలో మీదే పవర్. పంచాయతీకి వచ్చే నిధులను ఏ ఎమ్మెల్యే, ఏ ఎంపీ అడ్డుకోలేడు. అడ్డుకునే ప్రయత్నం చేసినా అది చెల్లదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రెండేళ్లలో పల్లెలు మాసిపోయినయ్. ట్యాంకర్లల్ల నీళ్లు పోసేటోడు లేడు. ట్రాక్టర్లలో డీజిల్ పోసెటోడు లేడు. కరెంటు బుగ్గపోతే పెట్టించేటోడు లేడు. పారిశుద్ధ్యం కూడా సక్కగ లేదు. అందుకే నేను బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను కోరుతున్నా. మీ పని తీరు ఈ ముఖ్య మంత్రికి, మంత్రులకు సిగ్గొచ్చే విధంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ నేతలు గెలిచిన 4 వేల ఊళ్లు కళకళలాడు తున్నయ్.. మిగతా ఊళ్లు వెలవెలబోతున్నయ్' అనే చెప్పుకునే విధంగా మీరు పనులు చేయాలని, మిమ్మల్ని చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రావాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని కేటీఆర్ విమర్శించారు. అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయిన రేవంత్‌రెడ్డి సంతోషంగా ఉండక.. పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, ఏడ్సుడు తప్ప ఇంకో పని చేస్తలేడని ఎద్దేవా చేశారు. కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటడు. కొన్ని రోజులు ఫార్ములా–ఇ అంటడు. ఎనకటికి ఎవడో ముఖం బాగలేక అద్దం పగులగొట్టుకున్నడట. రేవంత్‌రెడ్డి తీరు గూడా గట్లనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది.. 'కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి' లెక్క చేతుల పెడితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ మండిపడ్డారు. 'ఆడబిడ్డలకు ఇస్తనన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైందంటే.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుత అంటడు. రైతులకు ఇస్తనన్న రూ.15 వేల రైతుబంధు ఏమైందంటే.. నీ పేగులు తీసి మెడల ఏసుకుంట అంటడు. ఇసుంటి మాటలే తప్ప, పని చేసుడు చేతగాదు. అత్తకు రూ.4 వేలు అంటివి, కోడలికి రూ.2 వేలు అంటివి. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అంటివి. తులం బంగారం అంటివి. నీ బొంద అంటివి. ఏడబాయె ఇయ్యన్నీ' అని దుమ్మెత్తి పోశారు.పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నరు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటే గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. ఇకపోతే ఇటీవల కేసీఆర్ ప్రెస్‌మీట్ పెట్టంగనే రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడటంపై మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి నువ్వు ఒక్క భాషల తిడితే.. నేను మూడు భాషలల్ల తిడుత అని హెచ్చరించారు. ÷ళిసీఆర్ ప్రెస్ మీట్‌ల కనబడంగనే కొంతమందికి అజీర్తి అయితున్నది. ఇష్టమొచ్చినట్లు మొరుగుతున్నరు. రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిని, రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన నాయకుడిని పట్టుకుని ఎట్లబడితె అట్ల అంటున్నరు. ఓసారి కాలు విరిగింది అని సంతోషపడ్డరు. ఓసారేమో ఆయన సచ్చిపోవాలె అని శాపనార్థాలు పెట్టింద్రు. ఇది మంచి పద్ధతేనా..? మాకు రావా మాటలు..? మాకు రావా బూతులు..?' అని కేటీఆర్ మండిపడ్డారు. 'రేవంత్‌రెడ్డీ.. నీకు నేను ఒక్కటే చెబుతున్నా. నీకు ఒక్క భాష మాత్రమే వచ్చు. నాకు మూడు భాషలు వచ్చు. నువ్వు తిట్టాలనుకుంటే ఒక్కటే భాషల తిడుతవ్. నేను తలుచుకుంటే నిన్ను మూడు భాషలల్ల తిడుత ఏమనుకుంటున్నవో అని హెచ్చరించారు.. ఇక్కడున్న మా అక్కలను, అన్నలను అడిగి గోర్మాటి భాషల కూడా తిడుత. లంబాడ సోదరుల భాష నేర్చుకుని అండ్ల గూడా తిడుత అన్నారు.

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలని అన్నారు. ఈగల్ టీమ్‌లో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెడ్లర్లతో రాజీపడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే.. అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు.

## పాక్‌తో అప్రమత్తంగా ఉండాల్సిందే

వేయకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే దానిని నమ్మడానికి లేదన్నారు. పాకిస్థాన్‌లో మారుతున్న సైనిక వ్యూహాలు, అభివృద్ధి చెందుతున్న హైపర్ సోనిక్ క్షిపణి వ్యవస్థలను.. భారత్ తేలిగ్గా తీసుకోకూడదని హెచ్చరించారు . ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో ఉన్న గత అనుభవాల నుంచి భారత్ చాలా నేర్చుకున్నందున ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉండాలన్నారు. డ్రోన్లు, రాకెట్లు, క్షిపణుల తర్వాత హైపర్‌సోనిక్ సాంకేతికతపై పాక్ దృష్టిసారించిందన్నారు. ఇది భారత్ తేలికగా తీసుకునే విషయం కాదన్నారు. పాక్‌లో ప్రజాస్వామ్యం నామమాత్రంగానే ఉందని.. ఇప్పటికీ సైనిక ఆధిపత్యమే కొనసాగుతుందన్నారు. ఆర్థికంగా దుర్భర పరిస్థితిలో ఉన్న ఆ దేశం.. విదేశాల నుంచి అందే సాయంపైనే ఆధారపడుతుందని థరూర్ అన్నారు. ఇక, బంగ్లాదేశ్ దాని సొంత సమస్యలతో సతమతమవుతోందన్నారు. పాక్‌తో రక్షణ ఒప్పందానికి బంగ్లా చేస్తున్న చర్చల గురించి ప్రస్తావిస్తూ.. భారత్ మాకు శత్రువు అనే అభిప్రాయాన్ని కల్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పొరుగు దేశాల్లో పెరుగుతున్న భారత వ్యతిరేకతపై ఆయన మాట్లాడుతూ.. బంగ్లాలో స్థిరమైన, శాంతియుత వాతావరణం మనకు చాలా కీలకమన్నారు. ఈశాన్య రాష్ట్రాలను భారత్ నుంచి విడదీస్తామంటూ వస్తోన్న హెచ్చరికలపై ఆందోళన వ్యక్తం చేశారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# హిందువులు లక్ష్యంగా బంగ్లాలో దాడులు !

బంగ్లాదేశ్‌లో అల్లర్లు భారత్‌ను రెచ్చగొట్టేలా సాగుతున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే యూనస్ తాత్కాలిక నేతగా పగ్గాలు చేపట్టిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయి. హసీనాను పదవీచ్యుతి చేసిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే వందలమందిని హతమార్చారు. హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న నేపథ్యంలో కావాలనే అక్కడి మైనార్టీ హిందువులపై దాడులు విపరీతం అయ్యాయి. రాజకీయ హింసలో భాగంగా వీటిని చూపే ప్రయత్నం చేసి తప్పించుకోవాలని చూస్తున్నారు. అయితే గత ఏడాదిగా అక్కడ జరుగుతున్న అల్లర్లు కేవలం హిందువులను ఊచకోత కోసేవిగా ఉన్నాయి. పనిగట్టుకుని మూకలు రెచ్చిపోతున్నా, తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇద్దరు హిందువులను హతమర్చారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై భారతదేశంలో ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవు తున్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారు. గాజాలో జరిగిన పరిణామాలను అయ్యో పాపం అనుకున్న భారతీయులు, పొరుగు దేశం బంగ్లదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మౌనం వీడాలంటూ సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి.బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆ దేశం రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. అక్కడ ఇటీవల హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. తొలుత దీపుచంద్ర దాస్ అనే వ్యక్తిని దారుణంగా కొట్టి చంపి, అతని మృతదేహానికి నిప్పంటించిన ఘటన మురువకముందే తాజాగా మరో వ్యక్తిని కొట్టి చంపిన సంఘటన జరిగింది. అమృత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే వ్యక్తి రాజ్‌బరిలోని పంగ్సా ఉప జిల్లాలో హత్యకు గురయ్యాడు. సామ్రాట్ హత్య ఏ విధంగానూ మతపరమైనది కాదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇది కేవలం హత్యను కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నం తప్ప మరోటి కాదు. అయితే హిందువులపై జరుగుతున్న వరుస దాడులపై భారత్ తీవ్రంగా స్పందించింది. మైనారిటీ కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఇటీవల జరిగిన వరుస సంఘటనలను ఆందోళన కలిగించేవిగా అభివర్ణించింది. హిందువులపై ఇలాంటి హింసను విస్మరించలేమని భారత్ హెచ్చరించింది. సరిహద్దు వెంబడి జరుగుతున్న పరిణామాలను న్యూఢిల్లీ తీవ్రంగా పరిగణించిందని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. హిందువులపై జరుగుతున్న హింసను విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. బాధ్యులను గుర్తించి శిక్షిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాల గురించి ప్రపంచమంతా గమనిస్తోంది. వాటిని నిశితంగా గమనిస్తున్నట్లు భారత్ కూడా పేర్కొంది. శాంతిభద్రతల పరిస్థితి విషయానికొస్తే అక్కడ ఏం జరుగుతుందో ఎప్పటి కప్పుడు భారత్ తెలియజేస్తున్నది. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా మైనారిటీలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగించే విషయమని జైస్వాల్ అన్నారు. మైమెన్‌సింగ్‌లో ఇటీవల జరిగిన హిందూ యువకుడి దారుణ హత్యను ఖండిస్తున్నామని అన్నారు. ఈ నేరానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ కబ్జాలతో సహా మైనారిటీలపై 2,900 కంటే ఎక్కువ హింసాత్మక సంఘటనలు జరిగినట్లు స్వతంత్ర వర్గాలు నమోదు చేశాయి. ఈ సంఘటనలను కేవలం రాజకీయ హింసగా తోసిపుచ్చలేమని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందూ వ్యక్తులను కొట్టి చంపిన నేపథ్యంలో భారత్ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే ప్రపంచవ్యాప్తంగా నిరసలు వస్తున్నా బంగ్లాదేశ్‌లో ముస్లిమేతరులు సహా పలువురి మీద జరుగుతున్న దాడులపై ప్రకంపనలు ఆగడం లేదు.విప్లవవాద నాయకుడు షరీఫ్ ఒస్మాన్ హదీ హత్యను నిరసిస్తూ అతని మద్దతుదారులు శుక్రవారం ఢాకాలోని కీలక కూడలిని దిగ్బంధం చేశారు. న్యాయం చేయాలని నినదిస్తూ బైఠాయించడంతో ట్రాఫిక్ గంటలతరబడి నిలిచిపోయింది. ఢాకా విశ్వవిద్యాలయ మసీదు నుంచి షాబాగ్ వరకు ప్రదర్శన చేపట్టి ధర్నా నిర్వహించారు. న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. హదీ హత్యానంతరం చెలరేగిన అల్లర్లు, విధ్వంసకాండలో హిందూ కార్మికుడు దీపూ చంద్రదాస్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మరోవైపు.. బ్రిటన్‌లోని ప్రవాసం వీడి 17 ఏళ్ల తర్వాత స్వదేశానికి చేరుకున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిఖ్ రహ్మాన్ తన తండ్రి, బంగ్లా మాజీ అధ్యక్షుడు జియాఉర్ రహ్మాన్ సమాధిని సందర్శించి నివాళు లర్పించారు.

19 ఏళ్ల తర్వాత ఈ సమాధి వద్దకు రాగలగడంపై ఉద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ లపై దాడుల్ని కేంద్ర మాజీమంత్రి మీనాక్షీ లేఖి ఖండించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో ఇంకా కొందరు నేతలు మొగల్ చక్రవర్తి బాబర్ మాదిరి ఆలోచనాధోరణితో ఉన్నారని విమర్శించారు. అందుకే ఆ రెండు దేశాల్లో హత్యలు జరుగుతున్నాయన్నారు. భారత్‌ను రెచ్చగొట్టాలనేదే వారి ఉద్దేశమని ఆరోపించారు. దండెత్తి వచ్చేవారిపై సహృదయత చూపాల్సిన అవసరం లేదన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల్ని భారత్ ఖండించింది. కిరాతకమైన దాడిలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన దోషుల్ని శిక్షించాలని డిమాండ్ చేసింది. తాత్కాలిక ప్రభుత్వం వచ్చాక దాదాపు 2,900 హింసాత్మక ఘటనలు మైనారిటీలపై జరిగాయని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. వీటిని రాజకీయ హింసగా కొట్టిపారేయ లేమంది. పశ్చిమబెంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి కోల్‌కతాలో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో సీనియర్ అధికారులను కలిశారు. హిందూ మైనారిటీలపై దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐదులక్షల మంది సన్యాసులతో వచ్చి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లోని రెండుకోట్ల మంది హిందువుల్ని పదేపదే లక్ష్యంగా చేసుకుంటుంటే భారత్‌లోని వందకోట్ల మంది హిందువులు మౌన ప్రేక్షకులుగా కూర్చొంటారా అని ప్రశ్నించారు. మొత్తంగా బంగ్లను ఇలాగే వదిలేస్తే దారుణాలు పెరుగుతాయని గుర్తించాలి.

---

# రాజేష్ కుటుంబానికి మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అండగా ఉంటుంది

**- చిలుకూరు ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలి.**

**- మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డపుకు మల్లయ్య.**



కోదాడ, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర): కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు డపుకు మల్లయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం కోదాడ పట్టణంలోని రాజేష్ నివాసానికి సూర్యాపేట తుంగతుర్తి కోదాడ నుంచి మాదిగ న్యాయవాదులు వెళ్లి తల్లి లలితమ్మను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ సీఐ ప్రతాప లింగం పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయడం జరిగిందని అదేవిధంగా చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి పై కేసు నమోదు చేసినప్పటికీ నేటి వరకు సస్పెండ్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు.వెంటనే సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజేష్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలు అన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలుపుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి అరెస్టు అధికారికంగా ప్రకటించేంతవరకు నిరసన దీక్షలు, ధర్నాలు రాస్తారోకాలు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి , ఆధ్వర్యంలో కొనసాగుతాయని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, కోదాడ అధ్యక్షులు దిరిశనపు దావీద్, న్యాయవాదులు మందుల శ్రీనివాస్, మీసాల శ్రీనివాస్, నవీన్,అంజిబాబు, వంశీ, కర్ల రాజేష్ తమ్ముడు కర్ల కమల్, కుడుముల వెంకటయ్య, యేసుపొంగు కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా స్వాధీనం...కేసులు నమోదు



మల్కాజిగిరి, డిసెంబర్ 27, (విజన్ ఆంధ్ర): చైనా మాంజా విక్రయం నిషేదం ఉన్నప్పటికీ వాటినివిక్రయిస్తున్న వ్యక్తులపై నేరేడ్ మెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వినోబా నగర్ చెందిన గౌలికల్ హరిలాల మౌనిక సైడ్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఇతని వద్ద నుంచి 11 చరకాల చైనా మాంజాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మారుతీ నగర్ కుచెందిన మరో మైనర్ బాలుడు వద్ద నాలుగు చరకాల చైనా మాంజా స్వాధీనం చేసుకున్నారు. ఈ.సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ... చైనా మంజా నిషేధం ఉన్నందున దీనిని ఎవరైనాఅమ్మినా, వినియోగించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎవరైనా చైనా మంజా అమ్మితే తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు

# ప్రతి సొసైటీలో యూరియా నిల్వలు తప్పనిసరిగా ఉండాలి

**- రైతులకు ఇబ్బందులు కలిగితే అధికారులదే పూర్తి బాధ్యత**

**- ఖానాపూర్ ఎరువుల గిడ్డంగిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి – డిసెంబర్ 27 : (విజన్ ఆంధ్ర) : జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్‌లలో యూరియా నిల్వలు నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. యాసంగి సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాకు కేటాయించబడ్డాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి సొసైటీకి అవసరమైన మేరకు ఎరువులు చేరవేసి, రైతులకు సకాలంలో పంపిణీ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖానాపూర్‌లోని ఎరువుల గిడ్డంగిని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్‌లో నిల్వ ఉన్న యూరియా సహా ఇతర ఎరువులను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన వివరాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్నది తనిఖీ చేశారు. ఇప్పటివరకు జిల్లాకు ఈ సీజన్‌లో వచ్చిన ఎరువుల పరిమాణం, ఇంకా ఎంత మేరకు నిల్వలు రావాల్సి ఉందనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడ కూడా ఎరువుల కొరత ఏర్పడకుండా అన్ని ప్రాంతాలకు సమర్థవంతంగా సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. ఎరువుల కోసం ఎక్కడైనా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు క్యూ లైన్లలో నిలబడే పరిస్థితి రాకుండా, ముందుగానే రెండు విడతలకు సరిపడా ఎరువుల బస్తాలను సొసైటీల ద్వారా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎరువుల కేటాయింపులు, పంపిణీ ప్రక్రియలను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో ఎక్కడైనా సమస్యలు ఉంటే పరస్పర సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ, మార్క్‌ఫెడ్, సహకార శాఖల అధికారులకు సూచించారు. ప్రతిరోజూ ఎరువుల పంపిణీపై నివేదిక తనకు అందజేయాలని ఆదేశించారు. నిల్వలు తగ్గకముందే సొసైటీల ద్వారా ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకునేలా చూడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. యూరియా ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, జిల్లాలో ఇప్పటికే సరిపడా నిల్వలు ఉన్నాయని, ముందస్తుగానే మరిన్ని యూరియా నిల్వలు తెప్పిస్తున్నామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, సహకార శాఖ అధికారి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

**- వేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా నిలవాలి.**

**- ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా.**





కోదాడ, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర): ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన ఎర్ర శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యుల అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో దేశంలోని 28 రాష్ట్రాల తో పాటు అనేక దేశాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. వైశ్యుల సంక్షేమం కొరకు ఐవిఎఫ్ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమరి సత్తిబాబు, నారాయణరావు, వెంకటనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, నీలా సత్యనారాయణ, ఇమ్మడి రమేష్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి మధు, ఓరుగంటి కిట్టు, కుక్కడపు బాబు, యాద సుధాకర్, అశోక్,పందిరి సత్యనారాయణ, చల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె సంబంధిత వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం

**- తుమ్మిందపాళ్యంలో ఈనెల 28 వ తేది**

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



చిత్తూరు, డిశంబర్ ( విజన్ ఆంధ్ర ) : గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి బెంగళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఈనెల 28న (ఆదివారం) చిత్తూరు రూరల్ మండల తుమ్మిందపాళ్యం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందన్నారు. గుండెకు సంబంధించిన వివిధ రకాల వ్యాధులకు సంబంధించి బెంగళూరు వైట్ ఫీల్డ్ లోని వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తారన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# నగరంలో రెండు ఏటీఎం చోరీలు

**- సంఘటన స్థలాలను పరిశీలించిన ఇంచార్జ్ పోలీస్ కమిషనర్**

**- ఐదు ప్రత్యేక దర్యాప్తు బృందాల ఏర్పాటు**

**- నిఘా కట్టుదిట్టం**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి : (విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు ధరించి కారులో వచ్చిన గుర్తుతెలియని దుండగులు రెండు ఏటీఎంలను గ్యాస్ కట్టర్లతో కట్ చేసి సుమారు రూ. 35 లక్షల నగదును దోచుకుని పరారయ్యారు. టౌన్ – 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు చెందిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు గ్యాస్ కట్టర్ సహాయంతో మెషీన్‌ను ధ్వంసం చేసి సుమారు రూ. 25 లక్షలు దోచుకున్నారు. అలాగే టౌన్ – 5 పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలోనూ చోరీకి పాల్పడి సుమారు రూ. 10 లక్షలు అపహరించారు. చోరీకి ముందు ఏటీఎంలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలపై స్ప్రే చేసి ఫుటేజ్ రికార్డ్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ రెండు ఘటన స్థలాలను కామారెడ్డి ఎస్పీ, నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ పరిశీలించారు. చోరీ జరిగిన తీరును క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఏటీఎంల పరిసరాలు, ప్రవేశ – నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. అలాగే సంబంధిత బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చేపట్టిన చర్యలు: ఏటీఎం లోపలి, పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజ్ సేకరణ, విశ్లేషణకు ఆదేశాలు క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీస్ బృందాలతో పాటు ఐదు ప్రత్యేక దర్యాప్తు బృందాల ఏర్పాటు జిల్లాలోని ప్రవేశ – నిష్క్రమణ మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం రాత్రి వేళల్లో ఏటీఎంలు, బ్యాంకులు, జనసాంద్రత ప్రాంతాల్లో మొబైల్ పెట్రోలింగ్ పెంపు బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసి ఏటీఎం భద్రత, అలారం వ్యవస్థలు, అదనపు సీసీటీవీలు, లైటింగ్ మెరుగుదలపై సూచనలు నిందితులను త్వరితగతిన గుర్తించి పట్టుకోవాలని దర్యాప్తు అధికారులకు ఇంచార్జ్ సీపీ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలమ్, టౌన్ – 4 ఎస్‌హెచ్‌వో సతీష్ కుమార్, టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్, ఎస్ఐ గంగాధర్, బ్యాంక్ మేనేజర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**- టి యు డబ్ల్యూ జే హెచ్ 143.**



ములుగు డిసెంబర్ 27 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : శనివారం టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన అక్రిడేషన్ల జారీ కోసం జీవో నెంబర్ 252 సవరించాలంటూ ఆందోళన చేపట్టి కలెక్టరేట్ కార్యాలయంలోని ఏవోకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 252 జీవోలోని కొన్ని నిబంధనల వల్ల ఇప్పటివరకు అక్రిడిటేషన్లు కలిగిన దాదాపు 10 వేల మంది రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు తమ అక్రిడిటేషన్లను కోల్పోయే ప్రమాదం ఉందని ములుగు జిల్లా యూనియన్ సీనియర్ నాయకులు, ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టే రాజీరెడ్డి అన్నారు. గతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం బిగ్ పేపర్లకు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు, 4 మంది కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేసేవారనీ ప్రస్తుతం జీవో నం.252 ద్వారా ఈ సంఖ్యను 12 కరస్పాండెంట్లు, 12 డెస్క్ జర్నలిస్టులు, 3 కెమెరామెన్లకు తగ్గించారని జిల్లా స్థాయిలో కూడా ఈ తరహా కోతనే విధించారు.ఇదే విధంగా మీడియం పత్రికలు, శాటిలైట్ ఛానళ్లకు కూడా గణనీయమైన కోత విధించడం బావ్యం కాదన్నారు. గతంలో కేబుల్ ఛానళ్లకు ఐ %ఈ% పి ఆర్ ద్వారా రాష్ట్ర స్థాయిలో 12 అక్రిడిటేషన్లు మంజూరు చేయబడేవి. ప్రస్తుతం వాటిని పూర్తిగా సున్నాకు పరిమితం చేయడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని అన్నారు. గతంలో నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేయబడేవని, కానీ నూతన జీవోలో వాటిని పూర్తిగా తొలగించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ 'మీడియా కార్డు' పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు, అసంతృప్తికి దారితీస్తోంది. ఇది ప్రభుత్వ ప్రతిష్ఠకు కూడా భంగం కలిగించే అవకాశం ఉందని మా అభిప్రాయం. పదిహేను వేల కంటే తక్కువ సర్కులేషన్ ఉన్న చిన్న పత్రికలకు కూడా అన్యాయం జరిగింది. గతంలో నియోజకవర్గ స్థాయిలో ఇచ్చే కార్డు కాస్త ఇప్పుడు కట్ అయ్యిందని అన్నారు. కావున, డెస్క్ జర్నలిస్టులు, ఫీల్డ్ జర్నలిస్టులు అన్న తేడా లేకుండా అందరినీ మీడియా అక్రిడిటెడ్ జర్నలిస్టులుగా గుర్తించే విధంగా, జర్నలిస్టుల ఉపాధి, గౌరవం, హక్కులను పరిరక్షించేలా జీవో నం.252ను సవరించి న్యాయం చేయలని యానియన్ పక్షన ప్రభుత్వాన్ని డిమాడ్ చేశారు.ఈ కార్యక్రమంలో దూడబోయిన రాకేష్, చుంచు రవి, గాదం దేవేందర్, మోడెం సారంగపాణి, బోయిన పల్లి శ్రీధర్, మాట్ల సంపత్, పోలోజు రామ్మూర్తి, వేముల సతీష్, ఆవుల వెంకన్న, కోరి అరవింద్, గొల్ల నరేందర్, రాజు, కంది జీవన్ రెడ్డి, సల్లూరి మహేందర్, సుంకరి సంపత్, పత్తి కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి.

**- క్యూ లైన్ నిర్మాణంలో వేగం పెంచాలి.**

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు డిసెంబర్ 27 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపు ఆదివారం, సెలవు రోజుల లో అధిక సంఖ్యలో భక్తులు ముందస్తు మొక్కలు చెల్లించుకోవడానికి వచ్చే అవకాశం ఉందని , వారికి ఎలాంటి అసౌకర్యం ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మోడల్ క్యూలైన్ నిర్మాణాలు పరిశీలించి పనులలో వేగం పెంచాలని క్యూలైన్లలో ఉండే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేయాలని, ఆలయ ప్రాంగణంలోని భారీ రాతి స్తంభాలపై త్వరితగతిన బ్రాకెట్లను ఏర్పాటు చేయాలని, ఆలయ ఫ్లోరింగ్ పనులు వేగంగా పూర్తిచేయాలని, సెంట్రల్ లైటింగ్ స్తంభాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# ఇంటర్మీడియట్లో మెరుగైన ఫలితాలు సాధించాలి.

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి.**



ములుగు డిసెంబర్ 27, విజన్ ఆంధ్ర ప్రతినిధి : కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపల్, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీ డియట్ పరీక్ష ఫలితాల్లో ఆయా కళాశాల వారిగా గత ఏడాది, ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన పరీక్షల ఫలితాలపై సమీక్ష నిర్వహించి ఎదురైన సమస్యల గూర్చి ప్రిన్సిపాల్ లతో ఆరా తీశారు. ప్రిన్సిపల్, ఆధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్ట్ పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్ట్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టి చదివించాలన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలలో బోర్డ్ పరీక్షల వరకు 50 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చెయ్యాలని పిల్లలకు ప్రత్యేక తరగతులు పెట్టాలనీ ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత కావాలని ఆదేశించారు. ప్రతి విద్యా ర్థులనీ ప్రోత్సహించి చదువులో మంచి ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఏడాదీ ఎక్కువ మొత్తంలో కళాశాలలో అడ్మిషన్లు వస్తాయని అది దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్, ఆధ్యాపకులు విధులు సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థులకు మంచి చదువు క్రమశిక్షణ నేర్పించి వారు ఉన్నత శిఖరాలకు చేరుకు నేలా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి డి. చంద్ర కళ ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి

## - టీఎస్‌జే యు



ములుగు డిసెంబర్ 27, విజన్ ఆంధ్ర ప్రతినిధి : శనివారం :ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి కి జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని వినతి పత్రాన్ని అందజేసి యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతమున్న జీఓ 252 నిబంధనల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు, చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిబంధనలను సరళీకృతం చేయాలని కోరారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ జీఓ 252లోని లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ అందేలా చూడటంతో పాటు, చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో టి.ఎస్.జె.యు ములుగు జిల్లా జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజువర్ధన్ స్టేట్, సీనియర్ జర్నలిస్ట్ మాట్ల సంపత్ ఉపాధ్యక్షులు నాగపురి హరినాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు కమిటీ సభ్యులు పెండల బిక్షపతి కోటిలింగాచారి తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం నిర్వహించిన ఇషా కేర్ వైద్య బృందం.



ములుగు డిసెంబర్ 27 , విజన్ ఆంధ్ర ప్రతినిధి: శనివారం: ములుగు మండల రాయినిగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఈసం సునీత స్వామి ఆధ్వర్యంలో ఇషా కేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి వైద్య శిబిరంలో దరిదాపుగా 200 మంది రోగులకూ వైద్య పరీక్షలు చేశారు. ఇషాకేర్ వైద్య బృందం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం , ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రాయని గూడెం సర్పంచ్ ఈసం సునీత , ఉప సర్పంచ్ దేవేందర్ , వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది ఇషా కేర్ హాస్పిటల్ ఎండి కాసర్ల వేణు పాల్గొన్నారు.

# నల్లతామర నివారణకు సేంద్రీయ మందు థ్రిప్స్ క్లియర

**- సైంటిస్ట్ గాజుల ప్రభాకర్.**



ములుగు డిసెంబర్ 27 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : శనివారం : మంగపేట మండలంలోని కమలాపురం, తిమ్మంపేట, రాజుపేట,కత్తిగూడెం గ్రామాలలోని మిరప పంట క్షేత్రాలను సందర్శించారు. ఈ క్రమంలో మిరప పంటలో నల్లతామర పురుగు,ఎర్రతామర పురుగు నివారణకు థ్రిప్స్ క్లియర్ పిచికారి చేసిన రైతుల అనుభవాలు తెలుసుకున్నారు.థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు వాడకంతో మిరప పంటలు నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు ఉధృతి తగ్గిందని రైతులు డాక్టర్ గాజుల ప్రభాకర్,డా.పాపతోటి నరేంద్ర కుమార్ కి రైతులు తెలిపారు. మిరప పంటలో వచ్చిన నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు నివారణకు జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ డాక్టర్ పాపతోటి నరేంద్ర కుమార్ కనుగొన్న థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు పిచికారితో తామర పురుగులు నివారించబడుతున్నాయని, దీనితో పంట దిగుబడి అధికంగా ఉంది.మిరప తోట ఎటువంటి ముడత లేకుండా ఆరోగ్యకరమైన ఎదుగుదలతో మంచిగా ఉందని కమలాపురం గ్రామానికి చెందిన రైతులు చింతం.గోపాలకృష్ణ,చింతం పున్నారావు,పచ్చా శేషగిరిరావు, తిమ్మంపేట రైతుపోకల శ్రీకాంత్,పూజారి ఆదినారాయణ థ్రిప్స్ క్లియర్ సేంద్రీయ మందు పనితనాన్ని తెలిపారు.

# చలో కలెక్టరేట్ కు తరలి వెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు

## అక్రిడేషన్లపై వెలువరించిన జీవో 252 ను రద్దు చేయాలని వినతి







శేరిలింగంపల్లి. డిసెంబర్ 27: (విజన్ ఆంధ్ర) : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ - IJU) ఆధ్వర్యంలో నిర్వహించిన చలో రంగారెడ్డి కలెక్టరేట్ కు శేరిలింగంపల్లి జర్నలిస్టులు శనివారం భారీ ఎత్తున తరలి వెళ్లారు. శనివారం ఉదయం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సమావేశమైన జర్నలిస్టులు కొంగరకలాన్ లోని రంగారెడ్డి కలెక్టరేట్ కు ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా హాజరైన జర్నలిస్టులతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రెడిటేషన్ పాలసీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ ఓ నం.252 లోపభూయిష్టంగా ఉందని వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండు కార్డుల సిద్ధాంతంతో జర్నలిస్టుల నడుమ చిచ్చు పెట్టే ప్రయత్నం మీడియా అకాడమీ లో ఉన్న పెద్దలు చేస్తున్నారని ఈ ప్రయత్నాన్ని తెలంగాణ జర్నలిస్టులు ఎట్టి పరిస్థితుల్లో సహించమని తేల్చి చెప్పారు. అక్రిడేషన్ల కుదింపుతో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు కనీస గుర్తింపును కూడా రద్దు చేస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణ జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడానికి మరో పోరాటానికి TUWJ సిద్ధమన్నారు. లోపభూయిష్టమైన జీవో 252 ను తక్షణమే ఉపసంహరించుకొని, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన జీవో 239 ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన జర్నలిస్టులు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే మరో పోరాటానికి టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు సిద్ధంగా ఉన్నారని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అలరించిన వారధి "ఓషన్ విండ్స్ - ఓజ్ ఇండియా" సంగీత నృత్య సమ్మేళనం





హైదరాబాద్ డిసెంబర్ 2025 విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : ప్రముఖ సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ "వారధి" – డాక్టర్ మోహన్ కందా వారధి ఇండియా ఫౌండేషన్ సాంస్కృతిక విభాగం , చైతన్య ఆర్ట్ థియేటర్స్ సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన "రాగం" శాస్త్రీయ కర్ణాటక సంగీతం, భరతనాట్యం అలాగే ఆస్ట్రేలియన్ జాజ్ సంగీతం యొక్క ప్రత్యేకమైన సృజనాత్మక సంగమం కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది, ఆకర్షించింది. శుక్రవారంనాడు రవీంద్రభారతి మెయిన్ హాల్, హైదరాబాద్ లో "ఓషన్ విండ్స్ – ఓజ్ ఇండియా" పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరి సాయినాథ్ తన వైష్ణవి నాట్య కేంద్రం శిష్యుల సహకారంతో ఆస్ట్రేలియన్ జాజ్, కర్నాటిక్ మ్యూజిక్ కి అనుగుణంగా భరతనాట్య ముత్యాంశాలను నేత్రపర్వంగా ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు, అలాగే ప్రముఖ సంగీత కళాకారులు, ఆస్ట్రేలియన్ కళాకారులచే కర్ణాటక సంగీతం , జాజ్ సంగీత సమ్మేళనం శ్రవణానందకరంగా, అద్భుతంగా సాగింది. ఈ నృత్యం–జాజ్–కర్ణాటక సంగీత కార్యక్రమంలో ప్రసిద్ధ తని అవర్ధనం, నవ వాత్సల్యం, వసంత ప్రవాహం,మనసా – శాంతి అంశాలతో కళాకారులు ప్రేక్షకులను మైమరపింపజేశారు, సమ్మోహితులను చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మోహన్ కందా హాజరయ్యారు. సభా అధ్యక్షత మాజీ ఐఏఎస్ ఎల్వి. సుబ్రహ్మణ్యం వహించారు.కార్యక్రమంలో మోహన్ కందా మాట్లాడుతూ, సంగీతం, నృత్యం యొక్క కాలాతీత సరిహద్దులు లేని భాష అని, ఈ అందమైన సృజనాత్మక ప్రయత్నం వెనుక ఒక లోతైన సందేశంఉందని, అది సార్వత్రిక శాంతి అందరు ప్రజలకు సమాన గౌరవం, ఆనందోత్సాహాల మధ్య , సమాన హక్కు కలిగి ఉంటారనే అనే సత్యాన్ని పునరుద్ఘాటించడం ఈ కచేరీ ముఖ్య ఉదేశం అని తెలుపుతూ, మానవత్వం, సానుభూతి, ఏకత్వం యొక్క నిజమైన స్ఫూర్తిని అందించే ఉద్దేశమని తెలిపారు. వారధి ఇండియా ఫౌండేషన్ నిర్వాహకురాలు అపర్ణ కందా మాట్లాడుతూ, ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలతో కలిసి పనిచేస్తూ దేశ నిర్మాణ ప్రయత్నంలో భాగంగా, విద్య ద్వారా భవిష్యత్ తరానన్ని తీర్చిదిద్దుతూ, సమాజాన్ని, దేశాన్ని సానుకూలంగా మార్చడానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తున్నామని తెలిపారు. సరైన అవకాశం ఇస్తే పిల్లలందరూ ప్రకాశిస్తారన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై వీహెచ్ పీ నేతల నిరసన




మల్కాజిగిరి, డిసెంబర్ 27, (విజన్ ఆంధ్ర): బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, కిరాతక హత్యలకు వ్యతిరేకంగా శుక్రవారం రాత్రి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్ పీ నాయకులు మాట్లాడుతూ..బంగ్లాదేశ్‌లో జిహాదీలు, హిందువులను అమాను షంగా హత్య చేస్తున్నారని ఆరోపించారు. ఈ రాక్షసత్వంపై భారత దేశ వ్యాప్తంగా హిందువులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హిందువులు జాగృతంగా ఉండాలని, ప్రపంచం మొత్తం ఈ ఘటనలపై స్పందించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించాలని, అంతర్జాతీయ సమాజం వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.

# మౌలాలి దర్గా ఉర్స్ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, డిసెంబర్ 27,(విజన్ ఆంధ్ర): మౌలాలి దర్గా వద్ద జనవరి 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహించ నున్న అన్యూల్ ఉర్స్ ఉత్సవాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమగ్రంగా కల్పించాలని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, శానిటేషన్, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉర్స్ ఉత్సవాల నిర్వహణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉర్స్ ఉత్సవాల కాలంలో ప్రతిరోజూ సమర్థవంతమైన పారిశుధ్య నిర్వహణ చేయాలన్నారు.జలమండలి ద్వారా ప్రతిరోజూ మూడు ట్యాంకర్లతో త్రాగునీటి సరఫరా కల్పించాలని,భక్తుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అవసరాల కోసం అదనపు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని,ఉర్స్ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో తగినంత విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాల న్నారు. ఈ సందర్భంగాఉర్స్ ఉత్సవాల నిర్వాహకులు, తమ అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకుని, అన్ని సౌకర్యాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో డీఈ మహేష్, లౌక్య, ఏఈలు మధురిమ, సత్యలక్ష్మి, ఏఎంహెచ్ఓ డాక్టర్ మంజుల, ఎలక్ట్రికల్ ఏడీఈ శ్రీనివాస్ రెడ్డి, స్ట్రీట్ లైట్స్ డీఈ విజయ్ కుమార్, ఏఈ వెంకటేష్, మౌలాలి దర్గా ఉర్స్ ఉత్సవాల నిర్వాహకులు సూపరిండెంట్ మీర్ అష్రఫ్ అలీ, రజా అలీ, సోహెల్, షబ్బీర్, బీఆర్ఎస్ నాయ కులు అమిరుద్దీన్, ఉస్మాన్, ఇబ్రహీం, భాగ్యనంద్, వంశీ ముదిరాజ్, నర్సింగ్ రావు, శైలేందర్, నవాబ్, ఉష, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ డీసీగాబాధ్యతలు స్వీకరించిన తిప్పర్తి యాదయ్య

అల్వాల్ , డిసెంబర్ 27, (విజన్ ఆంధ్ర): జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్




డిప్యూటీ కమిషనర్ గా తిప్పర్తి యాదయ్యను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం ఆయన, అల్వాల్ డీసీగా నూతనంగా బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్వాల్ సర్కిల్ పపరిధిలో పారిశుధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలను సమన్వయం చేసుకుంటూ,పాలన మరింత సమర్థవంతంగా సాగేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# మౌలిక వసతులకు పెద్దపీట

## ఎమ్మెల్యే పిఎసి చైర్మెన్ ఆరెకపూడి గాంధీ







శేరిలింగంపల్లి. డిసెంబర్ 27: ( విజన్ ఆంధ్ర) : చందానగర్ డివిజన్ పరిధిలో రూ. 5 కోట్ల 50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ, కైలాష్ నగర్, భవాని శంకర్ నగర్,ఫ్రెండ్స్ కాలనీ,డిఫెన్స్ కాలనీ,వేముకుంట, జవహర్ నగర్,ఇక్రిశాట్, దీప్తి శ్రీ నగర్, సాయి నగర్, శాంతి నగర్,హుడా కాలనీ ఫేస్ 2, శివాజీ నగర్, ఇందిరా నగర్,తార నగర్ కాలనీలలో రూ.5 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మెన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రూ. 5 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్లు, బీటీ రోడ్లు,,పార్క్ ప్రహరి గోడ, వరద నీటి కాల్వ నిర్మాణము పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని తెలిపారు ముఖ్యమంత్రి సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ మరియు బీటి రోడ్లు,పార్క్ ప్రహరీ గోడ, వరద నీటి కాల్వ నిర్మాణము వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతినపనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగినది , శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, చందానగర్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పైన పేర్కొన్న సీసీరోడ్ల మరియు బీటీ రోడ్లు, నిర్మాణం,పార్క్ ప్రహరీ గోడ, వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అనితెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తమ్మినేనికి చెక్...



శ్రీకాకుళం, డిసెంబర్ 27 : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కట్టు దాటుతోంది. నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు విషయంలో నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రకంపనలు రేపుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో తాజాగా సీనియర్ నేత ధర్మాన కృష్ణ దాస్ చేసిన ప్రకటన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల్లో పెట్టినట్టు ఉంది. సీనియర్ నేతగా ఉన్న ధర్మాన కృష్ణ దాస్.. ఆ జిల్లా పార్టీ అధ్యక్షుడు కూడా. అయితే వచ్చే ఎన్నికల్లో తమ్మినేని పోటీ విషయంలో ఆయన చేసిన ప్రకటన మాత్రం పొలిటికల్ వర్గాల్లో హీట్ రేపుతోంది. వచ్చే ఎన్నికల్లో తమ్మినేని సీతారామును తప్పించి మరొకరిని పోటీ చేయిస్తామన్న ధర్మాన కృష్ణ దాస్ ప్రకటనపై దువ్వాడ శ్రీనివాస్ విభిన్న ప్రకటనలు చేస్తున్నారు. కాళింగ సామాజిక వర్గాన్ని తెరపైకి తెస్తున్నారు.కొద్దిరోజుల కిందట దువ్వాడ శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసింది హై కమాండ్. వ్యక్తిగత కుటుంబ వివాదాలతో ఆయనపై వేటు వేయాల్సి వచ్చింది. అయితే దీని వెనుక ధర్మాన బ్రదర్స్ కుట్ర ఉంది అన్నది దువ్వాడ చేస్తున్న ఆరోపణ. కింజరాపు కుటుంబంతో కలిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేస్తున్నారని ఆరోపణ చేస్తున్నారు. తన ఓటమి వెనుక ధర్మాన కుటుంబ హస్తం ఉందని కూడా సంచలన ఆరోపణలు చేశారు. ఈ పరిస్థితుల్లో ధర్మాన బ్రదర్స్ పై పెద్ద యుద్ధమే ప్రకటించారు దువ్వాడ. దానికి కాళింగ సామాజిక వర్గం ను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం మొదలుపెట్టారు. ఆ సామాజిక వర్గం ద్వారానే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రీఎంట్రీ ఇవ్వడానికి ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు.అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా ఉండేవారు. ఆయనను తప్పించి యువకుడైన చింతాడ రవికుమార్ కు ఆ బాధ్యతలు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి. అప్పటినుంచి తమ్మినేని సీతారాం కూడా మనస్థాపంతో ఉంటూ వస్తున్నారు. ఆయన సైతం కాళింగ సామాజిక వర్గానికి చెందిన నేత. ఇటువంటి పరిస్థితుల్లో టెక్కలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశానికి జిల్లా అధ్యక్షుడి హోదాలో హాజరయ్యారు కృష్ణదాస్. ఈ క్రమంలో వచ్చే పార్లమెంటరీ ఎన్నికల్లో రామ్మోహన్ నాయుడుకు ధీటుగా సరైన అభ్యర్థిని రంగంలోకి దించుతామని చెప్పుకొచ్చారు. అయితే వచ్చే ఎన్నికల్లో ఎంపీగా తమ్మినేని పోటీ చేస్తారని ప్రచారం నడిచింది. అయితే ఆయనకు పెద్దల సభకు కానీ ఎమ్మెల్సీ పదవి గానీ ఇస్తామని కృష్ణ దాస్ చెప్పడం దువ్వాడ శ్రీనివాస్ ఆయుధంగా మలుచుకున్నారు. కాళింగ సామాజిక వర్గాన్ని తరుపైకి తెస్తూ.. కింజరాపు, ధర్మాన బ్రదర్స్ ను కేడి బ్రదర్స్ తో పోల్చారు. వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నేరుగా హెచ్చరించలేదు. కానీ ధర్మాన బ్రదర్స్ కు హెచ్చరించడం ద్వారా హై కమాండ్ కు పరోక్ష సంకేతాలు పంపగలిగారు.

## మహిళల వస్త్రధారణపై మాట్లాడరాదు

- వారి స్వేచ్ఛను భంగం కలిగించరాదు
- శివాజీ వ్యాఖ్యలపై నటుడు నాగబాబు



హైదరాబాద్,డిసెంబర్27 : మహిళల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై మెగా బ్రదర్ నాగబాబు తీవ్రంగా స్పందించారు. ఈ అంశంపై నాగబాబు మాట్లాడుతూ సమాజంలో ఇంకా బలంగా కొనసాగుతున్న పురుషాధిక్య ఆలోచనలను తీవ్రంగా ఖండించారు. మహిళలు ఏ దుస్తులు ధరించాలనే విషయంపై ఎవరికీ సూచనలు చేసే హక్కు లేదని స్పష్టం చేస్తూ, ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాను రాజకీయ నాయకుడిగా గానీ, సినిమా ఇండస్ట్రీకి చెందిన నటుడిగా గానీ కాకుండా, ఒక సామాన్య పౌరుడిగా ఈ అంశంపై మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఇటీవల మహిళల దుస్తులపై కొందరు చేస్తున్న వ్యాఖ్యలు సమాజంలో ప్రమాదకరమైన ఆలోచనలకు దారి తీస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా శివాజీ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఇవి మోరల్ పోలీసింగ్‌కు దారితీసే మాటలని, ఇలాంటి ఆలోచనలు సమాజానికి హానికరమని అన్నారు. 'ఆడపిల్ల ఎలా ఉండాలి, ఏ దుస్తులు వేసుకోవాలి, ఎలా మాట్లాడాలి అన్నదానిపై ప్రతి ఒక్కరూ తీర్పులు చెప్పడం మానాలి. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. మహిళల స్వేచ్ఛను కట్టడి చేసే హక్కు ఎవరికీ లేదు' అని నాగబాబు వ్యాఖ్యానించారు. మహిళలు ఏ దుస్తులు ధరించాలో చెప్పే అధికారం పురుషులకు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిని సమర్థించే మహిళలను చూసి తనకు బాధ కలుగుతుందని కూడా చెప్పారు. సమాజం ఏమనుకుంటుందో, భర్త ఏమనుకుంటాడో అన్న భయంతో కొందరు మహిళలు కూడా ఈ మోరల్ పోలీసింగ్‌కు మద్దతు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాషన్ కాలానుగుణంగా మారుతుందన్న నాగబాబు.. మహిళల దుస్తులను బట్టి వారి క్యారెక్టర్‌ను అంచనా వేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఒకప్పుడు తానూ ఇలాంటి ఆలోచనలతోనే మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని, కానీ ప్రపంచాన్ని అర్థం చేసుకున్న తర్వాత తన ఆలోచనలను మార్చుకున్నానని చెప్పారు. 'నాకేం హక్కు ఉంది మహిళల గురించి తీర్పులు చెప్పడానికి ?' అని తాను తనను తానే ప్రశ్నించుకున్నానని తెలిపారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు వారి దుస్తుల వల్ల కాదని, అది పూర్తిగా పురుషుల క్రూరత్వం, పశుబుద్ధి వల్లేనని నాగబాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. కొంతమంది పురుషులు మహిళలను విలాస వస్తువుల్లా చూస్తున్నారని, అలాంటి ఆలోచనలు ఉన్నవారికి మహిళ ఏ దుస్తులు వేసుకున్నా తేడా ఉండదని అన్నారు. సమస్య మహిళల దుస్తుల్లో కాదని, మగవారి ఆలోచనల్లో ఉందని స్పష్టం చేశారు. ఇప్పటి సమాజం ఇంకా మహిళలను పూర్తిగా రక్షించే స్థాయికి చేరలేదని నాగబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మహిళలు తమ భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలని సూచించారు. అయితే దీన్ని మహిళలపై భారం వేయడంగా చూడకూడదని, ప్రభుత్వాలు సరైన రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నాయనే నిజాన్ని గుర్తించాలన్నారు.మనం ప్రస్తుతం ఏఐ జనరేషన్‌లో ఉన్నామని, అయినా మహిళలపై పాతకాలపు ఆలోచనలతో మాట్లాడే పురుషుల మనస్తత్వాన్ని ఇకనైనా ఖండించాలని నాగబాబు పిలుపునిచ్చారు. 'ఆడవారిని అవమానించిన ఏ మగవాడు చరిత్రలో బాగుపడిన దాఖలాలు లేవు. ద్రౌపదిని అవమానించిన కౌరవుల గతి మనందరికీ తెలుసు'అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వీడియోలో హైలైట్‌గా నిలిచాయి. ఈ విషయాలపై మాట్లాడితే విమర్శలు వస్తాయని తెలిసినా, మౌనంగా ఉండటం తప్పేనని నాగబాబు చెప్పారు. మహిళల స్వేచ్ఛను హరించే మాటలు మాట్లాడటం నేరమని, అలాంటి ఆలోచనలను సమర్థించడం కూడా అంతే ప్రమాదకరమని హెచ్చరించారు. మహిళలు ఇకనైనా ప్రశ్నించాలని, మోరల్ పోలీసింగ్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మొత్తానికి.. మహిళల వస్త్రధారణపై శివాజీ వ్యాఖ్యలకు ప్రతిగా నాగబాబు చేసిన ఈ ఘాటైన వ్యాఖ్యలు సమాజంలో జరుగుతున్న మోరల్ పోలీసింగ్, లింగ వివక్షపై మరోసారి పెద్ద చర్చను తెరపైకి తెచ్చాయి. మహిళల స్వేచ్ఛ, గౌరవం, భద్రతపై ఆలోచించాల్సిన సమయం వచ్చిందని ఆయన చేసిన పిలుపు ప్రస్తుతం సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వస్తోంది.

# తార్కిక జ్ఞానానికి గణితమే సోపానం

- టీఎల్ఎం ద్వారా సులభంగా అర్థం చేసుకోవచ్చు:
- కలెక్టర్ రాజర్షి షా
- హస్నాపూర్ జడ్పీ బడిలో గణిత మేళా..
- ఆకట్టుకున్న విద్యార్థుల ఇంగ్లీష్ ముచ్చట్లు






ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 27, (విజన్ ఆంధ్ర ) గణితం విద్యార్థుల్లో తార్కిక శక్తిని, ఆలోచనా ద ృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లోని హస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత బోధనాభ్యసన సామగ్రి మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం గణిత ఉపాధ్యాయుడు అజయ్, విద్యార్థులు సంయుక్తంగా తయారు చేసిన గణిత నమూనాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులు చెప్పిన సమాధానాలతో కలెక్టర్ సంత ృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి, ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బోధనాభ్యసన సామగ్రి వినియోగం వల్ల క్లిష్టమైన గణిత సూత్రాలు కూడా సులభంగా, ఆసక్తికరంగా అర్థమవుతాయన్నారు. విద్యార్థులు గణితాన్ని భయం లేకుండా ఆచరణాత్మకంగా నేర్చుకోవాలని సూచించారు. స్వఛ్ ఏవం హరిత విద్యాలయ రేటింగ్‌లో ఈ పాఠశాల రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని, ఉపాధ్యాయ బ ృందాన్ని, విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు అవసరమైన తాగునీరు, గ్రంథాలయం, క్రీడా సామాగ్రి, గణిత ల్యాబ్, బెంచీలు వంటి మౌలిక వసతులను త్వరలోనే కల్పిస్తామని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కలెక్టర్‌తో ఆంగ్లంలో సంభాషించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మీ బాల్యం ఎలా గడిచింది? కలెక్టర్ కావాలనే లక్ష్యం ఎందుకు ఎంచుకున్నారు? విద్యా విధానంలో ఎలాంటి మార్పులు అవసరం? అంటూ విద్యార్థులు అడిగిన ఆసక్తికరమైన ప్రశ్నలకు కలెక్టర్ చిరునవ్వుతో సమాధానాలిచ్చారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని ఆయన మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ విమల బాయి, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, గణిత ఉపాధ్యాయులు అజయ్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసులు చదువుపై దృష్టి సారించాలి

- మంత్రి జూపల్లి కృషా?రావు.
- పోలీసు మీకోసం లో భాగంగా 1000 దుప్పట్లను ఆదివాసీలకు అందజేత.
- యువత క్రీడారంగంలో అభివృద్ధి చెందాలని 50 వాలీబాల్ కిట్స్ అందజేత.
- అన్ని రకాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ.
- టూరిజం శాఖ తరపున 30 బస్సులలో హైదరాబాద్ కు ఆదివాసీలకు విహారయాత్ర హామీ.
- అగర్వాల్ సేవా ట్రస్ట్ ద్వారా సమకూరిన 1000 దుప్పట్లు.
- గంజాయి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచన.
- చలికాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ఆదివాసి ప్రజలకు దుప్పట్లను అందజేసిన ప్రముఖులు.





ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27, (విజన్ ఆంధ్ర) ఆదివాసీల అభివ ృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తారని ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి క ృషా?రావు తెలియజేశారు. శనివారం స్థానిక ఉట్నూరు మండలం కుమ్మరి కుంట గ్రామంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి పాల్గొన్నారు. మొదటగా గ్రామ ప్రజలు ఆదివాసి సాంస్క ృతి, సంప్రదాయాల తో డప్పు వాయిద్యాల నడుమ ఇన్చార్జి మంత్రి జూపల్లి క ృషా?రావు, స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ... చదువుపై ద ృష్టి సారించాలని, వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ అక్షర జ్ఞానాన్ని సంపాదించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుపై ద ృష్టి సారించి రాయడం నేర్చుకోవాలని, సంవత్సరంలోపు సంతకాన్ని నేర్చుకోవాలని తనకి తగ్గ పుస్తకాలు పెన్నులు సామాగ్రిని ఉచితంగా అందజేస్తానని తెలిపారు. అదేవిధంగా టూరిజం శాఖ తరపున ఆదివాసీలు ప్రతి ఒక్కరికి 30 బస్సులలో హైదరాబాద్ విహారయాత్రకు తీసుకువెళ్తానని, ఆధునిక సమాజం అభివ ృద్ధి చెందిన వారి సూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఎదగాలని ఆకాంక్షించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు హైదరాబాదులోని ప్రముఖ స్థలాలను, విమానాశ్రయాన్ని ఆదివాసీలను విహారయాత్రకు తీసుకువెళ్తానని అన్నారు. అదేవిధంగా 50 లక్షలతో ఆదివాసి అభివ ృద్ధికి దుప్పట్లకు, స్పోర్ట్స్ కిట్స్, ఆదివాసి సంస్క ృతి సంప్రదాయాలకు సంబంధించిన దుస్తులను కొనుగోలు చేయడానికి అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆదివాసి గిరిజనుల ఇల్లు లేని గ్రామాల ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం, పూర్తిస్థాయిలో కరెంటు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారూ. స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ.... అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తానని, భూ సమస్యలను ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని, రోడ్డు సౌకర్యం ప్రతి గ్రామానికి అందజేసేలా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ..... సంస్క ృతికి సంప్రదాయాలను కొనసాగిస్తూ అభివ ృద్ధిని సాధించాలని, మూఢనమ్మకాలను విశ్వసించవద్దని, ఎలాంటి వైద్య సహాయానికైనా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని, గంజాయి లాంటి వాటిని పండించడం, వ్యాపారం చేయడం, సేవించడం, అమ్మకం లాంటివి చట్ట వ్యతిరేక పనులని వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుప్పట్లను గత ఏడు సంవత్సరాలుగా అందజేస్తున్న అగ్రవాల్ ట్రస్ట్ సభ్యులు రాజేష్ అగర్వాల్,మహావీర్, దినేష్ గుప్తా,గోపాల్ అగర్వాల్, ఉదయ్ రాజ్, గౌరవ్ అగర్వాల్, నాయకులు తదితరులు, సభ్యులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో రెచ్చిపోయిన దోపిడీ దొంగలు

- ఎటిఎంలను కట్ చేసి భారీగా నగదు దోపిడీ..
- రంగంలోకి దిగిన పోలీసులు..దర్యాప్తు ముమ్మరం

నిజామాబాద్,డిసెంబర్27 :నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు ధరించి, చేతులకు గ్లౌజులు పెట్టుకొని ఏటీఎంలు లూటీ చేశారు.శనివారం తెల్లవారు జామున కారులో వచ్చిన దుండగులు.. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎంలను కట్ చేసి అందులోని నగదు దోచుకుపోయారు. నగరంలోని ఆర్యనగర్, సాయినగర్ ఏటీఎంలలో భారీ చోరీ జరిగింది . ఏటీఎంలను గ్యాస్ కట్టర్‌తో తెరిచి దుండగులు నగదు లూటీ చేశారు. సాయినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో సుమారు రూ.9 లక్షలు చోరీ చేశారు. ఆర్యనగర్‌లోని డీసీబీ ఏటీఎంలో దాదాపు రూ.30 లక్షలు ఎత్తుకెళ్లారు. గ్యాస్ కట్టర్ వాడినప్పుడు మరికొంత నగదు మంటల్లో కాలిపోయింది. ఐదుగురు సభ్యుల ముఠా దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీల ఆధారంగా కేసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర పరిశీలించారు. నిజామాబాద్ టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు సంబంధించిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు గ్యాస్ కట్టర్ సహాయంతో మెషిన్ ను కట్ చేసి సుమారు రూ. 25 లక్షలు దోచుకున్నారు. అలాగే నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్‌బీఐ ఏటీఎంలోనూ చోరీకి పాల్పడ్డారు. ముందుగా ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేసి రికార్డు కాకుండా జాగ్రత్త పడ్డ దుండగులు.. దాదాపు 10 లక్షల వరకు దోచుకుపోయినట్లు తెలిసింది. ఈ రెండు ఘటనా స్థలాలను




కామారెడ్డి ఎస్పీ, ఇంచార్జి సీపీ ఎం.రాజేశ్ చంద్ర పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన అనంతరం.. రెండు బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీ జరిగిన ఏటీఎం లోపలి, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని సేకరించి, విశ్లేషించాలని ఇంచార్జి సీపీ ఆదేశించారు. అలాగే క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. ఏటీఎంల దోపిడీతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం నిఘా కట్టుదిట్టం చేశారు. జిల్లాలోకి వచ్చే, పోయే పాయింట్లలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

# బెజవాడలో 51 పంచాయితీల విలీనం



విజయవాడ, డిసెంబర్ 27: అమరావతి రాజధాని నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. మరోవైపు విజయవాడ, గుంటూరు నగరాలతో అమరావతిని కలుపుతూ అభివృద్ధి చేస్తారని అంతా భావించారు. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వేరే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. అమరావతికి ఇంకా నగర రూపురేఖలు ఏర్పడకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఆలోచిస్తోంది. పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు ఐటీ కంపెనీలను తీసుకురావాలన్న ఆలోచనతో ఉంది. అందుకే ఇప్పుడు విజయవాడ ను గుర్తించి గ్రేటర్ గా మార్చాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు 75 గ్రామపంచాయతీలను విజయవాడ నగరపాలక సంస్థలో విలీన ప్రతిపాదన త్వరలో అమలు చేయనున్నట్లు సమాచారం. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ను గ్రేటర్ సివిక్ బాడీగా అప్గ్రేడ్ చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసి మహా విజయవాడ ప్రతిపాదనలను అందించారు. దీంతో విజయవాడ మహానగరం ఆవిర్భావానికి అడుగులు పడినట్లు అయింది. 2017లో నగరపాలక మండలి 51 పంచాయితీల విలీనం ప్రతిపాదన చేయగా.. ఇప్పుడు ఆ జాబితాలో మరో 24 పంచాయితీలను చేర్చారు. దీంతో విజయవాడ ప్రస్తుత జనాభా 23.5 లక్షల నుంచి రెట్టింపు కానుంది. నగర పరిమాణం ఐదు రెట్లు పెరగనుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదిస్తే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రస్తుతం ఉన్న 61.8 చదరపు కిలోమీటర్ల నుంచి.. 500 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది.ఈ విలీన ప్రతిపాదనను ఏపీ ప్రభుత్వం ఆమోదిస్తే.. విశాఖపట్నందాటి రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ గా విజయవాడ అవతరించనుంది. అయితే ఈ విలీన ప్రతిపాదనను చాలామంది వ్యతిరేకిస్తున్నారు. విలీనం కాకుండా వికేంద్రీకరణ కావాలని కోరుతున్నారు. ఈ ప్రతిపాదనపై పౌర సంఘాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం విజయవాడ ఆంధ్రప్రదేశ్ లో రెండో అతిపెద్ద నగరంగా ఉంది. గ్రేటర్ ప్రస్తావన వచ్చినప్పుడల్లా కొన్ని వర్గాలు వ్యతిరేకించడం జరుగుతోంది. గతంలో హైదరాబాద్ విషయంలో కూడా ఇలానే జరిగింది. ప్రభుత్వం మాత్రం స్ట్రాంగ్ గా నిర్ణయించుకుంటే మాత్రం విజయవాడ గ్రేటర్ గా మారడం ఖాయం.తాజాగా విజయవాడను గ్రేటర్ సిటీగామార్చాలన్న ప్రతిపాదన వచ్చిన నేపథ్యంలో.. అమరావతిలో కలపాలన్న డిమాండ్ తెరమరుగు అయినట్టే. అయితే ఇప్పుడు రాష్ట్రానికి రాజధానికి దగ్గరగా ఒక నగరం అవసరం. ఐటీ పరిశ్రమలన్నీ విశాఖకు వెళ్ళిపోతున్నాయి. రాయలసీమలో తయారీ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. ఈ క్రమంలో అమరావతి రాజధాని లో ఎటువంటి పెట్టుబడులు లేవన్న విమర్శలు వస్తున్నాయి. అందుకే గ్రేటర్ విజయవాడ ప్రతిపాదనను ఆమోదించి.. మహానగరంలో పెట్టుబడులు ఆకర్షించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## హత్య ముందు నన్ను కలిశాడు



న్యూఢిల్లీ, డిసెంబర్ 27 : కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ.. తరచూ సంచలన వ్యాఖ్యలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంటారు. ఇటీవలే టోల్‌గేట్స్ విషయంలో 2026 నుంచి కొత్త విధానం అందుబాటులోకి రాబోతోందని వెల్లడించారు. తాజాగా హమాస్ చీఫ్‌కు సంబంధించి బాంబు పేల్చారు. ఏడాదిన్నర క్రితం తాను హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియాను కలిశానని ప్రకటించారు. హనియా హత్యకు కొన్ని గంటల ముందే ఇద్దరం భేటీ అయినట్లు వెల్లడించాడు. ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణస్వీకారానికి భారత ప్రతినిధిగా వెళ్లానని, ప్రధాని మోదీ సూచనల మేరకు 2024లో జరిగిన ఈ కార్యక్రమంలో పలు దేశాల నాయకులతో అనధికారిక చర్చలు జరిగాయి. ఈ సమావేశాల్లో హమాస్ నాయకుడు ఇస్మాయిల్ హనియా కూడా పాల్గొన్నట్లు వెల్లడించారు. ప్రమాణస్వీకారం తర్వాత అధ్యక్షుడు, చీఫ్ జస్టిస్‌తో కలిసి హనియాను చూశారని తెలిపారు.కార్యక్రమం ముగిసిన తర్వాత గడ్కరీ ఓహోటల్‌లో విశ్రాంతి తీసుకున్నారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఇరాన్ రాయబారి త్వరగా వెళ్లాలని సూచించారు. హమాస్ చీఫ్ హత్యకు గురయ్యారని తెలిపినప్పుడు ఆశ్చర్యపోయినట్లు వెల్లడించారు. ఈ సంఘటన కొన్ని గంటల ముందే జరిగిన కలయికను గుర్తుచేస్తూ, ప్రపంచ రాజకీయాల్లో భారత్ పాత్రను ప్రస్తావించారు.2024 జూలై 31న టెహ్రాన్‌లోని గెస్ట్ హౌస్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడి జరిగింది. ఈ దాడిలో హనియా, ఆయన రక్షణాధికారి మరణించారు. ఇజ్రాయెల్?హమాస్ సంఘర్షణ సమయంలో ఈ ఘటన జరగడం ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసింది. ఇరాన్ భూభాగంలో జరిగిన ఈ ఆపరేషన్ అంతర్జాతీయ చట్టాలను సవాలు చేసినట్టు విమర్శలు వచ్చాయి. అయితే గడ్కరీ అనుభవం భారత్ మధ్యప్రాంతీయ దేశాల మధ్య సమతుల్య సంబంధాలను సూచిస్తుంది. ఇరాన్‌తో దౌత్య సంబంధాలు, ఇజ్రాయెల్‌తో రక్షణ సహకారం ఉన్న భారత్‌కు ఇలాంటి సందర్భాల్లో కీలక పాత్ర ఇది. ఈ ఘటన ప్రపంచవ్యాప్త ఉద్రిక్తతలను పెంచినప్పటికీ, భారత్ శాంతి చర్చలకు మద్దతు ఇచ్చే స్థానంలో ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.హత్య హమాస్?ఇజ్రాయెల్ ఘర్షణకు కొత్త దశను తీసుకొచ్చింది. ఇరాన్ ప్రతీకార చర్యలు, ప్రాంతీయ మిత్రదేశాల స్పందనలు భవిష్యత్ ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉంది. గడ్కరీ వెల్లడి దౌత్య వ్యూహాల గురించి కొత్త చర్చలకు దారితీసింది.

# హైదరాబాద్ చేరుకున్న బజాజ్ పూణే గ్రాండ్ టూర్-2026 ట్రోఫీ



హైదరాబాద్, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ సైక్లింగ్ ఉత్సాహాన్ని మరింత చేరువ చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం మద్దతుతో పూణే జిల్లా పరిపాలనచే నిర్వహించబడుతున్న బజాజ్ పూణే గ్రాండ్ టూర్-2026 ట్రోఫీ నగరానికి చేరుకుందని బజాజ్ పూణే గ్రాండ్ టూర్ రేస్ టెక్నికల్ డైరెక్టర్ పినాకి బైసాక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్త ట్రోఫీ పర్యటనలో హైదరాబాద్ ఐదవ గమ్యస్థానంగా నిలిచిందన్నారు. ఈ ట్రోఫీ ఆవిష్కరణ, భారత దేశపు మొట్ట మొదటి యూసీఐ 2.2 వర్గీకృత అంతర్జాతీయ రోడ్ సైక్లింగ్ రేస్ కు సన్నాహాలకు కొత్త ఊపునిచ్చిందని చెప్పారు. పారంపర్యం స్ఫూర్తితో రూపొందించిన ఈ ట్రోఫీని ప్రభుత్వం, క్రీడా రంగంలోని సీనియర్ నాయకుల సమక్షంలో ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు(క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కె.శివ సేన రెడ్డి, వైస్ చైర్మన్, ఎండీ ఎ.సోనిబాల దేవి(ఐఎఫ్ఎస్), స్పోర్ట్స్ ఐజిపి ఎం.రమేష్(ఐపీఎస్), రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.మల్లా రెడ్డి హాజరైనట్లు చెప్పారు.

## బోడుప్పల్ సర్కిల్ డీసీ శైలజకు పీర్జాదిగూడ కాంగ్రెస్ శుభాకాంక్షలు



బోడుప్పల్,డిసెంబర్27(విజన్ ఆంధ్ర): జిహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఏ. శైలజ ను సర్కిల్ కార్యాలయంలో పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమర్థవంతమైన పరిపాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మనిరాం నాయక్, మహ్మద్ మజర్, బర్రె నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి

### జీఓ 252ను సవరించాలని కలెక్టర్‌కు టీఎస్‌జేయూ ( టీఎస్ జేయు ) వినతి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర):రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎం.ఎస్. నెం.252లోని లోపాలను వెంటనే సవరించి, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జేయు ) నాయకులు డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకగా కలిసి, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతమున్న జీఓ 252 నిబంధనల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మరియు చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిబంధనలను సరళీకృతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జీఓ 252లోని లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ అందేలా చూడటంతో పాటు, చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమం లో టీఎస్‌జేయూ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ముతోజు రాము, ప్రధాన కార్యదర్శి దొరి హరికృష్ణ, నాయకులు ఆరూరి శ్రీనివాస్, సదానందం మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు వెలగాలి

ఖమ్మం ఆర్ సిడిసెంబర్ 27( విజన్ ఆంధ్ర)జనవరి 3,4,5 తేదీలలో గుంటూరు ఆంధ్ర సారస్వత పరిషత్ గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు ను వెలిగించడం కోసం భవిష్యత్ తరాలు ఆధరింబడేలా చేసే కృషి అభినందనీయమని ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరిండెంట్ వి. వీరభద్ర స్వామి అన్నారు ఈరోజు ఖమ్మం గాందీ చౌక్ నందు గల కార్యాలయం లో ప్రపంచ తెలుగు మహాసభ ల ప్రచార పత్రిక ను ఆవిష్కరిస్తూ మాట్లాడినారు. మన మాతృభాష గోప్ప ఓన్నత్యం గలదని పరభాష వారు కూడా తెలుగును కొనియాడినారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాష అనేక సాహిత్య ప్రక్రియలకు అలవాలం గా మృదు మధురంగా ఉంటుందని భాషను కాపాడుకోవాలని కోరారు.సంస్థ గౌరవాధ్యక్షులు బుక్కా సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శి గాజుల భారతి, తిరునగరి శ్రీనివాస్, యువత విభాగం కార్యదర్శి వి లక్ష్మి నరసింహ చారి, ఆంగోతు జయవాసు, కొంపల్లి రామయ్య, గుమ్మడి పుల్లయ్య లు పాలుగోన్నారు.

# కోటపల్లి ఆయకట్టు రైతులకు పంట సెలవు దినం

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (విజయన్ ఆంధ్ర) : కోట్ పల్లి ఆయకట్టు రైతులకు ప్రభుత్వం పంట సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1967లో స్థాపించబడిన కోట్ పల్లి ప్రాజెక్టు సంవత్సరాలుగా చిన్న చిన్న మరమ్మత్తులు, నిర్మాణ పనులు గురైంది కానీ అప్పటినుండి ఆధునికరించబడలేదన్నారు. ఆధునీకరణ పనులకు కాంక్రీట్ సిమెంట్ లైనింగ్, గైడ్ వాల్స్ నిర్మాణం, నిర్మాణాల బలోపేతం అవసరం ఉందని ఆయన తెలిపారు. 2025-26 రబీ సీజన్ లో కుడి కాలువతో ప్రారంభించి, ప్రాజెక్టుకు ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. కుడి కాలువలో 24 కిలో మీటర్ల పొడుగు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఆధునికరణ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసి కాలువ యొక్క నీటిపారుదల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి అదేవిధంగా రైతు సమాజానికి దీర్ఘకాల ప్రయోజనం చేకూర్చేందుకు పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. పనులు సులభతరంగా చేయడానికి కాలువలోకి నీటిని విడుదల చేయడం నిలిపివేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరి సాగు కోసం ప్రధానంగా కాలువ నీటిపై ఆధారపడిన కుడి కాల్వ కింద ఉన్న ఆయకట్టు రైతులకు ప్రభుత్వం పంట సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, 2025-26 యాసంగి సీజన్ కోసం వరి పంట సాగును నిలిపివేలని రైతులను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభ్యర్థించారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఫైర్

**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కోసం ఉద్యమిస్తామని వెల్లడి**
**సీఎం బూతు పురాణం మానుకోవాలి**
**బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) : జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని ఎండగడుతూ, జిల్లా అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆమె మండిపడ్డారు. ఉమ్మడి రంగారెడ్డి , మహబూబ్ నగర్, నల్గొండ ముఖ్య నేతలతో కలిసి సబితా ఇంద్రారెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. ప్రాజెక్టు పూర్తి చేసేదాకా పోరాటం చేస్తామన్నారు. గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేశామని ఆమె తెలిపారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులను, మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆమె ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున గ్రామ గ్రామానప్రజలను చైతన్యం చేస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆమె హెచ్చరించారు. ఈ ప్రాంత రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాల నేతల పట్ల వాడుతున్న భాష అభ్యంతరకరంగా ఉందని ఆమె మండిపడ్డారు. సీఎం తన స్థాయికి తగినట్లుగా మాట్లాడాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డి తన మాట తీరుపై "ఆత్మ విమర్శ" చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మచ్చిరెడ్డి కిషన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీ శాసనసభ్యులు మహేష్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత క్యామా మల్లేష్ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు కుమ్మర్పల్లి గోపాల్ ముదిరాజ్ , పార్టీ ముఖ్య నేతలు శుభప్రద్ పటేల్, విజయ్ కుమార్, నాగేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య దంత క్లినిక్ లో నాణ్యమైన చికిత్స

**100 స్టెరిలైజ్డ్ పరికరాలతో చికిత్స**
**దంతాల సున్నితత్వం నివారణ**
**దంత క్షయం నివారణ చికిత్స**
**అనుభవజ్ఞులచే దంత వైద్యులచే చికిత్స**
**బిడిఎస్, ఎండిఎస్ డాక్టర్ బచ్చంగారి నరేందర్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) : దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే రోజుకు కనీసం రెండు సార్లు పళ్ళు తోముకోవడం చాలా అవసరమని చైతన్య డెంటల్ ఆసుపత్రి వ్యవస్థాపకులు బిడిఎస్, ఎండిఎస్ డాక్టర్ బచ్చంగారి నరేందర్ రెడ్డి అన్నారు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఒకసారి, రాత్రి పడుకునే ముందు మరోసారి పళ్ళు తోముకోవాలని సూచించారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టిఆర్ చౌరస్తాలో గల చైతన్య డెంటల్ క్లినిక్ ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ బచ్చంగారి నరేందర్ రెడ్డి విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. ప్రతి సారి పళ్ళు తోమేటప్పుడు కనీసం రెండు నిమిషాల పాటు మృదువుగా, అన్ని పళ్లూ శుభ్రంగా అయ్యేలా బ్రష్ చేయాలి. ఇలా చేయడం వల్ల పళ్ల మధ్య ఇరుక్కున్న ఆహార అవశేషాలు, బ్యాక్టీరియా పూర్తిగా తొలగిపోతాయని ఆయన స్పష్టం చేశారు.పళ్ళు తోముకోవడంతో పళ్ల కుళ్లు, దంత నొప్పి, నోటి దుర్వాసన వంటి సమస్యలు దూరం అవుతాయి. బ్రష్ చేయకపోతే దంతాలపై ప్లేక్ పేరుకుపోతుంది. ఈ ప్లేక్ దంతాల ఎనామిల్‌పై దాడి చేసి, కాలక్రమేణా ఎనామిల్ దెబ్బతిని కావిటీస్ ఏర్పడే ప్రమాదం ఉంటుందని ఆయన హెచ్చరించారు. అందుకే క్రమం తప్పకుండా సరైన పద్ధతిలో పళ్ళు తోముకోవడం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. పళ్ళు తోముకునేటప్పుడు మృదువైన బ్రష్‌ను ఉపయోగించాలని ఆయన గుర్తు చేశారు. బ్రష్‌ను ముందుగా నీటితో తడిపి, ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్ట్‌ను తీసుకొని, దంతాలను 45 డిగ్రీల కోణంలో రెండు నిమిషాల పాటు బ్రష్ చేయాలి. దంతాల ముందు భాగం, వెనుక భాగం, పైభాగం అన్నింటినీ శుభ్రం చేయాలి. అలాగే నాలుకను కూడా శుభ్రం చేసుకోవాలి. టూత్‌పేస్ట్‌ను ఉమ్మివేయాలి కానీ వెంటనే ఎక్కువగా నీటితో కడగకపోవడం మంచిది. రోజుకు రెండు సార్లకంటే ఎక్కువగా పళ్లు తోముకోవద్దని ఆయన హితవు పలికారు. ఆరోగ్యకరమైన దంతాలు, అందమైన చిరునవ్వు కోసం పళ్లు తోముకోవడం మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన అలవాటుగా మార్చుకోవాలన్నారు. దంత సమస్యలు వచ్చినప్పుడు వెంటనే దంత వైద్యుని సంప్రదించాలని ఆయన సూచించారు. దంతాల రక్షణ ఆరోగ్యానికి రక్షణ కవచంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల హక్కుల పోరాటాలకు సంపూర్ణ మద్దతు

**ధర్నా నిర్వహించిన జర్నలిస్టు సంఘాలకు కృతజ్ఞతలు**
**టి. సంతోష్ చక్రవర్తి**




ఖమ్మం బ్యూరో డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర)తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్%-%252 ద్వారా అర్హులైన వేలాది జర్నలిస్టులకు అన్యాయం జరిగే పరిస్థితి నెలకొందని, ఆ జీవోను తక్షణమే సవరించి ప్రతి అర్హుడైన జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టు సంఘాలు నిర్వహించిన ధర్నా కార్యక్రమం అభినందనీయమని టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ధర్నా అనంతరం జిల్లా పాలనాధికారికి వినతి పత్రం సమర్పించి జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు సంబంధిత జర్నలిస్టు సంఘాల నాయకులు, సభ్యులకు టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అక్రిడిటేషన్ అంశం జర్నలిస్టుల వృత్తి గౌరవం, జీవన భద్రతకు సంబంధించిన కీలక అంశమని, అందుకే ఈ పోరాటం సమిష్టిగా సాగాల్సిన అవసరం ఉందని అన్నారు.
యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులందరినీ ఏకం చేయాల్సిన ఈ కీలక పోరాటంలో, తమ సంఘాన్ని ముందుగా ఆహ్వానించక పోయినప్పటికీ, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సాగుతున్న ఈ ఉద్యమానికి సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తున్నామని టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు ఇలాంటి ఉద్యమాలకు టిడబ్ల్యూజెఎఫ్ నైతికంగా, సంఘటితంగా మద్దతు కొనసాగిస్తుందని తెలిపారు.జర్నలిస్టుల సమస్యలు వ్యక్తిగత అంశాలుగా కాక సమిష్టి అంశాలుగా భావించి, భవిష్యత్తులో జర్నలిస్టు సంఘాలన్నీ కలిసి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, అప్పుడే ప్రభుత్వం మీద ఒత్తిడి పెరిగి న్యాయం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# అల్వాల్ లో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆకస్మిక పర్యటన



అల్వాల్, డిసెంబర్ 27,(విజన్ ఆంధ్ర): అల్వాల్ సర్కిల్ లో శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పారిశుధ్య నిర్వహణ, సర్కిల్ అధికారులు, సిబ్బంది విధుల నిర్వహణపై సమీక్షించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఏ ఎం హెచ్ ఓం మంజుల, ఎస్ ఎస్ ప్రభాకర్, ఎస్ ఎఫ్ ఎ లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించడంలోనే సంతృప్తి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ( విజన్ ఆంధ్ర ) : ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపి పనిచేయడం వల్ల ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రాష్ట్ర ఎన్నికల కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా రెవెన్యూ, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ఉద్యోగ బాధ్యతలలో భాగంగా ప్రజలకు అంకితభావంతో సేవలందించాలన్నారు. బదిలీపై వెళ్తున్న లింగ్యా నాయక్ రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపారని కలెక్టర్ తెలిపారు. అధికారుల దృష్టిలో మానవత్వం ఉన్న వ్యక్తిగా, మృదు స్వభావిగా, సౌమ్యులుగా గుర్తింపు తెచ్చుకోవడం అంటే లింగ్యా నాయక్ కలుపుగోరుతనానికి నిదర్శనమని కలెక్టర్ కొనియాడారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కరించడంలో తన కృషి ఎంతో ఉందని కలెక్టర్ అన్నారు. బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలో పనిచేయడం వల్ల మంచి అనుభూతిని పొందానన్నారు. ఈ ప్రాంత వాతావరణం అనారోగ్యానికి గురికాకుండా సహకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని నాయకులు, ప్రజలు తమ సహాయ సహకారాలు అందించడం వల్ల ఉద్యోగ ధర్మాన్ని కూడా ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించగలిగానని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా అందరిని భాగస్వాములు చేస్తూ ముందుకు వెళితే సమస్యల పరిష్కారం సులువుగా అవుతుందని ఆయన అన్నారు.వీడ్కోలు సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, డిఆర్ఓ మంగీలాల్, జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్, డిబిసిడిఓ కమలాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బోడుప్పల్ సర్కిల్ డిసీగా ఏ శైలజ భాధ్యతలు స్వీకరణ



బోడుప్పల్, డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర ) : గ్రేటర్ హైదరాబాద్ ఉన్సిపల్ కార్పోరేషన్ ఉప్పల్ జోన్ బోడుప్పల్ సర్కిల్-10 డిప్యూటి కమిషనర్ గా ఏ శైలజ భాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ ప్రజల సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి పథంలో తీసుక వెళ్లేందుకు కృషి చేస్తొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్యాంసుందర్ రావు,మేనేజర్ ప్రవీణ్ కుమార్,ఏఈ రాకేష్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

## మారుమూల కొండరెడ్ల గ్రామంలో మంత్రి తుమ్మల పర్యటన



దమ్మపేట, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర)దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో పలు అబివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొని పామాయిల్ మొక్కలు నాటారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు శంకుస్థాపన చేశారు.ఆదివాసీ గిరిజన రైతులకు పవర్ స్ప్రేయర్స్ పవర్ మిల్స్ సోలార్ లైట్లు మంత్రి తుమ్మల చేతుల మీదుగా పంపిణీ జరిగిం ఆదివాసీ గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఐ.టీ.డీ. ఏ ప్రణాళికలు సిద్ధం చేయాలని,విద్యా వైద్యం మౌలిక వసతులు కల్పన ప్రభుత్వం బాధ్యత అని,ఆదివాసీ ప్రాంతాల్లో వ్యవసాయం చేసే వారికి విద్యుత్ కనెక్షన్లు సోలార్ పంపు సెట్లు అందించాలని,చేతి వృత్తులు అంతరించకుండా ఐ.టీ.డీ. ఏ ఆధ్వర్యంలో చేయూత ఇవ్వాలనిఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తాం అని అన్నారు.ఆదివాసీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఐ టీ డీ ఏ నివేదికలు సిద్ధం చేయాలని,నాగరిక సమాజంలో ఎలాంటి సౌకర్యాలు ఉంటాయో అదే రీతిలో ఉండేలా ఆదివాసులు కోసం సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రాధాన్యం ఉంటుందని మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు.

## పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిసిపి రామ్ రెడ్డి

పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా పోలీస్ స్టేషన్ ను డిసిపి రామ్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలించి పోలీసు లకు పలు సూచనలు. న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంత వాతావర ణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డీజే సౌండ్ పెట్టి ఇతరులను ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదని, రోడ్ల మీదకు వచ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 విజన్ ఆంధ్ర)బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన 84 మంది లబ్ధిదారులకు రూ. 84,09,744 విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పాలన దిశ పూర్తిగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలవుతున్నాయని స్పష్టం చేశారు. గత పాలనలో పరిమితులకే పరిమితమైన పథకాలు, నేడు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజకవర్గంలో ఎలాంటి పైరవీలు, సిఫారసులు, దళారుల వ్యవస్థకు తావు లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్నాయని స్పష్టంగా చెప్పారు. ప్రజలకు న్యాయం జరగాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నేరుగా ప్రయోజనం అందేలా వ్యవస్థను శుద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. పేదలు, మహిళలు, మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ రాజకీయ అజెండా అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పట్టణాలు, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**పట్టణాలు, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం మంత్రి పొంగులేటి**

**రూ.17 కోట్లతో జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**నూకల రామచంద్రా రెడ్డి స్మారక విగ్రహావిష్కరణ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర)పట్టణాలు, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో భారత స్వాతంత్ర్య నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి నూకల రామచంద్రా రెడ్డి స్మారక కాంస్య విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోత్ రామచంద్రు నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మరిపెడ మండలంలో సుమారు రూ. 6.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ, బీటీ రోడ్లు, వర్షపు నీటి కాలువలు తదితర అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద రూ. 42.28 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూకల రామచంద్రా రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నూకల రామచంద్రా రెడ్డి ప్రజల పట్ల చూపిన నిబద్ధత, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. లంబాడీ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రాత్మకమని పేర్కొన్నారు. తదుపరి డోర్నకల్ మండల కేంద్రంలో రూ. 2 కోట్లతో ట్యాంక్ బండ్, రూ. 8 కోట్లతో బీటీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 50 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించి, మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆటోలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



హన్మకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ( విజన్ ఆంధ్ర ) : ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తోపాటు కార్పొరేటర్లు ఆడెపు స్వప్న బసవరాజు కుమారస్వామి, ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు

**వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుంచి ఉనికిచెర్ల వరకు ఉన్న రహదారిలో తరచూ జరుగుతున్న ప్రమాదాలపై నివారణ చర్యలు..**

**మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్ స్టడ్స్ ఏర్పాటు చేయాలి**

**రహదారి పక్కన స్ట్రీట్ లైటింగ్ మెరుగుదల, అవసరమైన చోట రహదారి విస్తరణ..**

**వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వేగ నియంత్రణతో ప్రయాణించాలి..**

**నగర మేయర్ సుధారాణి, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు**



హన్మకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర)వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. హన్మకొండ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుంచి ఉనికిచెర్ల వరకు ఉన్న రహదారిలో వరుసగా జరుగుతున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, నేడు నగర మేయర్ గుండు సుధారాణి , జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ , సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూరోడ్డు ఇంజనీరింగ్ లోపాల వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. పోలీసు అధికారిగా తన అనుభవాన్ని ఉపయోగించి మున్సిపల్, ఆర్ అండ్ బి, పోలీసు శాఖల అధికారులతో కలిసి సమస్యలను సమీక్షించి అవసరమైన సూచనలు చేశామని పేర్కొన్నారు..రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటామని, వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో సమయం దొరికినప్పుడు ఖచ్చితంగా రోడ్డు ప్రమాదాల గురించి సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు శాశ్వతంగా పరిష్కార దిశగా కృషి చేస్తాను అన్నారుఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఆర్ అండ్ శాఖ అధికారులు, అధికారులు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన మగ్గిడి ప్రణవ్ కుమార్



జన్నారం, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) : జన్నారం కామన్ పల్లి గ్రామపంచాయతీ నూతన పాలకవర్గా న్ని శనివారం రోజున షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటె క్షన్ సొసైటీ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆధ్వర్యంలో మగ్గిడి ప్రణవ్ కుమార్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సేవ కు పాటుపడేవారినే ప్రజలు ఆశీర్వదించి ఎన్నుకుం టారని దానికి నిదర్శనమీ వరుసగా 3 సార్లు సర్పం చ్ గా ఎన్నికైన పేరం శ్రీనివాస్ ఒక ఉదాహరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ సర్పం చ్ ఆత్రం గోదావరి మారుతీ, కామానపల్లి గ్రామ ఉ పసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్, వార్డు సభ్యు లు చాట్ల తిరుమల-తిరుపతి,కత్తెరపాక కావ్యప్రేమ్ కుమార్, పేరం రమమహేందర్,జునుగురు గంగజ లగణేష్, తోకల భీమయ్య, వంగల శేఖర్ ,గ్రామ పెద్దలు మునిగెల భాస్కర్,ముల్కల్ల లచ్చన్న, పేరం రవి, యాట పరమేష్,యూత్ సభ్యులు రాగంశెట్టి ప్రవీణ్,కొత్తపెల్లి రమేష్,కొత్తపెల్లి సురే ష్, పేరం రా జేందర్,అచ్చె సాయి కుమార్,చందనగిరి వెంకటేష్, వంగల అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**9 నెలల కాలంలో సమీకృత మండల కార్యాలయాల భవన నిర్మాణ పనులు పూర్తి**

**రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**

**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



పాలేరు ఆర్ సి డిసెంబర్- 27( విజన్ ఆంధ్ర )ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిపొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు కూడా ఎక్కడ తగ్గకుండా ప్రజా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకపోయినా ఖమ్మం రూరల్ మండలంలో కార్యాలయ సముదాయ నిర్మాణ పనులు 45 కోట్ల రూపాయలతో చేపట్టామని, వీటిని 8 నుంచి 9 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి గత 2 సంవత్సరాల కాలంలో 221 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీలో అవసరమైన రోడ్లు, డ్రైయిన్, త్రాగునీటి సరఫరా, ఇతర పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీనీ రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారుఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 530 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే 3 సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పేదలు ఆత్మగౌరవంగా భావించే సొంతింటి కలలను నెరవేర్చే దిశగా ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు రెగ్యులర్ గా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 45 కోట్ల వ్యయంతో సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మండల కార్యాలయ పనులు కూడా వడి వడిగా సాగుతున్నా యని, రాబోయే ఆగస్టు నాటికి ప్రజలకు ఈ సముదాయం అందుబాటులోకి తీసుకొని రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 13 శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణ పనులు జరుగుతున్నా యని, ఇక్కడ భవన నిర్మాణ నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారువివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయా లకు వచ్చే ప్రజల కోసం అన్ని సదుపాయాలతో కూడిన వెయిటింగ్ హాలు, లాంజ్, అధికారులకు మంచి ఛాంబర్స్ తో కలెక్టరేట్ కంటే మెరుగ్గా మండల సముదాయ కార్యాలయ భవనాన్ని మంత్రి సూచనలు మేరకు డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం తదుపరి ఖమ్మం రూరల్ మండలంలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ/షాదీముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఆర్డీఓ నరసింహా రావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కమిషనరేట్ పరిధిలో పెరిగిన నేరాలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర)వరంగల్ క్రైమ్ : పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాలు 2024 కంటే ఈ ఏడాది నేరాలు ఎక్కువయ్యాయి. గత ఏడాది 14,406 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 14,456 కేసులు నమోదయ్యాయి. హత్యలు 37 గత ఏడాది కాగా, ఈ ఏడాది 36 హత్య లు నమోదయ్యాయి. కిడ్నాప్ లు 183 పాతవి ఉ ండగా ప్రస్తుతం 148 కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి. దొంగతనం కేసులో గత ఏడాది 421 ఉండగా, ఈ ఏడాది 434 దొంగతనాలు జరిగాయి. కాగా ఈ సంవత్సరంవరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1,424 రోడ్డు ప్రమాదాల్లో 430 మంది దుర్మరణం చెందారు. 406 మంది తీవ్రంగా గాయపడగా, 1446 స్వల్ప గాయాలయ్యాయి. గత ఏడాది 1468 ప్రమాదాల్లో 459 మృతి చెందగా, ఈ ఏడాది 1424 ప్రమాదాల్లో 430 మంది మరణించినట్లు వార్షిక ప్రణాళిక సందర్భంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఆపదలో ఉంటే ఠక్కున గుర్తుకు వచ్చేది డయల్ 100 నంబర్. ఈ నంబరు జనవరి నుంచి ఇప్పటి వరకు 54,252 మంది ఆపదలో ఉన్నామంటూ పోలీసులకు కాల్ చేశారు. మొత్తం 54,252 కాల్స్ రాగా, 44,898 కాల్సు వరంగల్ పోలీసులు అటెండ్ చేశారు. కాల్ వచ్చిన 5 నిమిషాల్లోనే వారి దగ్గరికి వెళ్లి వివరాలు సేకరించినట్లు వార్షిక ప్రణాళిక సందర్భంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. అలాగే వరంగల్ కమిషనరేట్లో డ్రంక్, డ్రైవ్లో 35,513 మంది పోలీసులకు చిక్కారు. జనవరి నుంచి ఈరోజు వరకు పట్టుబడిన వారి నుంచి రూ. 2.19 కోట్ల ఫైన్లు వసూలు చేయగా.. 887 మందికి జైలు శిక్ష పడింది. 329 మంది డ్రైవింగ్ లైసెన్సులు రద్దు, రాంగ్ సైడ్ డ్రైవ్ 9,997, సెల్ మాట్లాడుతూ నడిపిన కేసులు 14,407, సిగ్నల్ జంప్ 13,024, లెసెన్సు లేకుండా నడిపిన వాళ్లు 97,020, హెల్మెట్ లేకుండా 9,04,287 తదితర కేసులు నమోదయ్యాయి. వరంగల్లో కొత్తగా 45 రౌడీ షీట్లువరంగల్ పోలీస్ కమిషనరేట్లో కొత్తగా 45 మందిపై రౌడీషీట్ ఓపెన్ చేశారు. సెంట్రల్ జోన్లో 21, ఈస్ట్ జోన్లో 8, వెస్ట్ జోన్లో 16 మందిపై రౌడీ షీట్లు ఓపెన్ చేశారు. మొత్తం కమిషనరేట్లో 719 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు కమిషనరేట్ వార్షిక ప్రణాళిక విడుదల సందర్భంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. రూ. 12 కోట్లు కొల్లగొట్టిన సైబర్ కేటుగాళ్లువరంగల్ కమిషనరేట్ పరిధిలో జరిగిన సైబర్ మోసాల్లో రూ. 12.42 కోట్ల సోమ్మును కేటుగాళ్లు దోచుకున్నారు. పెట్టుబడి పేరుతో 34 కేసులు, పార్ట్ టైమ్ జాబ్ పేరుతో 92, %యూ% నంబర్తో 25, ఏపీకే ఫైలుతో 38, జాబ్ ఫ్రాడ్ పేరుతో 35, కస్టమర్ కేర్ పేరుతో 24, లోన్ పేరుతో 38, వ్యాపారాల పేరుతో 36, క్రెడిట్ కార్డు మోసం 308 కేసులు, మొత్తం 630 కేసుల్లో 12.42 కోట్లను కొల్లగొట్టారు. 142 కేసుల్లో రూ. 61 లక్షలను పోలీసులు రికవరీ చేశారు. పెరిగిన పోక్సో కేసులువరంగల్ కమిషనరేట్ పరిధిలో పోక్సో కేసులు పెరిగాయి. అమ్మాయిలపై వేధింపులు గతేడాదితో పోలిస్తే కేసుల సంఖ్య పెరిగినట్లు పోలీస్ అధికారుల రిపోర్టు స్పష్టం చేస్తున్నాయి. 2024లో 364 కేసులు ఉండగా, 2025లో 405 కేసులు నమోదయ్యాయి. ఇదే క్రమంలో షీటీమ్స్ కేసుకు 2024లో 243 ఉ ండగా, 2025 వార్షిక సంవత్సరంలో 209 నమోదయ్యాయని వార్షిక నివేదిక సందర్భంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు.

## ఏపీ జీఎస్‌టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ మెంబర్‌గా భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) : పన్ను చట్టాలలో అపార అనుభవం కలిగిన ప్రముఖ సీనియర్ అడ్వకేట్ భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్(జీఎస్టీఏటీ) జ్యుడీషియల్ మెంబర్‌గా నియమితులైనట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెంచ్ జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్‌లో 2026 జనవరి 21న బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి జ్యుడీషియల్ మెంబర్‌గా నియమితులవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ పనితీరు మరింత బలోపేతం కానుందని బార్ అసోసియేషన్ సభ్యులు, భాగస్వాములు ధీమా వ్యక్తం చేశారు. ఆయనకు ఉన్న అనుభవం, న్యాయపరమైన పరిజ్ఞానం, పన్ను చట్టాలపై ఉన్న లోతైన అవగాహన రాష్ట్రంలోని జీఎస్టీ వివాదాలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడానికి దోహదపడుతుందని తెలిపారు. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రంగంలో దాదాపు నాలుగు దశాబ్దాల న్యాయపరమైన అనుభవం ఉన్న ఆయన 1987లో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, అప్పటి నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులతో పాటు వివిధ చట్టబద్ధమైన ట్రిబ్యునళ్లలో నిరంతరం ప్రాక్టీస్ కొనసాగిస్తున్నారు. పన్ను చట్టాలపై ఆయనకు ఉన్న అపారమైన జ్ఞానం, సంక్లిష్టమైన కేసులలో ఆయన ప్రదర్శించే వాదనల ద్వారా మంచి గుర్తింపు పొందారు

# కొత్త సంవత్సరం వేడుకలపై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలి

# జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్గొండ బ్యూరో డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర): నల్లగొండ జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదు. జిల్లా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అప్రమత్తమై పక్కా కార్యాచరణతోరంగంలోనికి దిగుతున్నారు. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా, యస్పి శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్. హెచ్చరించారు. ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదు. ఫామ్ హౌస్, క్లబ్స్ మరియు గేటెడ్ కమ్యూనిటీలో అనుమతిలేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదు. వాటిని కూడా పరిమితి మించకుండా సౌండ్ వాడరాదు. ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్ మరియు " ఆర్.కె స్ట్రా" సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మోతాదులో గల సౌండ్ సిస్టమ్ (డి.జె ) ఏర్పాట్లు నిషేధించడం జరిగింది. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్నవారికి ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశంగలదు. ట్రాఫిక్ నిబ్బంధనలు:నల్లగొండ జిల్లా పరిధిలోని నల్లగొండ,మిర్యాలగూడ దేవరకొండ,డివిజన్ పరిధిలోని



అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను ఎక్కువ నిర్వహించే అవకాశం ఉంటుంది. కావున ఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోనున్నారు. నల్లగొండ జిల్లా పరిధిలో ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలుపర్చాల్సి ఉంటుంది. ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్ మరియు రోడ్లపై గస్తీ నిర్వహించడం జరుగుతుంది. స్పెషల్ పార్టీలు: అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నాము. డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భంగా ఫోటో గ్రాఫి మరియు వీడియో గ్రాఫీలు తీసిన తర్వాత వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, పోలీస్ వారి నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పోలీస్ వారి సూచనలు: 1) బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం2) మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దు. పట్టుబడితే మైనరు పై మరియు వాహనం. యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. 3) త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేయనున్నారు. 4) అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. కావున నెమ్మదిగా నడపాలి. 5) మద్యం తాగి వాహనాలు నడపొద్దు. జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాము. 6) గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తే తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదు గమనిక: జిల్లా ప్రజలు పైన తెలియ జేయబడిన నిబంధనలు తప్పకుండా పాటిస్తూ సంబంధిత పోలీస్ వారికి సహకరించ గలరని మా మనవి

# నూతన సర్పంచులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

మంత్రి పొన్నం ప్రభాకర్.
పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసినప్పుడే సర్పంచులు సక్సెస్ అవుతారు.
చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం.
పంచాయతీ ఎన్నికల్లో 65 మేర ప్రజల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వం లభించింది.
వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రి టి. జీవన్ రెడ్డి.



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో ఎన్నిక కాబడిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో భాగంగా శనివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా గార్డెన్స్ లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్య అతిథులుగా విచ్చేయగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ఎమ్మెల్సీ బలమురి వెంకట్, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ లు సత్తు మల్లేష్, నాగుల సత్యనారాయణ, హుజూరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఓడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరేపల్లి మోహన్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి , ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్, సంగీతం శ్రీనాథ్ , ముఖ్య నేతల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ లకు అభినందనలు ప్రభుత్వం,పార్టీ మీకు అండగా ఉంది. కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రతినిధులుగా మీకు బాధ్యతలు ఉంటాయి.. గ్రామానికి సంబంధించిన అన్ని విషయాల్లో ప్రజలు మిమ్మల్ని చూస్తారు. ప్రభుత్వ పథకాలు రావడంలో ఇతర కష్టాల సమయంలో మీరు అండగా ఉండాలిరాబోయే ఎంపీటీసీ ,జడ్పీటీసీ సహకార సంఘాల,ఎన్నికల్లో శాసన సభ,పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఉండాలి. ఎన్నికలు జరగకుండా ఆగిపోయిన నిధులు వస్తాయి.. ముఖ్యమంత్రి గ్రామాలకు నిధులు ఇస్తామని చెప్పారు.. శాసన సభ్యుల నిధులు ఇస్తారు. వేసవికాలంలో గ్రామాలకు తాగునీటి కి ఇబ్బందులు లేకుండా సమీక్ష చేసుకొని సమస్య పరిష్కారం చేసుకోవాలి. అని పేర్కొన్నారు. గ్రామాల్లో శానిటేషన్ , స్ట్రీట్ లైట్స్,ప్లాంటేషన్ ,గ్రామాల్లో మౌలిక సదుపాయాలు విద్యకు ప్రాధాన్యత కల్పిస్తుంది. స్కూల్ లో విద్యార్థులు ,టీచర్లు వస్తున్నారా అని చూసుకోవాలి. మీ గ్రామాలకు ప్రైవేట్ పాఠశాల బస్సులు రాకుండా చూసుకొని ప్రతి పిల్లవాడు ప్రభుత్వ పాఠశాలలో చదివేలా చూడాలి.. మంచి అనుభవమున్న టీచర్లు ,మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం ది..మన జిల్లాకు సంబంధించిన కాళేశ్వరం కూలిపోతే ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సి వస్తుందని పక్కదారి పట్టిస్తున్నారు. మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్నారు.. పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు.. పేరు తీసేసి జీ రామ్ జీ అని పేరు పెడుతున్నారు. నెహ్రూ ,ఇందిరా గాంధీ ల పేర్లు వారి చరిష్మా చెరిపేయాలని చూస్తున్నారు. వాళ్ళు వేసిన ప్రాజెక్టులు, కేంద్ర సంస్థలు ,గరిభి హటావో లాంటి పథకాలు ఈ దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాయి. జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్ర్యం కోసం పోరాడితే ఆయనను చంపిన గాడ్సే ను ఆరాధిస్తున్నారు. ఉపాధి హామీ కార్యక్రమాల దగ్గర గాంధీ చౌరస్తా ల వద్ద గాంధీల ఫోటోలు పెట్టుకొని రేపు ప్రతి గ్రామంలో నిరసన తెలపాలి. జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఐక్యంగా పని చేద్దాం. మీకు అండగా ఉంటాం.. మీ వెంట ఉంటాం కాంగ్రెస్ కుటుంబం ఉంది.. మరింత శ్రమించండి. ఓడిపోయిన వాళ్ళతో సమావేశం ఏర్పాటు చేస్తాం వారికి కూడా పార్టీ పరంగా అండగా ఉంటాం. గెలిచిన సర్పంచ్ లకు ముఖ్యమంత్రి , పీసీసీ పక్షాన అభినందనలు వారు తెలిపారు.

## దేశ మౌలిక సంస్కృతిపై దాడి జరుగుతుంది

### హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్రావు



ఖమ్మం, డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర)భారతదేశ సంస్కృతి సామాజిక విలువలను పెంపొందించడానికి మేధావులు, కళాకారులు పాటుపడాలని హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్రావు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం టిటిడిసి భవన్లో జరిగిన ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరర్ కో ఆపరేషన్ -అండ్ ఫ్రెండ్షిప్ (ఇస్కఫ్) పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా కన్వెన్షన్లో హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్రావు ముఖ్య -అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి ప్రపంచంలోనే అత్యంత విలువైందని దానిని - పరిరక్షించుకునేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. భారతదేశం మతాలు, కులాలు, భాషలు, కళలకు నిలయమన్నారు. సోదర భావం, - పరస్పర సహకారం భారత సమాజంలో విడదీయరాని బంధమన్నారు. భారత రాజ్యాంగం దేశ సమగ్రతకు, సమైక్యతకు కవచమన్నారు. ఇటీవల దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద విచ్చిన్న శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ముఖ్య సాంప్రదాయంగా నిలిచిందన్నారు. ప్రస్తుతం మిడి మిడి జ్ఞానంతో కొందరు మా మతమే గొప్ప అంటూ ఇతర మతాలపై - దాడులు చేయడం, బోధనలు చేయడం దురదృష్టకరమన్నారు. ఒకవైపు పౌరులు మతాల కోసం కొట్టుకుంటుంటే పాలకులు దేశ సంపదను - విదేశాలకు తరలించే పనిలో పడ్డారన్నారు. పేదరిక నిర్మూలన చేశామని పాలకులు చెబుతున్నప్పటికీ దేశంలో 80 కోట్ల మంది రేషన్కార్డు కలిగి ఉన్నారంటే దాని అర్థం గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు కొండపర్తి శ్రీనివాసరావు, - విజయలక్ష్మి, ఐఏఎల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు పోటు కళావతి, ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ప్రజా కళాకారులు పమ్మి రవి, సీనియర్ న్యాయవాది పారుపల్లి అమర్చంద్, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బత్తుల నర్సింహారావు, మహిళా ప్రాంగణం మాజీ కో ఆర్డినేటర్ నాగసరస్వతి, నగర ప్రముఖులు సాధిక్, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర -రామ్మూర్తి, పలువురు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్లో 5 క్లబ్ల విద్యార్థుల అవగాహన పర్యటన

### ఆహార ధాన్యాల నిల్వ, ఫోర్టిఫైడ్ బియ్యంపై అవగాహన



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో గంగాధర మండలంలోని ఓడియారం పాఠశాలకు చెందిన 5 క్లబ్ల విద్యార్థులు సెంట్రల్ వేర్హౌసింగ్ కార్పొరేషన్ కరీంనగర్ను సందర్శించారు. ఈ సందర్భంగా మేనేజర్ శశి, టెక్నికల్ ఆఫీసర్లు అనిల్, సతీష్ కేంద్ర గోదాముల విధులు, ఆహార ధాన్యాల శాస్త్రీయ నిల్వ విధానాలు, రిజర్వుల నిర్వహణ, ఫ్యూమిగేషన్ పద్ధతులు, సాధారణ%-%ఉడికించిన బియ్యం మధ్య తేడాలు, రైస్ మిల్లర్ల నుంచి సేకరణ విధానం, అలాగే తమిళనాడు సహా ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసే విధానాలను వివరించారు. మిడ్డే మీల్ రేషన్ బియ్యంలో ప్రభుత్వం విటమిన్లు కలిపి అందిస్తున్న ఫోర్టిఫైడ్ రైస్ అంశంపై విద్యార్థులకు తొలిసారిగా అవగాహన కల్పించారు. పర్యటనతో విద్యార్థులు ఆహార భద్రత, సరఫరా వ్యవస్థపై అవగాహన పొందారని, ఈ విషయాలను సహ విద్యార్థులకు తెలియజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం పీఎం పోషణ్ అభియాన్లో భాగంగా నిర్వహించగా, ఈకో, స్పోర్ట్స్, కాన్షియస్నెస్, స్నేహిత, లాంగ్వేజ్ లాంతర్న్ క్లబ్ల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గంగాధర మండల విద్యాశాఖ అధికారి ఏనుగు ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం

**ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల సరితా రాజేష్ రెడ్డి**


**శ్రీయాదాద్రి ఆలయ ప్రధాన అర్చకుల చేత శ్రీ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా జర్గింది**

**MLC కూచుకుళ్ల దామోదర్ రెడ్డి పాల్గొన్నారు**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): డిసెంబర్ 27 పట్టణంలోని రామ్ నగర్ కాలనీ లోశ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో గౌరవ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ సరిత రాజేష్ రెడ్డి , మరియు ఎమ్మెల్సీ పెద్దలు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి ఆలయ ప్రధాన అర్చకుల చేత శ్రీ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా జర్గింది .తెలంగాణలోనే మొదటి సారిగా యాదాద్రి ఆలయం తర్వాత అంత వైభవంగా మన నాగర్ కర్నూల్ పట్టణంలో స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరిగింది కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన..మన ప్రియతమ నేత ఎమ్మెల్యే దంపతులు %ణతీ%. కూచుకుళ్ల సరిత రాజేష్ రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు..ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి , మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా ఉత్సవ కమిటీ తీసుకున్న చర్యలను ఎమ్మెల్యే అభినందించారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గ, మాజీ కౌన్సిలర్స్,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కష్ట కాలం లో భుజాన వేసుకున్న నాయకుడు బొడ్డు కృష్ణయ్య

### బేతాళ పాడు తన నివాసంలో రెండో వర్ధంతి జరిపిన కాంగ్రెస్ కార్యకర్తలు



జూలూరుపాడు డిసెంబర్ 28( విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ నాయకులు నిద్రపోతున్న వేళ పార్టీ కనుమగైపోతున్న తరుణం లో అప్పుడున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం వత్తిడికి తట్టుకోలేక నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ ఎస్ లోకి వలసలు వెళ్ళిన సరే ఆ ఒక్కడు మాత్రం పార్టీ కి నేనున్న అంటూ కాంగ్రెస్ పార్టీ జెండా ను మోస్తూ పార్టీ కి అండగా నేనుంటా అంటూ కదిలిన బొడ్డు కృష్ణయ్య (బొడ్డు బాబు) కాంగ్రెస్ పార్టీ నీ భుజాన వేసుకుని నిండు చంద్రుడు ఒక వైపు చుక్కలు ఒక వైపు అన్నట్టు అన్ని మన అనుకున్న నాయకులు బి ఆర్ ఎస్ తీర్థం పుచ్చుకొని అదికార పార్టీ ఒకే వైపు అడుగుల వేశారు అతను మాత్రం నా ప్రాణం కాంగ్రెస్ కు పార్టీ కి అంకితం నా ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ లోనే ఉంటా సావో రేవో కాంగ్రెస్ పార్టీ తోనే ఎంత మంది వలసలు వెళ్ళిన తిరిగి గూటికి చేరుకోక తప్పదు పార్టీ కోసం యావదాస్తిని పోగొట్టుకున్న నేను ప్రాణం పణంగా పెట్టి మండలం లో కాంగ్రెస్ కు పూర్వ వైభవాన్ని తీసుకొస్తా నేను పుట్టింది కాంగ్రెస్ లో నే పెరిగింది కాంగ్రెస్ లోనే చనిపోయేది కూడా కాంగ్రెస్ లోనే తప్పా వేరే పార్టీ లోకి వెళ్లడం జరగదు,అని పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ పరిపాలనలో నాకు బెదిరింపులు ప్రలోభాలు ఎన్నో నా దృష్టికి వచ్చిన నేను మాత్రం పార్టీకి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాను తప్పా బయట పెట్టలేదు అని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జూలూరుపాడు మండలం ప్రజలకు అందించిన సందేశం లో అన్నారు. 2023 నవంబర్ ఎన్నికలు జరిగాయి కలిసొస్తున్న టయానికి నా అనుకున్న వారు కాదు అనుకున్నవారు అంతా కలిసి తన వెంట ఉండి హస్తానికి అవకాశం ఇచ్చారు .అదృష్టం పండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అత్యధిక సీట్లు సంపాదించి వైరా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గెలుపు కు తాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా కొంతకాలం ప్రాతినిధ్యం ఊహించిన జూలూరుపాడు మండలం నుండి అత్యధిక ఓట్లు పడి తమను నమ్ముకున్న నాయకుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ కనివిని ఎరగని మెజారిటీతో గెలుపొందటం బొడ్డు కృష్ణయ్య కి పట్టలేని ఆనందాన్ని ఇచ్చింది. ఆనందంలో ఉన్న కృష్ణయ్య కు అనారోగ్య పరిస్థితి తలెత్తింది తమ నాయకుడి ప్రమాణ స్వీకారానికి వెళ్లాలి అని తపనతో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు .కానీ అన్ని కలిసి వచ్చే టయానికి అవకాశం ఆయనకు అందుబాటులో లేకపోయింది. ఆరోగ్యం సహకరించక తీవ్ర అస్వస్థ కు గురైన బొడ్డు కృష్ణయ్యను తమ సమీప బంధువులు తోడ ఉండి ఆసుపత్రిలో చేర్చారు. దాదాపు వారం పది రోజుల్లో డిస్చార్జ్ చేసి ఇంటికి వచ్చిన కృష్ణయ్య తమ ఇద్దరి కొడుకులను పిలిసి 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉంది. పార్టీకి పార్టీకి ఇచ్చిన మాటకు కట్టుబడి ఇష్టాన్ని ఓర్చి పార్టీని బలోపేతం చేశాను కష్టం వచ్చినా నష్టం వచ్చిన కాంగ్రెస్ కుటుంబంలోనే తిరిగి కాంగ్రెస్ కుటుంబంలోనే ఉండి వలసలకు తావు లేకుండా కాంగ్రెస్ లోనే కడ తేరాలి అని వివరించారు. 15 రోజులు తర్వాత అకస్మాత్తుగా అస్వస్థ కు గురైన కృష్ణయ్య కు దేవుడు పిలుపు అందడంతో మనల్ని వదిలి డిసెంబర్ 27 2023 రోజున తుది శ్వాస విడిచారు.

## ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### బహుజన జెఏసి నిరసన



ఖమ్మం డిసెంబర్ 27 : (విజన్ ఆంధ్ర)ఎస్సీ , ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని , ఎస్సీ , ఎస్టీ కమిషన్ ఆదేశాలను తూచ తప్పకుండా అమలు చేయాలని , ఎస్సీ , ఎస్టీ కేసుల్లో స్టేషన్ బెయిలు ఇవ్వటాన్ని ఉపసంహరించుకోవాలని , ఎస్సీ , ఎస్టీ చట్టం స్ఫూర్తిని కాపాడి , ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ( తెలంగాణ ) ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ . అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నినాదాలు చేస్తూ , ఫ్ల కార్డులను ప్రదర్శించారు. అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గుంతేటి వీరభద్రం ,అడ్వకేట్ నేరెళ్ల శ్రీనివాస్ , కో బి కన్వీనర్ నకరికంటే సంజీవరావు , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , అడ్వకేట్ షేక్. నజీమా లు మాట్లాడుతూ పై డిమాండ్లతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించకుండా గూడే లను, తండాలను అభివృద్ధి చేయాలని , ఈ నిధులను సకాలంలో ఖర్చు పెట్టాలని , లేని పక్షంలో అభివృద్ధి కుంటు పడటమే కాకుండా మంజూరు చేసిన కొట్లాది రూపాయల నిధులు మరిగిపోతాయని అన్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గల అంబేద్కర్ భవనం శిథిలావస్థచేరుకుందని , దీనిని తొలగించి అధునాతన భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ , కమిటీ హాల్స్ నిర్మాణాలను చేపట్టాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో అధికారుల ఉదాసీనత ,నిర్లక్ష్య వైఖరి మురళి , నకరికంటి సంజీవరావు కేసుల విషయంలో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. అధికారులు వీటిపై దృష్టి పెట్టి , సానుకూల దృక్పథంతో సమస్యల పరిష్కారానికి తోడ్పాటు నివ్వాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను తల పెడతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ పై సమీక్ష సమావేశం నిర్వహించాలని సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. త్వరితగతి గా కాలా పరిమితి దాటిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నూతనంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దాసరి శ్రీను ( మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ), కామ ప్రభాకర్, పడిగ పల్లి నాగేశ్వరరావు, నారుమళ్ళ వెంకటేశ్వర్లు, వీరన్న నాయక్ ,శ్రీనివాస్ ,చింతల వెంకటేశ్వర్లు ,కుక్కల రాములు ,జి . అర్జునరావు ,నాగేందర్ కుమార్ ,జ్యోతి ,లక్ష్మి ,కృష్ణవేణి, స్పందన, శ్రీదేవి, షరీఫా, సరోజని, లత , సుధ , కోమలి, స్వాతి, తలారి శేఖర్
తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర గుండె సమస్యతో ఆసుపత్రికి వచ్చిన రోగికి మెడికవర్ హాస్పిటల్ వరంగల్లో విజయవంతమైన చికిత్స




హన్మకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ( విజన్ ఆంధ్ర ) మెడికవర్ హాస్పిటల్ వరంగల్లోని వైద్యులు తీవ్రమైన గుండె సమస్యతో ఆసుపత్రికి వచ్చిన 47 ఏళ్ల పురుష రోగికి విజయవంతంగా చికిత్స అందించారు. ఛాతీ నొప్పి మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చిన ఈ రోగికి గతంలో ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ (%×% హెచ్డి , మధుమేహం మరియు అధిక రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. గమనించదగ్గ విషయం ఏమిటంటే, ఈ రోగి కొన్ని రోజుల క్రితమే అదే ఆసుపత్రిలో కొరోనరీ యాంజియోగ్రఫీ చేయించుకున్నారు. అయితే, లక్షణాలు మరింత తీవ్రంగా మారడంతో తిరిగి ఆసుపత్రికి వచ్చారు. తదుపరి పరీక్షల్లో అతనికి డబుల్ వెసెల్ కొరోనరీ ఆర్టరీ డిసీజ్ ఉండటంతో పాటు, ఎడమ ప్రధాన ధమనిగా పరిగణించబడే ఎల్ఏడీ ( ఎల్ ఏ డి) ఆర్టరీలో 100 శాతం బ్లాకేజ్ ఉన్నట్లు గుర్తించారు. అదనంగా స్టెంట్ థ్రాంబోసిస్ కూడా ఉండటం వల్ల ఈ కేసు అత్యంత సంక్లిష్టంగా మరియు ప్రమాదకరంగా మారింది. ఈ అత్యవసర పరిస్థితిలో డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆర్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ నాయకత్వంలో రోగికి తక్షణమే ఆధునిక గుండె చికిత్స చేపట్టారు. తీవ్రమైన ప్రమాదం ఉన్నప్పటికీ, వైద్య బృందం విజయవంతంగా ప్రైమరీ యాంజియోప్లాస్టీ నిర్వహించి, ఎల్ఏడీ ఆర్టరీలో డ్రగ్ ఎల్యూటింగ్ స్టెంట్ ( డి ఈ ఎస్) ను అమర్చడం ద్వారా గుండెకు రక్తప్రసరణను పునరుద్ధరించారు. చికిత్సకు రోగి మంచి స్పందన చూపించి, ఆరోగ్య పరిస్థితిలో స్పష్టమైన మెరుగుదల కనబరిచాడు. అతనికి యాంటీప్లేట్లెట్ థెరపీ, రక్తపోటు నియంత్రణ మందులు, స్టాటిన్లు, డయూరెటిక్స్ మరియు ఇతర సహాయక చికిత్సలు అందించారు. అంతర్గత వైద్య విభాగం మరియు నెఫ్రాలజీ నిపుణులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందం రోగి సంరక్షణను సురక్షితంగా, సమగ్రంగా నిర్వహించింది. పూర్తి స్థిరత్వం సాధించిన అనంతరం, రోగిని డిశ్చార్జ్ చేసారు. ఈ సంఘటన అత్యంత సంక్లిష్టమైన మరియు ప్రాణాపాయ గుండె అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఆధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణులు మరియు సమయోచిత నిర్ణయాల వల్ల రోగి ప్రాణాలు కాపాడబడినట్లు తెలిపారు.

## అడవులను రక్షించడం, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత నిని అటవీ శాఖ నిర్వహించిన అవగాహన ర్యాలీ

ఖమ్మం బ్యూరోనిడిసెంబర్ 27(విజన్ ఆంధ్ర)ఖమ్మంజిల్లాలో వన్యప్రాణుల సంరక్షణ మరియు అటవీ అగ్నిప్రమాదాల నివారణపై అటవీ శాఖ విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లు నాయకత్వంలో అటవీ శాఖలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు మరియు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా, అటవీ అధికారులు అడవుల ప్రాముఖ్యతను మరియు వన్యప్రాణులను రక్షించాల్సిన ఆవశ్యకతను వివరించారు. నికార్యక్రమం యొక్క ముఖ్యాంశాలుఅగ్నిప్రమాదాల నివారణపై అవగాహన:ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తున్నందున అడవి మంటలను నివారించడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అడవుల్లోకి నిప్పు పెట్టవద్దని మరియు పొగ లేదా మంటలు కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు తెలియజేయాలని కోరారు. నిలిఅవగాహన ర్యాలీ: విద్యార్థులు, యువత మరియు సాధారణ ప్రజలతో గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. “అడవులను కాపాడుకుందాం - వన్యప్రాణులను కాపాడుకుందాం“ వంటి నినాదాలతో అవగాహన కల్పించారు. ని వన్యప్రాణుల సంరక్షణ:లి వన్యప్రాణులకు హాని కలిగించడం చట్టం ప్రకారం నేరమని పేర్కొనబడింది మరియు గ్రామస్తులు వన్యప్రాణుల సంరక్షణలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు

## పుష్యమాసం శనీశ్వర స్వామికి ప్రీతీకరం

### భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): డిసెంబర్ 27శ్రీ విశ్వవసు సంవత్సరం పుష్య మాసం శుక్లపక్షం సప్త,అష్టమి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వైభవంగా జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనీశ్వర స్వామి జన్మ నక్షత్రం పుష్యమి కావడంతో ఈ పుష్య మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయనఅన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు ఈ పుష్య మాసంలో జనవరి నెలలో 3,10,17 తేదీలలో శనివారాలు వస్తాయని, అదేవిధంగా పుష్యమి నక్షత్రం ఉన్న రోజు, అమావాస్య రోజు స్వామివారిని కోలవడం ఇంకా విశేష ఫలితం అని, స్వామివారినీ ఇష్టమైన నువ్వుల నూనె,నువ్వులు బెల్లము,జమ్మి ఆకు,నల్లని వస్త్రాలు,నీలిరంగు జిల్లేడు పూలతో పూజించడంతో, దానం చేయడంతో స్వామివారి అనుగ్రహం ప్రాప్తిస్తుందని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఉద్యోగం సాధించిన భూక్య రవి కి సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 (విజన్ ఆంధ్ర):జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు గత కొద్ది సంవత్సరాలుగా చదివి గత సంవత్సరం సింగరేణిలో ఉద్యోగం సాధించిన భూక్య రవి ప్రస్తుతం సింగరేణి హెడ్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా వర్క్ చేయుచున్నారు , గ్రూప్ 3 ఫలితాలలో సీనియర్ ఆడిటర్ గా సెలెక్ట్ అయిన వీరికి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు , గ్రంథాలయ కార్యదర్శి కే కరుణకుమారి ఆధ్వర్యంలో ఘన సన్మానా న్ని ఏర్పాటు చేసి శాలువా కప్పి అభినందించారు రవి లాంటి విజ్ఞానవంతుడు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించారని ఇలాంటివారు రాబోయే తరానికి ఆదర్శమని కష్టపడిన వారికి ఫలితం తప్పకుండా ఉంటుందని కార్యదర్శి మరియు చైర్మన్ అభినందించారు కష్టపడి చదివే వారికి గ్రంథాలయం ఎల్లవేళలా వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని ఇంకా ఎంతో మంది ఉద్యోగాలు సాధించి రాష్ట్రంలోనే మన జిల్లా ఒక స్థానంలో నిలవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఇప్పటికే కొన్ని వందల మంది గ్రంథాలయాల ద్వారా ఉద్యోగాలు సంపాదించారని ఇలా ఉద్యోగాలు సంపాదించడం నాకు సంతోషంగా ఉందని కార్యదర్శి చైర్మన్ తెలియజేశారు గ్రంథ పాలకు ర్యాలీ ప్రోత్సాహం మరువలేదని మరియొకసారి ప్రశంసించారు ఉద్యోగం సాధించిన రవికి గ్రంథాలయం తరపున ఉద్యోగులందరూ శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ గ్రంథాలపాలకురాలు జి మణి మృదుల గ్రంథాలయ సిబ్బంది పాఠకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



జన్నారం, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) :రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జన్నారం మండలంలో ని రోటీగూడ గ్రామంలో శనివారం రోజున గ్రామ గ ల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కార్యవర్గా న్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమితి వ్యవస్థాప కులు సేపూరి గోపాల్ తెలిపారు. గౌరవ అధ్యక్షు లుగా పులిశెట్టి నాగేష్, అధ్యక్షులుగా ఉప్పు తిరు పతి, ఉపాధ్యక్షులుగా పులిశెట్టి లవన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాలాజీ శ్రీనివాస్, ప్రధాన కా ర్యదర్శిగా జాలపెల్లి మల్లారెడ్డి, కోశాధికారిగా నిరటి మల్లేష్, అకౌంటెంట్‌గా ఉప్పు మల్లేశం, కార్యదర్శిగా ఉప్పు సురేష్ అధికార ప్రతినిధిగా జిల్లాపెల్లి మ హేష్, మీడియా ప్రతినిధిగా శివనూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా ఉప్పు భూమరెడ్డి, ఓడ్డెటి రమేష్ లు, సలహాదారులుగా ఉప్పు కిరణ్, ఉప్పు లక్ష్మీనారాయణలను ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా నూతన అధ్యక్షులు పులిశెట్టి నాగేష్ మాట్లా డుతూ గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, సమాజ సేవలో ముందుండి పనిచేస్తా మని అన్నారు. అలాగే ప్రభుత్వం నుండి గల్ఫ్ బోర్డు ప్రక్రియ ప్రారంభించినప్పటికీ రాబోయే అ సెంబ్లీ సమావేశాలలో గల్ఫ్ సంక్షేమానికి బడ్జెట్ కేటాయించి గల్ఫ్ కార్మికుల కు న్యాయం చేయా లని ఆయన డిమాండ్ చేశారు

## ఫేస్ట్ నుంచి ఇంటింటి సర్వే



ఒంగోలు, : ఏపీలోని కూటమి ప్రభుత్వం పేద వర్గాల ప్రజలు, మహిళల ఆర్థిక అభివృద్ధికోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఈ క్రమంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటుంది. అయితే, తాజాగా.. ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రతి ఇంటి వివరాలను ప్రభుత్వ రికార్డులలో ఖచ్చితంగా నమోదు చేసేందుకు ఈ సర్వే నిర్వహించనున్నారు. ఏకీకృత కుటుంబ సర్వే –జఈూ ప్రారంభిస్తున్నట్లు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ నెల చివరి వారం నుంచి ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభమవుతుందని ప్రభుత్వం వెల్లడించిందిపట్టణాల్లో సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేయనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ప్రస్తుత పరిస్థితిని తెలుసుకుని రికార్డులను సిబ్బంది నవీకరించనున్నారు. అర్హత కలిగిన కుటుంబం, వ్యక్తి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడమే లక్ష్యంగా ఈ సర్వేను ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సర్వే ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా నిజమైన అర్హులను ప్రభుత్వం గుర్తించనుంది.ప్రభుత్వ సమాచారం కచ్చితత్వం, పరిపూర్ణతను మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహించనుంది. కుటుంబ వివరాలను నేరుగా ఇంటి వద్దకు వెళ్లి సిబ్బంది పొందుపర్చనున్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా డేటా రూపొందించడం సహా పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుంది.ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రభుత్వ సిబ్బంది సర్వేను చేపట్టనున్నారు. తద్వారా సమాచారం ఖచ్చితంగా నమోదు అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ప్రభుత్వ పాలన మరింత పారదర్శకంగా సాగేందుకు సర్వే ఉ పయోగపడుతుందని ప్రభుత్వం తెలిపింది. అర్హులైన అన్ని కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు, సేవలను అందించేందుకు ఈ సర్వే చేస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

## జీవో 252 ను సవరించాలని కలెక్టర్ కు వినతి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27, (విజన్ ఆంధ్ర) జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252ను వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ ఐక్య జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శనివారం కలెక్టరేట్ ముందు ప్లా కార్డులతో జర్నలిస్టులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ యూనియన్ల నాయకులు మాట్లాడుతూ అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో 23 వేల అక్రిడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టియు డబ్ల్యూ జే) హెచ్ –143 జిల్లా అధ్యక్షుడు ఉమేశ్, కో కన్వీనర్లు చెట్ల రమేష్, రేణుకుంట్ల శ్రీనివాస్ నాయకులు సిద్ధార్థ, కుమార్, అంబిలపు శ్రీనివాస్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జే ఎఫ్) నేషనల్ కౌన్సిల్ మెంబర్ ముత్యం వెంకట స్వామి, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజు పటేల్, ప్రధాన కార్యదర్శి



కల్వల అరుణ్ కుమార్, వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్, కానవేని ఓదెలు, డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ (వర్కింగ్) రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తంగళ్ళపల్లి అరుణ్ కుమార్, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా కు చెందిన జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్కానింగ్ సంబంధిత పూర్తి వివరాలు నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత

మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27,(విజన్ ఆంధ్ర)జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో సాంకేతిక వైద్య నిపుణులు, సిబ్బంది, స్కానింగ్ చేసిన వివరాలను నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్ పర్సన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో లింగ నిర్ధారణ పరీక్షలు, పిసిపి ఏంటి యాక్టివ్ పై ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అరుణశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం 53 స్కాన్ కేంద్రాలు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ పరంగా, 49 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు స్త్రీ వైద్య నిపుణులు, రేడియాలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ పరికరము నిర్వహిస్తున్న వైద్యుల వివరములు నమోదు అయి ఉ ండాలని, అదే విధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యల వివరాలపై ఫ్లెక్సీ, పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయబడదు, చెప్పబడదు, అడిగిన వారికి, చెప్పిన వారికి యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపట్టబడును అని వివరాలను ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కుర్చీలు, త్రాగునీటి సౌకర్యము కల్పించాలని, వైద్యుల వివరాలు, రుసుముల వివరాలు గోడ పై అతికించాలని తెలిపారు. గర్భవతుల స్కానింగ్ పూర్తి వివరాలను ఫార్మ్ ఆఫ్ లో నమోదు చేయాలని, స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి



సంతకం తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు, తల్లులకు, ఇంటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. కమిటీ సభ్యులు అడిగిన ప్రకారంగా మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గోడ ప్రతులు, కరపత్రాలు, స్థానిక ఛానళ్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బర్త్ రూట్ ఆసుపత్రికి సంబంధించిన స్కానింగ్ మెషిన్ ను అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. పిసిపి ఏంటి పోర్టల్ లో వచ్చిన వివరాలను తెలియజేసి తగు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గర్భవతులకు చేసే స్కానింగ్ మాత్రమే కాకుండా సూపర్ స్పెషాలిటీ వైద్యులు చేస్తున్న వారి స్కానింగ్ వివరములు కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హీల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్.జి.ఓ. డా. చుంచు రాజ్ కిరణ్, గైనకాలజిస్ట్ డా. నలుమాసు శ్రీదేవి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గైనకాలజిస్టు పెడియాట్రిషన్లు, ఫిజీషియన్లు, డిపిఓ ప్రశాంతి, సిహెచ్‌ఓలు వెంకటేశ్వర్లు, దిశా సమన్వయకర్త రమేష్, సుమన్, సీనియర్ అసిస్టెంట్ హారిక, డిపిహెచ్‌ఎన్ పద్మ, వసుమతి మార్తా, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధిస్తున్న యువకులకు షీ టీం కేంద్రంలో కౌన్సిలింగ్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 విజన్ ఆంధ్రనిఅమ్మాయిలను వేధిస్తున్న యువకులను సిపిఎం బృందం అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ చేశారు.నిజిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ టౌన్ పరిధిలో షీ టీం సిబ్బంది మహిళల భద్రత, బాలికల రక్షణ, ఈవ్ టీజింగ్ నిరోధక చర్యల్లో భాగంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు.నిడిసెంబర్ నెలలో టౌన్ పరిధిలోని వివిధ పార్కులు, పాఠశాలలు, కళాశాలలు మరియు జనసంచారం ఉన్న ప్రదేశాల్లో సందేహాస్పదంగా తిరుగుతూ అమ్మాయిలను వేధిస్తున్న 18 మంది యువకులను గుర్తించి, వారిని షీ టీం కేంద్రానికి పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.నిఈ సందర్భంగా ఉమెన్ పి.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మైనర్ బాలికలను వేధించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, ఇటువంటి చర్యలు భవిష్యత్ జీవితం, ఉద్యోగ అవకాశాలు మరియు కుటుంబ గౌరవంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. పబ్లిక్ ప్రదేశాల్లో మహిళల భద్రతకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, యువత తమ ప్రవర్తనలో బాధ్యతాయుతమైన మార్పు తీసుకురావాలని సూచించారు.నిఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఇతర పోలీస్ సిబ్బంది పూర్తి స్థాయిలో పాల్గొన్నారు.నిమహిళలు మరియు బాలికల భద్రతకు భరోసా కల్పించే దిశగా షీ టీం నిత్యం తనిఖీలు, పహారా మరియు అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తుందని జిల్లా పోలీసు శాఖ తెలిపింది

## ఎవనిని చైనా మాంజా విక్రయాలపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 విజన్ ఆంధ్ర నినిచైనా మాంజా విక్రయాలపై పోలీసులు అకస్మికంగా విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాన్ చౌరస్తా, మార్కెట్ ఏరియా,రామ మందిర్ కూడళ్లలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఎస్ఐ సీనయ్య, సిబ్బంది కలిసి “చైనా మాంజాపై పంజా” అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నిఈ సందర్భంగా చైనా మాంజా వల్ల ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులు, వాహనదారులు మరియు పక్షులకు ప్రాణాపాయం ఏర్పడుతోందని, గతంలో అనేక ప్రమాదాలు జరిగినట్లు ప్రజలకు వివరించారు. చైనా మాంజా వల్ల గొంతు కోసుకుపోవడం, తీవ్ర గాయాలు కావడం వంటి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు.నిఅనంతరం ఇన్స్పెక్టర్ అప్పయ్య వన్‌టౌన్ పరిధిలో చైనా మాంజా అమ్ముతున్న షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైనా మాంజా అమ్మడం, తయారు చేయడం మరియు నిల్వ ఉంచడం చట్ట విరుద్ధమని, నిబంధనలను ఉల్లంఘించిన షాపు యజమానులు మరియు వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.నిఇకపై చైనా మాంజా విక్రయాలు లేదా వినియోగం



చేస్తే కేసులు నమోదు చేయడమే కాకుండా, మాంజాను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, ప్రజల ప్రాణాల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని, చైనా మాంజా వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు జిల్లావ్యాప్తంగా కఠిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.నిప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించి చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా మానేయాలని, ఎవరైనా చైనా మాంజా అమ్ముతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు

## ప్రయాణికులు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 విజన్ ఆంధ్ర బస్సుల్లో ప్రయాణం చేసే ప్రయాణికులు దొంగల పట్ల అప్రమత్తంగా ఉ ండాలని టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు కోరారు. శనివారం నారాయణపేట బస్టాండ్‌లో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బస్టాండ్ లో బస్ కొరకు వెయిట్ చేస్తుంటే తమ విలువైన వస్తువులు బ్యాగులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఎవరైనా తినుబండారాలు ఇస్తే తీసుకోరాదని మాటలు కలిపి దొంగతనాలకు పాల్పడుతుంటారని తగు జాగ్రత్తలు పాటించాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్100 ఫోన్ చేయాలని సూచించారు.నిఅలాగే సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉ ండాలని, అనుమానాస్పద కాల్స్, లింకులు, ఓటీపీలు ఇతరులకు ఇవ్వకూడదని తెలిపారు. సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ హెల్మెట్, సీటుబెల్ట్ వాడకం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని అవగాహన కల్పించారు.నిప్రజలు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా బీర్ బాల్ దివాస్ మహబూబ్ నగర్




ఉమ్మడి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 విజన్ ఆంధ్ర నిఎన్‌టిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్, మహబూబ్‌నగర్‌లో వీర్ బాల్ దివస్ నిర్వహణనిగురు గోబింద్ సింగ్ జీ కుమారులు అయిన సాహిబ్‌జాదాల అతి చిన్న వయసులో చేసిన వీర త్యాగం మరియు ధైర్యాన్ని స్మరించుకుంటూ ఎన్‌టిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్ (ఆటానమస్), మహబూబ్‌నగర్ లో వీర్ బాల్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ధైర్యం, దేశభక్తి మరియు నైతిక బలాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.నివీర్ బాల్ దివస్ చారిత్రక ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రారంభమైన ఈ కార్యక్రమంలో సాహిబ్‌జాదా బాబా జోరావర్ సింగ్ జీ మరియు సాహిబ్‌జాదా బాబా ఫతే సింగ్ జీ ల ప్రేరణాత్మక వీరమరణాన్ని ప్రస్తావించారు. అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి సత్యం, న్యాయం మరియు ధర్మం కోసం ఎలాంటి పరిస్థితుల్లోనైనా నిలబడాల్సిన అవసరాన్ని వివరించారు.నివిద్యార్థులు ప్రసంగాలు మరియు చర్చల ద్వారా ఉత్సాహంగా పాల్గొని వీరత్వం, త్యాగ భావనలను ప్రతిబింబించారు. యువ వీరమరణ శూరుల జీవితాల నుండి ప్రేరణ పొందుతూ నైతిక విలువలను పాటిస్తూ సమాజానికి సేవ చేయాలని సూచిస్తూ కార్యక్రమం ముగిసింది

## డిడిఎన్ అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందాం ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 విజన్ ఆంధ్ర నినిధూప దీప నైవేద్య అర్చకుల కు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ధూప, దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ అన్నారు. జిల్లా కేంద్రం సింహగిరి శ్రీలక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మండపంలో శనివారం ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఉమ్మడి జిల్లా సమావేశం నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అర్చక యాత్రకు ఉమ్మడి జిల్లా సంఘం ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఉ ద్యోగ భద్రత లేకపోవడం వల్ల అర్చకుల కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అర్చకుడికి రూ.6వేలు, దీప నైవేద్యం కోసం రూ.4 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల డిడిఎన్ అర్చకులకు వేతనం రూ.25 వేలు, ధూప, దీప నైవేద్యమునకు రూ 10 వేలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రతి నెల 5వ తేది లోపు వేతనం ఇవ్వాలని, హెల్త్ కార్డులు, ఈ హెచ్ ఎస్, గుర్తింపు కార్డులు అందజేయాలని, అర్చకులకు ప్రభుత్వ పథకములు వర్తింప చేయాలని కోరారు. అర్చక సంక్షేమ పథకములకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. హైదరాబాద్ బర్కత్ పురలోని నిరుపయోగంగా ఉన్న అర్చక భవన్ కు మరమత్తులు చేయించి డిడిఎన్ అర్చకులకు కేటాయించాలని , ప్రతి జిల్లాల్లో అర్చక భవన్ ఏర్పాటు చేయాలని కోరారు. 33 జిల్లాల్లో అర్చకుల త్రిమెన్ కమిటీలు ఏర్పాటు చేయాలని. ప్రతి జిల్లా నుంచి ఇద్దరూ డిడిఎన్ అర్చకులను కమిటిలో స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అర్చక యాత్ర ఇప్పటివరకు నాలుగు జిల్లాల్లో పూర్తయ్యాయని తెలిపారు. అనంత ర్యాలీగా ఎండోమెంట్ కార్యాలయానికి వెళ్లి ఏసికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి, హరికిషన్, కార్యవర్గ సభ్యులు పరిపూర్ణానందాచారి, నరేంద్రచార్యులు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు జంగం మహేష్ కుమార్. కార్యదర్శి కుమారస్వామి, వనపర్తి అధ్యక్షులు లక్ష్మీకాంతా చార్యులు, నారాయణపేట అధ్యక్షులు జ్ఞానేశ్వర్, నాగర్ కర్నూల్ అధ్యక్షులు చంద్రశేఖర్. గద్వాల అధ్యక్షులు చక్రవర్తి చార్యులు. ప్రతినిదులు పవన్ కుమార్, జయతీర్థచార్యులతోపాటు వివిధ మండలాల ప్రతినిదులు పాల్గొన్నారు.

## నారాయణపేట ఇన్చార్జి కలెక్టర్ గా ప్రతీక్ జైన్



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 విజన్ ఆంధ్ర నినారాయణపేట జిల్లా ఇంచార్జీ (ఖీూజ) కలెక్టర్గా ప్రతీక్ జైన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉ త్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ నెల 17 నుంచి వచ్చే నెల (2026 జనవరి) 11 వరకు లాంగ్ లీవ్ పెట్టడంతో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తూ సీ.ఎస్. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27 నుంచి వచ్చే నెల జనవరి 11 వరకు జిల్లా ఇంచార్జీ కలెక్టర్ గా ప్రతీక్ జైన్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు

## మానవత్వం చాటుకున్న కలెక్టర్ రాజర్షి

### షానిథలసేమియా బాలిక చికిత్సకు తనవంతు సాయం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలిక చికిత్సకు అవసరమైన ఆర్థిక సాయాన్ని తన సొంత ఖర్చుల నుంచి అందజేసి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు...జిల్లా లోని నిఇచ్చోడ మండలం ముక్రా (బి) గ్రామానికి చెందిన మోహితె శివాంగి (10 సంవత్సరాలు) అనే చిన్నారి థలసేమియా వ్యాధితో చిన్న వయసులో బోన్ మరో సర్జరీ ఉన్నందున, (చాల అరుదుగా వచ్చే వ్యాధి) ప్రస్తుతం బెంగళూరులో చికిత్స పొందుతున్నారు. ఆ చిన్నారికి త్వరలో అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఈ విషయం, ఆపరేషన్‌కు అయ్యే ఖర్చుల గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజార్షి షా తక్షణమే స్పందించారు.నిచిన్నారి చికిత్స నిమిత్తం తన సొంత నిధుల నుంచి రూ. 50,000/- (యాభై వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని అందించాలని నిర్ణయించారు.నిశనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శివాంగి తాతయ్య, నానమ్మలను కలెక్టర్ ఆహ్వానించారు. వారిని పరామర్శించి, ఈ మొత్తాన్ని వారికి అందజేశారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ చూపిన ఔదార్యం పట్ల శివాంగి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ని కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, కలెక్టరేట్ పర్యవేక్షకులు శైలజ, తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్: 2025 వార్షిక నేర సమీక్ష

**నేరాల నియంత్రణలో కరీంనగర్ పోలీసుల రికార్డు పురోగతి: మొత్తం నేరాల్లో 16.84 శాతం తగ్గుదల మహిళలపై నేరాలు 5.18 శాతం తగ్గింపు. సైబర్ నేరగాళ్ల నుండి రూ. 1.10 కోట్ల రికవరీ. ప్రశాంతంగా ఎన్నికలు, పండుగల నిర్వహణ. వివరాలను వెల్లడించిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్.**




ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర)నినికరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరానికి నేరాల నియంత్రణలో అద్భుతమైన ఫలితాలు సాధించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వార్షిక నివేదికను విడుదల చేశారు.నినికరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడారు...నేరాల గణాంకాలు - పురోగతి.నినిగత ఏడాదితో (2024) పోలిస్తే ఈ ఏడాది మొత్తం నేరాల సంఖ్యలో 16.84 శాతం గణనీయమైన తగ్గుదల నమోదైందని సీపీ వెల్లడించారు.ముఖ్యంగా:లినినిఘోర నేరాలు 9.09 శాతం తగ్గాయి.నినిమహిళలపై నేరాలు 5.18 శాతం తగ్గుముఖం పట్టాయి.నినిఆస్తి నేరాల రికవరీలో 24 శాతం వృద్ధి సాధించి, రూ. 2.04 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నినిసైబర్ భద్రత & సాంకేతికత.నినిసైబర్ నేరాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని సీపీ పేర్కొన్నారు. ఈ ఏడాది 2,437 ఫిర్యాదులు అందగా, అందులో 280 కేసులు నమోదు చేసి, బాధితులకు రూ. 1.10 కోట్లను తిరిగి ఇప్పించినట్లు చెప్పారు. అలాగే, పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న 500కు పైగా మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసి బాధితులకు అందజేశామని వివరించారు.నినిలిమహిళా భద్రత & సామాజిక బాధ్యత.లినినిమహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా షీ టీమ్స్, భరోసా కేంద్రాలు చురుగ్గా పనిచేశాయని సీపీ తెలిపారు. మానవ అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా 9 మంది బాధితులను సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం 29 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, అక్రమ ఇసుక రవాణాపై 170 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.నినిలిశాంతిభద్రతల నిర్వహణ:లినిని2025లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించామని సీపీ పేర్కొన్నారు. శ్రీరామనవమి నుండి క్రిస్మస్ వరకు అన్ని పండుగలను మతసామరస్యంతో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా పూర్తి చేయడంలో ప్రజల సహకారం మరువలేనిదని ఆయన కొనియాడారు.లిట్రాఫిక్ & ప్రజా స్నేహిత పోలీసింగ్:లినినిట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై 3.83 లక్షల ఈ-చలాన్లు, లేజర్ గన్ ద్వారా 17,491 కేసులు నమోదు చేశామని, దీనివల్ల రోడ్డు ప్రమాదాల్లో స్వల్ప తగ్గుదల కనిపించిందని తెలిపారు. "ప్రజా స్నేహిత పోలీసింగ్, ఆధునిక సాంకేతికత వినియోగంతో కరీంనగర్‌ను మరింత సురక్షిత నగరంగా తీర్చిదిద్దుతాం" అని సీపీ గౌస్ ఆలం స్పష్టం చేశారు.నినిఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీంరావు ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ లతో పాటు పలువురు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.నినిని

# మహబూబాబాద్‌లో కేటీఆర్ పర్యటన

**మహబూబాబాద్‌లో కేటీఆర్ పర్యటన
నూతన బీఆర్ఎస్ సర్పంచ్‌లకు ఘన సన్మానం**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర):బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు) శనివారం మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. అనంతరం పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు సెమీ ఫైనల్ కాగా, 2028 అసెంబ్లీ ఎన్నికలే ఫైనల్ అని పేర్కొన్నారు. అన్ని దశల్లో బీఆర్ఎస్ అద్భుత ఫలితాలు సాధించి మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నదే రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని అన్నారు.నితాను గుంటూరులో చదువుకోవడం తప్పైతే, భీమవరం నుంచి అల్లుడిని తెచ్చుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదీ తప్పేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్‌పై ఇష్టారీతిన మాట్లాడటం తగదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతలు, ఎగవేతలకే పరిమితమైందని విమర్శించారు. ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే బూతులు తిడుతున్నారని ఆరోపించారు. పెంచుతామన్న పింఛన్లు ఎప్పటి నుంచి ఇస్తారో సీఎం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.నికేసీఆర్ హయాంలో రైతుబంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, 24 గంటల విద్యుత్ వంటి పథకాలు అమలయ్యాయని గుర్తుచేశారు. మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రంగా మార్చడంతో పాటు మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశారని తెలిపారు. గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించారు. అనంతరం మాజీ మంత్రి, దివంగత నేత నూకల రామచంద్రా రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.నిఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, , సత్యవతి రాథోడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్, శంకర్ నాయక్, హరిప్రియ నాయక్, కె ఎస్ ఎన్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక వ్యవస్థను అల్లకల్లోలం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం

**గత పాలకులు అందరినీ తాకట్టు పెట్టి 8.50 లక్షల కోట్ల అప్పు తెచ్చి సంక్షేమ పథకాలు చేపట్టలేదు
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



ఖమ్మం బ్యూరోనిడిసెంబర్ 27 ( విజన్ ఆంధ్ర )ని నిరాబోయే రోజుల్లో ప్రజల అవసరాలు పెద్ద ఎత్తున తీరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన పాలేరు నియోజకవర్గం లోని అనంత నగర్ లో 33/ 11 కెవి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, మరో సబ్ స్టేషన్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.నిఈ ప్రభుత్వం మన అందరిదీ వనరులు, సంపద పోగు చేసి ప్రతి పైసా ప్రజలందరికీ పంచుతాం తప్ప దోపిడీదారులు, పాలకుల కోసం కాదు అని అదే మా ముందున్న లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుంది ఉచితంగా 200 యూనిట్ల కరెంటు, తినడానికి సన్న బియ్యం, ఉండడానికి ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు, ఎక్కడికన్నా ప్రయాణం చేయాలంటే ఉచిత తీఎ బస్సు సౌకర్యం, రైతులు పంటలు సాగు చేసేందుకు 24 గంటలు ఉచిత కరెంటు అన్నదాతలు పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు కింటాకు 500 చొప్పున బోనస్, పనిచేసుకుంటాము అంటే వందరోజుల ఉపాధి కూలీ, ఆరోగ్యం బాగోలేదు అంటే ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచాం అన్ని సదుపాయాలు కల్పించి ఇది ప్రజల ప్రభుత్వం అనే నమ్మకం కలిగించాం కాబట్టే మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో 65% నుంచి 70 శాతం వరకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించి రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున ఆశీర్వదించారని తెలిపారు. ఆనాడు ఇందిరమ్మ ఇల్లు ఇస్తే ఒక గదిలో అల్లుడు వస్తే ఎక్కడ పడుకోవాలి, మేకలను ఎక్కడ కట్టివేయాలని అవహేళన చేసిన కేసీఆర్ మాయ మాటలు చెప్పి 10 సంవత్సరాలు పరిపాలించి అదిగో ఇదిగో అని ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని డిప్యూటీ సీఎం విమర్శించారు. కానీ ఇచ్చిన మాట మేరకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదు లక్షలతో ఒక్కో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్లు ఖర్చు చేసి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం ప్రతి వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మన వనరులు మన ప్రజలకు పంచుకోవచ్చు, వాడుకోవచ్చు అని శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే గత పాలకులు చేయాల్సిన పనులు చేయకుండా ఈ రాష్ట్రాన్ని, ప్రజలందరినీ తాకట్టు పెట్టి ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పు తెచ్చి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు చేపట్టలేకపోయారని విమర్శించారు. తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమని గత ఎన్నికల్లో మేమందరం విజ్ఞప్తి చేయగా రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చారని తెలిపారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేశారు, పాలన వ్యవస్థ ను గాడి తప్పించారు వారు అల్లకల్లోలం చేసినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలు ఎటువంటి ఆటంకం లేకుండా చేపడుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. రాష్ట్రంలోని 96 లక్షల కుటుంబాలకు ఒక్కో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం 13,500 కోట్లు ప్రజల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. మహిళలంతా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి ప్రతి నెల 8,600 కోట్లు చెల్లిస్తుంది అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు ఇంటింటికి వెళ్లి బొట్టుపెట్టి పంపిణీ చేస్తున్నాం, మహిళలను మహాలక్ష్మిలుగా చూసే ప్రభుత్వం వారికి మొదటి సంవత్సరం 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందజేసిందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో 65 శాతం కుటుంబాలకు 200 యూనిట్ల కింద ఉచిత విద్యుత్తు అందజేస్తున్నామని తెలిపారు

## శాంతి భద్రతల పరిరక్షణే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 (విజన్ ఆంధ్ర సుమారుగా 30 కోట్ల రూపాయల గంజాయి స్వాదీనంనిసైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యం పేరుతో జిల్లాలో మత్తు పదార్థాలపై అనేక కార్యక్రమాల ఏర్పాటునిఅసాంఘిక కార్యకలాపాల నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుల పనితీరు ప్రశంసనీయంనిజిల్లా పోలీసుల వార్షిక నివేదిక-2025 ను విడుదల చేసి,మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజునిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో పోలీసు అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అసాంఘిక కార్యకలాపాలను అదుపు చేయడంలో శాంతిభద్రతల పరిరక్షణలో ముందంజలో ఉన్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.నిశనివారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు వార్షిక నివేదిక-2025 సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ముందుగా వార్షిక నివేదిక బుక్ లెట్ ను విడుదల చేశారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతలకు సంబంధించి నివేదికలోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 9.65 శాతం నేరాల శాతం పెరిగిందని గత ఏడాది 5636 కేసులు నమోదు కాగా,ప్రస్తుత సంవత్సరం 2025లో 6180 కేసులు నమోదు కావడం జరిగిందని దారి దోపిడీ 01, దోపిడిలు 05 కేసులు దొంగతనాలు 307 కేసులు నమోదు కాబడ్డాయి.హత్యలు 23,మానభంగాలకు సంబంధించి ఏడాదిలో 83 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు డొమెస్టిక్ నేరాలు తగ్గు ముఖం పట్టగా గత సంవత్సరం ాజు/ు కేసులు 102 నమోదు కాగా ఈ ఏడాది 122 నమోదయ్యాయని,పోక్సో కేసులు గత ఏడాదిలో 105 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 128 కేసులు నమోదు కాబడ్డాయని ఎస్పీ తెలిపారు.నిమహిళలపై నేరాలు తగ్గు ముఖంని గత ఏడాదితో పోలిస్తే 420 కేసులు నమోదు కాగా ప్రస్తుతం కేవలం 384 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగింది. దీనితో మొత్తం మీద 8.57 శాతం మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు.నిసుమారుగా రూ.28 కోట్ల 54 లక్షల విలువైన గంజాయి పట్టివేతనిజిల్లా పరిధిలో ఈ ఏడాదిలో 70 కేసుల్లో మొత్తం 221మందిని అరెస్టు చేయడంతో పాటు వీరిని నుండి కోట్ల విలువగల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోగా ఇందులో 5707 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని సుమారుగా 22 కోట్ల రూపాయల గంజాయిని ఈ ఏడాది తగులబెట్టడం జరిగిందని తెలిపారు.నిచోరీలకు సంబంధించి ఏడాది మొత్తం 307 కేసులలో 3,75,10,691/- రూపాయల సొత్తును కోల్పోగా,141 కేసులలోని 1,21,99,297/- రూపాయల సొత్తును రికవరీ చేయడంలో జిల్లా సీసియస్ పోలీసుల పాత్ర కీలకమన్నారు.నిలోక్ అదాలత్లో ఈ ఏడాది మొత్తం వివిధ రకాల 20,595 కేసులు పరిష్కృతమయ్యాయని తెలిపారు.నిడ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 15,347 కేసులు నమోదు.సైబర్ సైబర్ క్రైమ్ సంబంధించి 196 కేసులు నమోదు చేయబడ్డాయని ఎస్పీ తెలిపారు.నిజిల్లా పరిధిలో మొత్తం 1824 కేసులు పరిష్కారం కాగా ఇందులో 07 గురికి జీవిత ఖైదు ఇద్దరికి 20 సంవత్సరాల జైలు శిక్ష,05 గురికి 10 సంవత్సరాలు ముగ్గురికి 07 సంవత్సరాల శిక్షలు ఖరారు కాబడ్డాయి.నిరాబోయే నూతన సంవత్సరంలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని శాంతి భద్రతల పరిరక్షణే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు.ముఖ్యంగా చిన్నపిల్లలపై జరిగే లైంగిక నేరాలు సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాము.రోడ్డు ప్రమాదాల నివారించడం స్థానికంగా గంజాయి సరఫరా అక్రమంగా రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.నిఈ కార్యక్రమములో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఇల్లందు డిఎస్పి చంద్ర భాను కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ వైపు చూస్తున్న రామగుండం ప్రజలు

## బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



గోదావరిఖని:సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో పలువురు చేరికలు..రామగుండం నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ వైపు కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా ఎప్పుడు చూద్దామా అని ఎదురుచూస్తున్నారు. రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అరాచకపు పాలన చరమగీతం పాడేందుకు సన్నద్ధులై ఉన్నారని రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసేందుకు ఎదురుచూస్తున్నారని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను హరీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ లోకి ఈ ప్రాంత(టిఆర్ఎస్.డి) కార్పొరేషన్ ప్రెసిడెంట్ నీలం బిక్షపతి తదితరులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... రామగుండంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలను మానసికంగా వేధిస్తూ షాపులు ఇండ్లు కూల్చివేస్తూ అరాచక పాలన సాగి స్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తగిన మూల్యం అధికారులు చెల్లించుకుంటారని, ఇప్పటికే రామగుండం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు, రాష్ట్రంలో కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూసేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. రామగు ండంలో ఎమ్మెల్యేను చిత్తుగా ఓడించేందుకు ప్రజలు నిర్ణయం తీసుకు న్నారని, భవిష్యత్తులో ప్రజా సమస్యలపై మరింత ఉదృతంగా పోరాడేం దుకు ప్రజలు సహకరించి కలిసి రావాలని కోరారు. ఇకనుండి రామగుండంలో ఎలాంటి ఆపద వచ్చిన ఏ చిన్న షెడ్డును అభివృద్ధి పేరిట కూల్చివేతకు అధికారులు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు తీసుకువచ్చిన నోటీసు ఇవ్వకుండా ఇబ్బంది పరిస్తే ఎదురు తిరగాలని మీకు అండగా న్యాయపరంగా పోరాడేందుకు అండగా నిలుస్తానని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎక్కడ ఉన్న చిరు వ్యాపారులు సింగరేణి స్థలాల్లో నిర్ణయించుకున్నా ఇండ్లు దుకాణాలను తొలగించే అధికారం సింగరేణి కి, మున్సిపల్ అధికారులకు కూడా లేదని అన్నారు. కార్మికులు ఈ ప్రాంత అభివృద్ధి దృష్ట్యా భూమి పొరల్లోకి వెళ్ళి రక్తాన్ని చిందిస్తూ వెనుకాడకుండా దేశానికి వెలుగులు పంచుతున్నారని ఈ ప్రాంత అభివృద్ధికి ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పర్శ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ.అతహరుద్దిన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువ రాజ్ నేత,ఉదయ్, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణ మనందరి భాద్యత:జిల్లా కలెక్టర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 27, (విజన్ ఆంధ్ర) అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణ మనందరి భాద్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అటవీ భూముల సంరక్షణ, ఆక్రమణల నివారణ, వన్యప్రాణుల రక్షణ, అటవీ ప్రాంతంలో మంటల నియంత్రణ, వివిధ అంశాలపై పై విస్తృతంగా చర్చించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్వో ఎఫ్ ఆర్ ప్రాంతాలలో ఆక్రమణల విస్తరణను పూర్తిగా నిరోధించాలని, ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటవీ ప్రాంతాల్లో అర్హత లేని వారికి సాగు భూములకు రైతు బంధు, రేషన్ వంటి ప్రభుత్వ ప్రయోజనాలను రద్దు చేయాలన్నారు. అటవీ నేరాల నియంత్రణ కోసం పోలీసు, అటవీ శాఖల అధికారులు సంయుక్తంగా జాయింట్ రైడ్లు, కార్డన్ సెర్చ్‌లు నిర్వహించాలని అన్నారు. వన్యప్రాణుల సమస్యలు, రహదారి భద్రత లో భాగంగా జిల్లాలోని రిజర్వ్ ఫారెస్ట్ గుండా వెళ్తున్న జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో వన్యప్రాణులు మరణిస్తున్నందున వాహనాల వేగం తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, సౌర బ్లింకర్లు ఏర్పాటు చేయాలని, రాత్రిపూట ట్రాఫిక్ నియంత్రణ అమలు చేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్, నంబర్ ప్లేట్ లేని వాహనాల పట్ల కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అడవి మంటలు నివారణలో భాగంగా యువజన, స్వయం సహాయక సంఘాలు, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అడవుల్లో మేకలు, గొర్రెల మేతను నిషేధించాలని వాటి కాపరులకు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించాలని, చెట్ల నరికివేతను గుర్తించి చర్యలు తీసుకోవాలని అన్నారుఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అదనపు ఎస్పీ సురేందర్ రావు, డిఆర్డీఓ రవీందర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషారావు, ఏవో వర్ణ, అటవీ క్షేత్ర అధికారులు గులాబీ సింగ్, గణేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## సిఐటియు సభల కోసం విశాకకు ప్రకాశ్ రాజ్ రాక

విశాఖపట్టణం, : సిఐటియు 18వ అఖిల భారత మహాసభ సందర్భంగా శనివారం నుంచి విశాఖపట్నంలో నిర్వహించే 'శ్రామిక ఉత్సవ్'లో పాల్గొనేందుకు ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ శనివారం ఉదయం విశాఖపట్నం చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు సిఐటియు నేతలు, నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా అధ్యక్షులు ఎం. జగ్గునాయుడు, శ్రామిక ఉత్సవ్ ఉపాధ్యక్షులు కందారపు మురళి, ఐద్వా జనరల్ సెక్రెటరీ కె.రమాదేవి తదితరులు ఉన్నారు.

# నకిలీ గాంధీల మాటలు ఎవరూ నమ్మరు

**- గాంధీల పేరుతో ఎన్ని పథకాలు ఉన్నాయో చెప్పాలి**

**- బంగ్లా హిందువుల ఊచకోతపై కాంగ్రెస్ ఎందుకు మాట్లాడదు**

**- మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు విమర్శలు**



హైదరాబాద్,డిసెంబరు27 : దేశంలో నకిలీ గాంధీల మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ పేరు లేకుంటే నకిలీ గాంధీలకు మనుగడ ఉండదని భయపడుతున్నారని విమర్శించారు. మహాత్మాగాంధీపై సోనియాగాంధీ కుటుంబానికి చిత్తశుద్ధి ఉంటే వారి హయంలో గాంధీ పేరుతో ప్రవేశ పెట్టిన పథకాల శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 150 పథకాల్లో రెండు, మూడు పథకాలు మాత్రమే కాంగ్రెస్ గాంధీ పేరు పెట్టిందని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగే హింసపై కాంగ్రెస్ కనీసం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు రఘునందన్ రావు. 'తండ్రి ఈవీఎంలు ప్రవేశపెడితే కొడుకు దాన్ని వ్యతిరేకిస్తాడు. మీరు గెలిస్తే ఈవీఎంలు పని చేస్తున్నట్లా.. మేము గెలిస్తే పని చేయనట్లా?. ఇదెక్కడి సంస్కృతి ? రాహుల్ గాంధీకి తండ్రి అంటే గౌరవం, విశ్వాసం లేదు. ముక్కలైన కాంగ్రెస్.. దేశాన్ని ముక్కలుగా చేయాలని చూస్తోంది. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు , కంప్యూటర్ ఆపరేటర్‌లకు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఇంకెవరికి పైసలు ఇవ్వదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నుంచి పంచాయతీలకు రూపాయి అందడం లేదు. లోకల్ అడ్మినిస్ట్రేషన్ అనే పదానికి అర్థం లేకుండా కాంగ్రెస్ చేసింది. గతంలో కాంగ్రెస్ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చింది. మల్లికార్జున ఖర్గే ముందు.. మీ సొంత రాష్ట్రంలో పంచాయతీ చూసుకోండి. అక్కడ రేపు ఎన్నికలు వస్తే ఏమవుతుందో అది చూసుకోండి' అని రఘునందన్ రావు విమర్శించారు.

# పంచాయితీ ఎన్నికల్లో పోరాటం అద్భుతం

**- 3,400 తండాలను పంచాయితీలు చేసిన కెసిఆర్**

**- గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంపు**

**- కెసిఆర్ హయాంలోనే అభివృద్ధికి చిరునామా**

**- రేవంత్ రెడ్డి గాలికి సిఎం అయ్యాడు**

**- మహబూబాబాద్ సభలో కెటిఆర్ విసుర్లు**



మహబూబాబాద్,డిసెంబరు27 : పంచాయతీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా కొట్లాడింద్రని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. పెద్ద నేతలమని చెప్పుకునే కడియం శ్రీహరి లాంటివాళ్లు పార్టీ మారినా.. కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శ్రమించారని అన్నారు. మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మహబూబాబాద్‌లో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. 'బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు, మహబూబాబాద్‌కు ఎంత మేలు జరిగిందో ఒక్కసారి ఆలోచించండి. ఒకటిగాదు, రెండుగాదు ఏకంగా 3,400 తండాలను గ్రామపంచాయితీలు చేసిన నాయకుడు ఎవరు..? కేసీఆర్. గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచింది ఎవరు..? కేసీఆర్. తండాలను గ్రామపంచాయితీలు చేయడం మాత్రమే గాదు, ఇయ్యాల ప్రతి తండాలో ఒక నీళ్ల ట్యాంకర్ ఉన్నది, ఒక ట్రాక్టర్ ఉన్నది, ఒక డంపింగ్ యార్డు ఉన్నది, ఒక వైకుంఠదామం ఉన్నది, ఒక నర్సరీ ఉన్నది, ప్రతి ఇంటి ముంగిట ఒక నల్లా ఉన్నది. ఇవన్నీ చేసింది ఎవరు..? కేసీఆర్' అని కేటీఆర్ చెప్పారు. 'ఒకప్పుడు ఏ పల్లెకుపోయినా నీళ్ల కోసం తిప్పలు ఉండె. తాగునీళ్ల కోసం మహిళలు కిలోమీటర్ల దూరం పోవాల్సి వస్తుండే. మాకు నీళ్లు కావాలె అని నేతలకు బిందెలు అడ్డం బెట్టి గడబిడ జేస్తుంటే. ఇయ్యాళ్ల ఆ పరిస్థితి ఉందా తెలంగాణలో. లేదు. దేశంలోనే బ్రహ్మాండమైన గ్రామ పంచాయతీలు ఎక్కడ ఉన్నయంటే తెలంగాణలోనే. మరి వాటిని తయారు చేసింది ఎవరంటే కేసీఆరే. బీఆర్ఎస్ హయాంలో దయన్న (ఎర్రబెల్లి దయాకర్) పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా, నేను మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసినం. మా ఇద్దరి మధ్య పోటీ ఉంటుండె. దయన్న ఎప్పుడూ 'హే.. మీ శాఖ కంటే మా శాఖకే ఎక్కువ జాతీయ అవార్డులు వచ్చినయ్' అంటుండే. అది వాస్తవమే. దేశ జానాభాలో కేవలం 3 శాతం మాత్రమే ఉన్న తెలంగాణకు జాతీయ అవార్డులు ఎక్కువగా వస్తుండె' అని ఆయన గుర్తుచేశారు. 'దేశంలో ఎక్కడా లేని విధంగా పల్లెలను తీర్చిదిద్దుకున్నం. నాడు నాయకులు ఇంత అభివృద్ధి చేయడానికి బలం ఇచ్చింది పార్టీ కార్యకర్తలే. పెద్దోళ్లమని చెప్పుకునే నాయకులు పార్టీలు మారినా, కార్యకర్తలు పార్టీలు మారలే. ఈ జిల్లాలో కడియం శ్రీహరి లాంటోళ్లు పార్టీ మారినా కార్యకర్తలు పార్టీ కోసం పని చేసింద్రు. ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా అద్భుతంగా కొట్లాడింద్రు. లగచర్ల గురించి మహబూబాబాద్‌లో 30 వేల మందితో బీఆర్ఎస్ మీటింగ్ పెడితే.. ఆ దెబ్బకు దిగొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే లగచర్ల నోటిఫికేషన్ రద్దుచేసి, జైల్లో పెట్టిన గిరిజన బిడ్డలను విడిచిపెట్టింది. ఇయ్యాల కూడా నాకు మహబూబాబాద్‌కు వస్తుంటే గుండెలనిండా సంతోషం అనిపించింది' అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు, సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాయమాటలను గుర్తుచేశారు. మాయ మాటలతో గద్దెనెక్కి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి చెప్పిన అబద్దాలను ఒక్కొక్కటిగా గుర్తుచేస్తూ దుమ్మెత్తిపోశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. 'ఆడపిల్లల పెళ్లిళ్లకు కేసీఆర్ ఒక లక్ష రూపాయలు మాత్రమే ఇస్తున్నడు.. నేను లక్ష రూపాయలతోపాటు తులం బంగారం కూడా ఇస్త అని రేవంత్‌రెడ్డి అన్నడు. కేసీఆర్ వృద్ధులకు రూ.2 వేల పింఛనే ఇస్తున్నడు.. నేను రూ.4 వేల పింఛన్ ఇస్త అన్నడు. కేసీఆర్ ఇంట్లో ఒక్కరికే పింఛన్ ఇస్తున్నడు.. నేను గెలిస్తే ఇంట్లో ఇద్దరు ముసలోళ్లుంటే ఇద్దరికీ పింఛన్ ఇస్త అన్నడు. ఈ మాటలు చెప్పుకుంట సోనియాగాంధీ మీద, ప్రియాంకాగాంధీ మీద, రాహుల్‌గాంధీ మీద ఒట్లు పెట్టిండు. మరి రెండేళ్లలో ఏం చేసిండు రేవంత్‌రెడ్డి..?' అని ప్రశ్నించారు. 'ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిచ్చి అత్తెసరు మార్కులతోటి కాంగ్రెసోళ్లు గద్దెనెక్కింద్రు. వంద రోజుల్లో ఏమేమో చేస్తమన్నరు. గ్యారంటీ కార్డులన్నరు. మరి ఈ రెండేళ్లలో ఏం పీకింద్రని నేను అడుగుతున్నా. ఏం చేసింది కాంగ్రెస్ పార్టీ..? ఏమన్న అంటే ఫ్రీ బస్సు ఇచ్చినం అంటున్నరు. ఎవరికిచ్చింద్రు ఫ్రీ బస్సు..? మహిళలకు ఫ్రీ బస్సట.. కానీ మొగోళ్లకు డబుల్ టికెటట. సదువునే పిల్లల బస్‌పాస్ చార్జీలు చాలానే పెంచింద్రు. ఇట్ల అబద్దాలు చెప్పి, అధికారంలోకి వచ్చి, మంచిగున్న రాష్టాన్ని ఆగమాగం చేసింద్రు. ప్రజలు కూడా వాళ్ల మాటలు నమ్మింద్రు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రూ.4 వేల పింఛన్ వస్తదనుకున్నరు. ధనిక రాష్ట్రమేగదా ఇస్తడని పొరబడ్డరు. మరి ఇప్పుడు ఆ ధనమంతా ఎక్కడికి పోయింది..? ఎక్కడి పోతుందంటే ఢిల్లీకి పోతున్నది' అని కేటీఆర్ ఆరోపించారు.

# పేద పిల్లలకు అండగా ఎన్టీఆర్ ట్రస్ట్

**- అనాథలు, పేదలకు విద్యాదానం చేస్తున్న సంస్థ**

**- గండిపేట ఒకప్పుడు రాజకీయ నేతల శిక్షణ కేంద్రం**

**- ఎన్టీఆర్ట్ ట్రస్ట్ ఎడ్యేకుషన్ వార్షికోత్సవంలో చంద్రబాబు**



హైదరాబాద్,డిసెంబరు27 : పేద పిల్లలకు అండగా ఉండాలనే ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ వార్షికోత్సవంలో సీఎం మాట్లాడారు. గండిపేటకు వస్తే నాకు చాలా ఆనందంగా ఉంటుంది. ఒకప్పుడు పార్టీ ప్రధాన కార్యాలయం ఇక్కడ ఉండేది. ఒకప్పుడు రాజకీయ నేతలకు శిక్షణ ఇచ్చే కేంద్రం ఇది. ఇప్పుడు అదే స్థలంలో పిల్లలకు చదువు నేర్పుతున్నారు. రకరకాల కారణాల వల్ల చాలామంది పిల్లలు అనాథలుగా మారేవారు. ఆ పిల్లలకు పెద్ద దిక్కుగా ఉండాలనే ఈ విద్యాసంస్థలకు శ్రీకారం చుట్టాం. ఆ నాడు నాటిన చిన్న మొక్క.. ఇవాళ పెద్ద వృక్షంగా తయారైంది. ఈ విద్యాసంస్థను సమర్థంగా నిర్వహిస్తున్న ఘనత భువనేశ్వరిదే. గ్రూప్-1 పోస్టులకు ఇక్కడి నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఐఐటీలు, ఎన్ఐటీల్లో 29 మంది సీట్లు సంపాదించారు. ఇప్పుడు పలు చోట్ల 1,641 మంది పిల్లలు చదువుతున్నారు. చిన్న పాఠశాల నుంచి ఇంటర్, డిగ్రీ కాలేజీ వరకుఈ సంస్థ ఎదిగింది. నా చొరవ వల్లే ఉన్నతవిద్యకు కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్ మారింది. ఎవరైనా వ్యవసాయం, వ్యాపారం ద్వారా సంపాదించాలనే హెరిటేజ్ పెట్టాం. మొదట్లో హెరిటేజ్ బాధ్యతలు తీసుకునేందుకు భువనేశ్వరి ఒప్పుకోలేదు. తర్వాత హెరిటేజ్‌ను సమర్థంగా నిర్వహించే స్థాయికి ఆమె చేరారు. ఆరోజు హైటెక్‌సిటీ కట్టి ఐటీని ప్రోత్సహించాను. ఈరోజు మళ్లీ డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్ వ్యాలీ, క్వాంటమ్ కంప్యూటర్స్, గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్, డ్రోన్ టెక్నాలజీ, స్పేస్ టెక్నాలజీకి చిరునామాగా ఏపీని తయారు చేయాలని నెక్స్ట్ జెనరేషన్‌కు వెళ్లాం. టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నాం' చంద్రబాబు అన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో... ఘనంగా మండల పూజా మహోత్సవాలు

**- అయ్యప్ప స్వామి నామస్మరణలతో... ఆధ్యాత్మిక శోభ**

**- అయ్యప్ప స్వామికి మంగళ హారతులతో చిన్నారుల స్వాగతం..!**



కాప్రా/డిసెంబర్-27(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ కమలానగర్లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్సవాలు అంబరాన్నంటాయి. శనివారం నాడు మండల పూజ చివరి దినోత్సవాన్ని పురస్కరించుకొని. రాధిక చౌరస్తా లోని మహంకాళి అంజనేయ స్వామి దేవాలయం నుంచి కమలానగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం వరకు స్వామివారిని ఊరేగించారు. ఈ సందరేగా పలువురు చిన్నారులు సాంప్రదాయ వేషధారణలో మంగళ హారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. ఇక కేరళ నుంచి వచ్చిన సంప్రదాయ తాళమేళాల కళాకారులు డప్పు వాయిద్యాలతో భజనలు చేస్తూ స్వామివారిని కీర్తించారు. ఇక సంప్రదాయ వేషధారణలో కావడిలతో పలువురు కళాకారులు న ృత్యాలు చేశారు. దీంతో కమలానగర్ కాలనీ పురవీధుల్లో అయ్యప్ప స్వామి నామస్మరణ , శరణు ఘోషలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఇక మండల పూజ మహోత్సవంలో భాగంగా ఆలయంలో రంగురంగు పూలతో, పలు రకాల పండ్లతో ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందరేగా స్వామివారికి ప్రత్యేక పూజలతో





పాటు పుష్పాభిషేకం చేశారు. అలాగే ఆలయంలో వాకిటి భాస్కర్ గురుస్వామి బ ృందం చేపట్టిన భజనలతో భక్తులు స్వామి నామ స్మరణతో పులకించి పోయారు. పూజానంతరం భక్తులకు అల్పాహారం , ప్రసాదాలను పంపిణీ చేశారు. మహోత్సవాలలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎస్సార్ నాయర్ గురు స్వామి, బాల మురుగానందం, కమిటీ సభ్యులు, అయ్యప్ప మాలధారణలో ఉన్న స్వాములు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

**- పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు**

**- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**



హైదరాబాద్,డిసెంబరు27 : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకూ ప ఎరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గత పదేళ్లలో ఎక్కువ రోజులు తీవ్రమైన చలి కమ్ముకున్నది ఈసారి శీతాకాలంలోనే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాదాపు నెల రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా తక్కువగా నమోదవుతున్నాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆరేడు డిగ్రీలకు పడిపోతున్నాయి. హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది.ఇంట్లో వెచ్చగా, బయట చలిగా ఉంటే... ఆ తర్వాత ఇంట్లో చలి వేస్తోంది, బయటికెళితే మాత్రం కాస్త ఉపశమనం అనిపిస్తోంది. శీతల గాలులు, మన ఇళ్ల గోడలే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. దీనితో ఇళ్ల కాంక్రీటు గోడలు, శ్లాబులు రాత్రంతా చల్లబడి చలి పెరుగుతోంది. ఇళ్ల గోడలు, శ్లాబ్ నుంచి రోజంతా చల్లదనం వెలువడుతోంది. దీనితో ఇంట్లో చలివేస్తోంది. పై అంతస్తు, ఆపైన ఉండే వారికి శీతలగాలుల ప్రభావంతో మరింత ఎక్కువగా చలి ఉంటోంది. మరోవైపు ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో, గాలిలో తేమశాతం తక్కువగా ఉంటుండటంతో సూర్యకిరణాలు నేరుగా దూసుకొస్తున్నాయి. సూర్యాస్తమయం వరకు ఈ ప్రభావం ఉంటోంది. తర్వాత మళ్లీ బయట చలిపెరుగుతోంది. ఇళ్లలో వెచ్చగా ఉంటోంది. హెచ్‌సీయూ, పటాన్‌చెరు, గచ్చిబౌలి, రాజేంద్రనగర్ వంటి శివారు ప్రాంతాల్లో 6-8 డిగ్రీల మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.తెలంగాణలో జనవరి రెండో వారం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 డిగ్రీలు, ఆపైన నమోదవుతాయని వాతావరణ వివరాలు, ముందస్తు అంచనాలు అందించే 'స్కైమెట్' వెబ్‌సైట్ అంచనా వేసింది. మరో వాతావరణ వెబ్‌సైట్ ఆక్యువెదర్.. జనవరి తొలివారం తర్వాత చలి నుంచి ఉపశమనం ఉంటుందని, నెలాఖరుకల్లా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18-19 మధ్యకు చేరుతాయని పేర్కొంది. ఈనెల 31వరకు తీవ్రమైన చలి పరిస్థితులు కొనసాగుతాయని.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరో 3-4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ నిపుణులంతా చెబుతున్నారు. సాధారణంగా 12 డిగ్రీలకుపైన ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు కాంక్రీటు గోడలు, శ్లాబులు ఆ చల్లదనానికి పెద్దగా ప్రభావితం కావు. అంతకన్నా ఎంత తగ్గుతూ పోతే.. అంతగా చల్లబడి, 'ప్రభావం అంతగా పెరుగుతుంది. రాత్రి ఉష్ణోగ్రతలు 8, 9 డిగ్రీలకు తగ్గిపోతే... గోడలు, శ్లాబు నుంచి తర్వాతి రోజంతా చల్లదనం వెలువడుతూనే ఉంటుంది. దానితో బయటికంటే ఇంట్లో చలి ఎక్కువగా ఉంటుంది. ఈ ఏడాది వానలు ఎక్కువగా కురవడం, ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. గత పదేళ్లలో అతి తక్కువ కనిష్ఠ ఉష్ణోగ్రతలు, ఎక్కువ రోజులు కొనసాగడం ఈసారే చూస్తున్నాం. మరో 10 రోజుల వరకు చలి తీవ్రత కొనసాగే అవకాశం ఉంది. సంక్రాంతి తర్వాత రాత్రిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతల మధ్య వ్యత్యాసం 15 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటోంది.

# మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు

**పరారీలో నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్**



హైదరాబాద్,డిసెంబరు27 : మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. మాసాబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసులో ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం ఈగల్ టీమ్, పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో ఈ నెల 17న ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విని అరెస్టు చేశారు. వారిని విచారించగా అమన్‌ప్రీత్ పేరు బయటకు వచ్చింది. ఈ ఇద్దరు వ్యాపారుల నుంచి అతడు డ్రగ్స్ కొన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇద్దరు వ్యాపారుల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ స్వాధీనం చేసుకుంది. గతేడాది కూడా అమన్‌ప్రీత్ సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడు. మరోవైపు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వికి మరో నలుగురు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈకేసులో నిందితుడు ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నాడు. హీరోయిన్ సోదరుడి కోసం ఈగల్ టీం, మాసబ్ ట్యాంక్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విల అరెస్టుతో నటి సోదరుడు పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. పట్టుబడ్డ ఇద్దరు వ్యాపారులకు నలుగురు రెగ్యులర్ కస్టమర్లు సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు వ్యాపారవేత్తల నుంచి నటి సోదరుడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు బయటపడింది. వ్యాపారవేత్తల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టాలీవుడ్, బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉన్న ప్రముఖ నటి సోదరుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా.. గత సంవత్సరం కూడా డ్రగ్స్ కేసులో సైబరాబాద్ పోలీసులకు నటి సోదరుడు పట్టుబడిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ వ్యవహారంలో ఇరుక్కోవడం సంచలనంగా మారింది.

# అన్‌లైన్ గేమ్స్ బారిన మరో యువకుడు బలి

**- డబ్బులు పోగొట్టుకోవడంతో ఆత్మహత్య**

మేడ్చల్,డిసెంబరు27 : జిల్లాలోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడ్డ రవీందర్ (24) అనే యువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన రవీందర్ అందులో పెట్టుబడి పెట్టి మోసపోయాడు. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారంటూ వీడియో రికార్డ్ చేశాడు. ఆపై రవీంద్ తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా.. గత కొద్దిరోజులుగా రవీందర్ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఆర్థికంగా నష్టపోయాడు. నష్టాలు పూరించేందుకు స్నేహితులు, తెలిసిన వారి వద్ద నుంచి భారీగా నగదును అప్పుగా తీసుకుని మరోసారి ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాడు. అయితే ఎంత పెట్టుబడి పెట్టినా అతడికి లాభాలు రాకపోగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలోనే సూసైడ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యకు ముందు రవీందర్ ఓ సెల్ఫీ వీడియోను విడుదల చేశాడు. ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయానని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నానని, తనలా ఇంకెవరూ మోసపోవద్దంటూ స్నేహితులను కోరాడు. తన చావుకు ఎవరూ బాధ్యులు కాదంటూ వీడియో రికార్డ్ చేసిన అనంతరం గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవీందర్ ఆర్థిక సమస్యలతో ఎక్కడెక్కడ అప్పులు చేశాడు, ఎంత మేరకు నష్టపోయాడు, సూసైడ్‌కు పూర్తి కారణాలు ఏంటి అనేదానిపై సూరారం పోలీసులు ఆరా తీస్తున్నారు.

# పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట

**నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి**

జగిత్యాల,డిసెంబరు27 : రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట వేస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పాడి రైతులకు అండగా నిలిచిందన్నారు. శనివారం నక్కలపేటలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో నట్టల నివారణకు ప్రభుత్వం రూ.4,43,70,974 ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధులు తగ్గి జీవాల మరణాలు అదుపులో ఉంటాయన్నారు. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో పశుపోషకుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడి, గొర్రెల పెంపకం చేపట్టాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

**- వారిని వెంటనే విడుదల చేయాలి: హరీశ్ రావు**

హైదరాబాద్,డిసెంబరు27 :రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్ట్‌ల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. 'జీవో 252 సవరణను డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్న జర్నలిస్ట్‌లను అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. స్తున్నాం. జర్నలిస్టులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26,000 అక్రిడిటేషన్ కార్డు లు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అనే బేధం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారు కేసీఆర్. కానీ, రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ కార్డులను 10 వేలకు తగ్గిస్తామని చెప్పడం దుర్మార్గం. డెస్క్ జర్నలిస్ట్‌లకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

# నేడు, రేపు జరిగే హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయండి

**- అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**



దువ్వూరు, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) స్థానిక మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో ఆదివారం, సోమవారం దువ్వూరులో సోమవారం నిర్వహించే హిందూ ధర్మ సమ్మేళన ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు గుడిపాడు గ్రామంలో, రేపు దువ్వూరు గ్రామంలో హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమానికి పార్టీలకు,కులాలకు,అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం అయ్యే విధంగా చూడాలన్నారు. సోమవారం గుడిపాడు సెంటర్ నుంచి కొత్త రామాలయం గుడి వరకు,అలాగే దువ్వూరు గ్రామంలోని కేసీ కెనాల్ కాల్వ వద్ద గల వినాయక స్వామి గుడి వద్ద నుంచి బైపాస్ రోడ్డు లోని ఆంజనేయస్వామి గుడి వరకు హిందూ ధర్మ సమ్మేళన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే గ్రామంలో సమ్మేళన కార్యక్రమానికి తరలివచ్చే ప్రజల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు మధ్యాహ్నా 3:00 నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాలలోని హిందూ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# ఆర్ కె పురం ఫ్లైఓవర్ నిర్మాణ పనుల పై అధికారులతో సమీక్ష సమావేశం

**-ఇండ్లు, దుకాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటా**

**-ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి**



మల్కాజిగిరి, డిసెంబర్ 27,(విజన్ ఆంధ్ర):ఆర్ కె పురం ఫ్లైఓవర్ (ఆర్ ఓబీ) నిర్మాణ పనులపై శుక్రవారం మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖ ర్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీప ఇండ్లు, దుకాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా తగు చర్యలు తీసుకుంటాన ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ సందర్భం గా ఆర్.కే.పురం ఆఫీసర్స్ కాలనీ వాసులు, అలాగే ఫ్లైఓవర్ నిర్మాణంతో ఇండ్లు, దుకాణాలు కోల్పోయే ప్రమాదంలో ఉన్న పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని కలిసి, తమ ఇండ్లు కోల్పోకుండా ఫ్లైఓవర్‌ను రీడిజైనింగ్ చేయాలని కోరారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాలే ప్రథమ లక్ష్యంగా ఫ్లైఓవర్ డిజైన్ ఉండాలని అధికారులకు సూచించారు. ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఆర్.కే.పురం ఆర్మీ స్కూల్ నుండి మిలిటరీ హాస్పిటల్ సమీపం వరకు ఆర్మీ భూమిలో రోడ్డు వెడల్పు చేసి పొడిగించే అంశంపై అన్ని కోణాల్లో సవివరంగా పరిశీలించాలని ఎమ్మెల్యే, అధికారులను ఆదేశించారు. ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజ నం చేకూరేలా, ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా పరి ష్కారమయ్యే విధంగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయా లని సూచించారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోయే నిర్వాసితులను వ్యక్తిగతంగా కలిసి వారికి న్యాయమైన పరిహారం అందేలా పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, అలాగే పేద ప్రజల కు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుం టామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు..ఈ సమావేశంలో మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి వి.బి. శ్రీనివాస్, జీహెచ్ఎం సీ ప్రాజెక్టు అధికారులు ఏఈ ప్రశాంత్, బీఆర్ఎస్ నాయ కులు రావుల అంజయ్య, జీకే హనుమంత రావు, మధుసూ దన్ రెడ్డి, చిందం శ్రీనివాస్,రా ర్ పాత్ర, శివగౌడ్, జే.కే.సాయికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు సభల కోసం విశాకకు ప్రకాశ్ రాజ్ రాక

విశాఖపట్టణం,డిసెంబర్27 : సిఐటియు 18వ అఖిల భారత మహాసభ సందర్భంగా శనివారం నుంచి విశాఖపట్నంలో నిర్వహించే 'శ్రామిక ఉత్సవ్'లో పాల్గొనేందుకు ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ శనివారం ఉదయం విశాఖపట్నం చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు సిఐటియు నేతలు, నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా అధ్యక్షులు ఎం. జగ్గునాయుడు, శ్రామిక ఉత్సవ్ ఉపాధ్యక్షులు కందారపు మురళి, ఐద్వా జనరల్ సెక్రెటరీ కె.రమాదేవి తదితరులు ఉన్నారు. ఈ మహాసభల సందర్భంగా జరిగే సాంస్కృతిక , సామాజిక చైతన్య కార్యక్రమాల్లో ప్రకాష్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. దేశవ్యాప్త కార్మిక ప్రతినిధులు హాజరవుతున్న ఈ ఉత్సవాల్లో ఆయన రాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న జీ.ఓ. 252 ను సవరించాలి

- **జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్..!**
- **హక్కుల సాధన కోసం కదం తొక్కిన మేడ్చల్ జర్నలిస్టులు..!**
- **జీవో 252 ను వ్యతిరేకిస్తూ మేడ్చల్ కలెక్టరేట్ ముందు టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ధర్నా..!**
- **సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం..!**
- **రెండు కార్డుల విధానాన్ని స్వస్తి పలకాలి**
- **బొమ్మ అమరేందర్, ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు, దొమ్మటి కిరణ్ కుమార్ రావు**








మేడ్చల్ జిల్లా/ (విజన్ ఆంధ్ర ప్రతినిధి) డిసెంబర్ 27 :-ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే జీఓ నెం.252ను తక్షణమే సవరించాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ బృందం బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం, టీయూడబ్ల్యూజే (ఖజెజీ-ఎ-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మేడ్చల్ జిల్లా జర్నలిస్టులతో కలిసి ఆందోళన ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని, కుత్బుల్లాపూర్ కూకట్పల్లి,మల్కాజ్గిరి మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అక్రిడిటేషన్ కార్డులకోత విధించే జీవోలను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తూ 252 జీవో తీసుకురావడం శోచనీయమన్నారు. లోప భూయిష్టమైన ఈ జీవో వల్ల మేడ్చల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాల్లో, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అక్రిడేషన్ కార్డులకు కోత పడుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటికీ సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదన్నారు. కొత్త జీవో వల్ల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని, జీవో 252 జర్నలిస్టుల జీవితాలకు గొడ్డలి పెట్టులాంటిదనీ , దీని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.పాత జీవో 239 యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్ కు సంబంధించిన స్పష్టమైన గైడ్ లైన్స్ ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా బొమ్మ అమరేందర్, ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు కోరారు.ధర్నా అనంతరం జర్నలిస్టు సమస్యలపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారులి అక్రిడిటెషన్ కార్డులతో పాటు జర్నలిస్టుల సమస్యలపై, రాష్ట్ర ప్రభుత్వానికి, మా సమస్యలను పరిష్కరించమని, మీ ద్వారా ప్రభుత్వానికి తెలుపవలసిందిగా వారు కోరారు. మేడ్చల్ జిల్లా జర్నలిస్టులను దృష్టిలో పెట్టుకుని అక్రిడేషన్ల కార్డులను కోత విధించవద్దని కోరగా అదన కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల నివాస స్థలాల విషయంలోనూ సాధ్యాసాధ్యాలను కలెక్టర్ కలెక్టర్ తో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని అదనపు కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శివాజీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు, మేడ్చల్ జిల్లా స్టాపర్స్, మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, రవిచంద్ర (దిశ,) , రామారావు (నమస్తే తెలంగాణ) , హనుమంత రెడ్డి (విజయ క్రాంతి), రచ్చ శ్రీనివాస్ (ఆంధ్రప్రభ), భరత్ కళ్యాణ్ (జనం సాక్షి), కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శులు సుధీర్ మంకాల, కృష్ణారెడ్డి, కూకట్పల్లి అధ్యక్ష కార్యదర్శులు యాకయ్య నాగరాజు మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు , బండారి జార్జ్ విల్సన్, గిరి గౌడ్ కాప్రా ప్రెస్ క్లబ్ కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి కిరణ్ కుమార్ రావు,( విజన్ ఆంధ్ర )జవహర్ నగర్ ప్రెస్ క్లబ్ జవహర్ నగర్ ప్రెస్ క్లబ్, జవహర్ నగర్ ప్రెస్ క్లబ్ కీసర ప్రెస్ క్లబ్ కీసర ప్రెస్ క్లబ్ మేడ్చల్ ప్రెస్ క్లబ్ షామీర్పేట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ నేత, అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుక్క రవి అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుక్క రవి, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, సోమయ్య నాగభూషణ చారి,నవీన్ కుమార్, మల్కాజ్గిరి పార్లమెంట్ అధ్యక్షులు మురళి యాదవ్, జిల్లా నియోజకవర్గ నాయకులు,అక్కల రాజు గౌడ్, పాండుగౌడ్ రాయుడు, నమస్తే తెలంగాణ బాపు కొలిపాక వెంకట్, బాన్సువాడ వెంకట్ ఎర్రోళ్ల బాబు ఎర్రోళ్ల కృష్ణ ఎర్రం పెంటయ్య వీరేడ్ శివకుమార్ పిట్ల శివకుమార్ పక్కనే పాండురంగం బిక్షపతి యాకూబ్ శ్రీనివాస్ ప్రసాద్,, రామకృష్ణ, బబ్బి కాంత్, జవహర్ నగర్ నాయకులు, గుమ్మడి వెల్లి సత్యనారాయణ, పోరండ్ల యాదగిరి, పెద్ది రమేష్,తుని రమేష్ చారి, తుటి శ్రీనివాస్ వెంకటకృష్ణ, లక్ష్మణ్, మధు, ప్రశాంత్ నరేష్ చారి, రాము పురేందర్ శ్రీధర్, పందిరి శ్రీనివాసులు, కిట్టు వంశీ, రాజు రాజేందర్ కుమార్, నాగేందర్ అబ్దుల్, మల్లేష్ నర్ర శ్రీనివాసరెడ్డి శివకుమార్, సందీప్ శ్రీనివాస్, కనకయ్య, వెంకట్ కుమారస్వామి, నరేష్ జి ఎన్ కిషోర్ మంద స్వామి దాస్, నవీన్ చారి అరుణ్ శ్రీధర్ మే రోజు రామబ్రహ్మం బుచ్చిరెడ్డి మల్లేష్ గౌడ్ రఘు,,యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఈ వసతులన్నీ కల్పించండి

## జర్నలిస్టు సంఘాల (జేఏసీ) ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం



హైదరాబాద్, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ప్రసార సాధనాలలో పనిచేసే వారందరికీ అక్రెడిటేషన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఉచిత విద్య, వైద్యంతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్, 60 ఏళ్ళు పై బడిన వారందరికీ పెన్షన్ పథకం, ఉచిత బస్ ప్రయాణం ఏర్పాటు చేయాలని, సుమారు 40 వేల మంది జర్నలిస్టులతో 'మహా జాతర' నిర్వహించాలని, ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించి, జర్నలిస్టులు ఇద్దరి వ్యక్తుల చేతుల్లో కీలు బొమ్మలం కాదంటూ.. సభ ఘనంగా నిర్వహిచాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా 48 సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన పాశం యాదగిరి మాట్లాడుతూ.. సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనే అంతర్గత ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, అందులో భాగంగా అక్రెడిటేషన్ నాటకానికి తెర లేపిందని, జివో 252ను వెంటనే తప్పులన్నంటినీ సరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధ్యక్షోపన్యాసం చేసిన మామిడి సోమయ్య మాట్లాడుతూ... గత పాతేకేళ్ళ క్రితం ఉన్న సమస్యలే నేటికీ ఉన్నాయని, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఈ కాలంలో అసలు సమస్యలే లేకుండా ప్రభుత్వం ముందుకు వెళ్ళాలని ఆయన కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర్ రావు మాట్లాడుతూ... ఈ ప్రభుత్వ ఏర్పాటులి కేబుల్ టీవీ, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా పాత్ర మరువలేనిదని, గతంలో జర్నలిస్టుల వ్యతిరేకంగా ఉన్న అన్ని జీవోలను అంచెలంచెలుగా ఢిల్లీలో ధర్నాలు చేసి వాటిని రద్దు చేయించామని, ఇప్పుడు జరుగుతున్న అక్రెడిటేషన్ రాద్ధాంతాలకు వెంటనే ఆపు చేయాలని, సమస్యని సామరస్య పూర్వకంగా పరిష్కారించాలని ఆయన అన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ తమ చేతుల్లో ఉన్నారని చెప్పుకొని పదవులు పొందుతున్నారని, వీళ్ళ అవకాశ వాద రాజకీయాల కారణంగా ప్రభుత్వం కళ్ళు కప్పి పబ్బం గడుపుకుంటున్నారని, పాతికేళ్ళుగా ఏం చేయలేక, ఎవరు అధికారంలో ఉంటే వారికి భజన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, జర్నలిస్టుల మహా జాతరతో వాళ్ళ బతుకు బయట పెడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పులిపలుపుల ఆనందం, కె.కరుణాకర్, వెంకటరత్నం, కోలా శ్రీనివాస్,కన్నూరి రాజు, పడాల వంశీ, ఖమ్మంపాటి సాయి చందర్ గౌడ్, ఆర్. శ్రీనివాస్ గౌడ్, కందుకూరి యాదగిరి, బి.రమేష్ కుమార్, ఎం. శ్రావణ్ కుమార్, బందేల రాజశేఖర్, కొండా శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, ఏఐడబ్ల్యూజెఏ ప్రతినిధులు సిహెచ్.వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రాజు నరసింహ, డివిఐన్. ప్రసాద్, టిజేఎస్ఎస్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్, బాపట్ల కృష్ణమోహన్, మహిళా కోఆర్డినేషన్ మమతారెడ్డి, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజనర్సింహ, సి.హెచ్.శ్రీధర్, ఎం.పురుషోత్తం, డా.కే.అంజిరెడ్డి, పి.సుధాకర్ గౌడ్, వి.నరేష్, పి.అశోక్ గౌడ్, నీలం బాలరాజ్, కే.రవీందర్ గౌడ్, సత్యం రాంపల్లి, వెంకట యోగి రఘురాం, మహేష్ కుమార్, సంతోష్ కుమార్, బి.ఎన్.చారి, రాజు, రియాజ్, ఎం.డి.కరీం,సవర్కర్ శ్రీధర్, మెడిశెట్టి వెంకటేశ్వర్, ఎస్.శ్రీనివాస్ రావు, ప్రమోద్ కుమార్, జె.బాలకృష్ణ, నరేష్ బుచ్చి రెడ్డి, ఎస్.శివప్రసాద్ గౌడ్,లక్కుద్దీన్, శోభన్ బాబు, వేణుగోపాల్ , ఆర్.వి.ఎల్.ఎన్.ప్రసాద్, దారం జగన్నాథం రెడ్డి, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నంబి పర్వతాలు, సి.హెచ్.శ్రీనివాస్, రావికంటి శ్రీనివాస్, కె.బాపురావు, వివిధ జిల్లాల ప్రతినిధులు, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.జర్నలిస్టు సంఘాల జేఏసీ ఏర్పాటు సభ్యులు కన్వీనర్లుగా మామిడి సోమయ్య, కే.కోటేశ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, పులిపలుపుల ఆనందం, రావికంటి శ్రీనివాస్, మమతా రెడ్డి, బైసా సంగీత.కో-కన్వీనర్లుగా శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, కందుకూరి యాదగిరి, సత్యం గౌడ్, లాయఖుద్దీన్, పురుషోత్తం , చింతకాయల వెంకటేశ్వర్లు, రాజనర్సింహ, డి.ఎల.ప్రసాద్ లతో పాటు పలువురు కో- ఆర్డినేటర్లతో జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సందర్భంగా ఏర్పడింది.

# అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించండి

**- ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**



హైదరాబాద్, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన జీవో 252 ను సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ ప్రతినిధి వర్గం శనివారం సమాచార భవన్ లో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంకను కలసి 252 జీవో లో తీసుకు రావలసిన మార్పులను సూచించింది. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయకుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడి బాపురావులతో పాటు నాయకులు రఘురాం, పద్మనాభరావు తదితరులు కమీషనర్ తో సుదీర్ఘ చర్చలు జరిపారు. అక్రిడిటేషన్ల జీవోకు తగిన సూచనలు చేస్తూ మార్పులు సూచించాల్సిందిగా ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి కమిషనర్ సూచించారు. డెస్క్ జర్నలిస్టులకు, రిపోర్టర్లకు వేర్వేరు రకాల కార్డులు జారీ చేయడం పట్ల ఫెడరేషన్ ప్రతినిధి వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది.అదే విధంగా వార, పక్ష,మాస దినపత్రికల అర్హతకు సంబంధించి జారీ చేసిన నిబంధనలో మార్పులు తీసుకురావాలని కోరారు. వార పత్రికలకు కనీసం 45 సంచికలు పక్షపత్రికలకు కనీసం 22 సంచికలు, మాసపత్రికలకు కనీసం 11 సంచికలు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని కోరారు. ఈ విధానం పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, న్యాయమైన జర్నలిస్టులను తొలి దశలోనే వృత్తికి దూరం చేసేందుకు ఈ జీవో తోడ్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దినపత్రికలు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(పీఆర్ జీఐ) నుండి సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. కేబుల్ చానళ్ళకు విధించిన కఠినమైన నిబంధనను సడలించాలని సూచించారు. జీవో 252 పాత్రికేయులపై సెన్సార్షిప్ విధించినట్లుగా ఉందని వారు పేర్కొన్నారు.

# ఘట్కేసర్ - బీబీనగర్ సెక్షన్‌లోని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద రాత్రిపూట అధికారుల ఆకస్మిక తనిఖీలు...

**- తనిఖీలలో పాల్గొన్న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ..**



హైదరాబాద్ డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, శుక్రవారం మధ్య రాత్రి ఘట్కేసర్ – బీబీనగర్ సెక్షన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా, జనరల్ మేనేజర్ లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్లు 17 & 20ఈ నైట్ పెట్రోల్ మ్యాన్ కు కేటాయించబడిన వర్కింగ్ బీట్‌ను కూడా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీ లో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ గోపాల కృష్ణన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. భారతీయ రైల్వేలోని గేట్‌మెన్లు రైళ్లు, రోడ్డు ట్రాఫిక్ రెండింటికీ సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి తమ భాధ్యతలను నిర్వర్తిస్తారు. ఇందులో భాగంగా గేట్లను ఆపరేట్ చేయడం, సిగ్నల్‌లను (ఎరుపు/ఆకుపచ్చ జెండాలు/దీపాలు) ప్రదర్శించడం, స్టేషన్ మాస్టర్‌లతో కమ్యూనికేట్ చేయడం, అడ్డంకుల నుండి ట్రాక్‌ను రక్షించడం , రోడ్డు ట్రాఫిక్ ప్రవాహంతో రైళ్ల కదలికలను సమన్వయం చేయడం ద్వారా ప్రమాదాలను నివారించడం వారి ప్రధాన విధి. ఇందుకుగాను నిరంతరం అప్రమత్తంగా ఉండటం, డ్యూటీ రోస్టర్‌లకు కట్టుబడి ఉండటం, సిగ్నలింగ్ నియమాల పరిజ్ఞానం అవసరం. భారతీయ రైల్వేలో నైట్ పెట్రోలింగ్‌లో ట్రాక్‌మెన్ డ్యూటీ రాత్రి 10 గంటలకు మొదలై ఉదయం 6 గంటల వరకు ఉంటుంది. ఈ డ్యూటీ సమయంలో ట్రాక్ వెంబడి నడవడం, రైలు పట్టాల పగుళ్లు, రైలు పట్టాలు కొట్టుకుపోవడం లేదా విధ్వంసం వంటి లోపాలను గుర్తించడం, అనూహ్య సంఘటనలు జరిగిన వెంటనే రైలు సిబ్బందిని అప్రమత్తం చేయడం ద్వారా భద్రతను పెంపొందించడం, ప్రమాదాలను నివారించడానికి రైళ్లను ఆపడం కోసం జెండా ఊపడం వంటి రక్షణ చర్యలు తీసుకోవడం తో పాటు ముఖ్యంగా వర్షాకాలం/శీతాకాలంలో, వంతెనలు, సొరంగాలు, క్లిష్టమైన పాయింట్లను తనిఖీ చేయడం వంటి క్లిష్టమైన విధులు నిర్వహిస్తారు. వారు తమ విధి నిర్వహణ కోసం అవసరమైన పనిముట్లను (టార్చెస్, జెండాలు, ఉపకరణాలు) వారి వెంట తీసుకువెళతారు. పెట్రోల్ చార్ట్‌లను అనుసరిస్తారు, లైన్‌ను రక్షించడానికి చాలా దూరం నడుస్తారు. జనరల్ మేనేజర్ విధి నిర్వహణలో గేట్ మాన్, నైట్ పెట్రోల్ మాన్ అప్రమత్తతను తనిఖీ చేయడానికి రైళ్లను సురక్షితంగా నడపడంలో వారి కీలక పాత్రను పరిగణనలోకి తీసుకుని రోడ్డు ద్వారా ప్రయాణాన్ని ప్రారంభించి, ఆకస్మిత తనిఖీలో భాగంగా మొదటగా, ఘట్‌కేసర్ – బీబీనగర్ సెక్షన్‌లోని లెవల్ క్రాసింగ్ గేట్ నంబర్ 17 మరియు తరువాత లెవల్ క్రాసింగ్ గేట్ నంబర్ 20జుకి చేరుకున్నారు. జనరల్ మేనేజర్ రెండు గేట్ల వద్ద గేట్‌మెన్లతో సంభాషించి పని చేసే తీరును సమీక్షించారు. గేట్ బూమ్ పనితీరును, రికార్డుల నిర్వహణ, భద్రతా పరికరాలను సరిగ్గా నిర్వహించే విధానాన్ని ఆయన తనిఖీ చేశారు. తరువాత జనరల్ మేనేజర్ గేట్‌మ్యాన్‌లతో భద్రతా పని విధానం, భద్రతా నియమాల పట్ల వారికున్న అవగాహన, జ్ఞానం, సురక్షిత పని నియమాల గురించి సంభాషించారు, తనిఖీ సమయంలో, ఆయన నైట్ పెట్రోల్‌మ్యాన్ ((ట్రాక్‌మ్యాన్)తో సమావేశమై వారి విధులు, ఇబ్బందులు, వారు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి చర్చించారు. జనరల్ మేనేజర్ పెట్రోలింగ్ సిబ్బంది వద్ద ఉన్న పరికరాలను తనిఖీ చేసి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. తనిఖీ పూర్తయిన తర్వాత, జనరల్ మేనేజర్ తమ విధులకు అంకితభావంతో పనిచేస్తూ, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉన్న గేట్‌మ్యాన్‌కు, పెట్రోల్‌మ్యాన్‌కు నగదు బహుమతిని ప్రకటించారు..

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.